WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
గురువారం, 27 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 85
పేజీలు: 08 | వెల: రూ.2:00



## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

### స్పీకర్ సభ నడిపేతీరు ఇది కాదు మీడియాతో విపక్షనేత రాహుల్

న్యూఢిల్లీ,మార్చి26(సాక్ష్యం): లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పీకర్ ఓం బిర్లా తీరుపై మండిపడ్డారు. స్పీకర్ సభ నడుపుతున్న తీరు సరిగ్గా లేదని, ఇది అప్రజాస్వామికమని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నిసార్లు అభ్యర్థించినా స్పీకర్ తనకు మాట్లాడే

మిగతా 2 లో..



## ఏప్రిల్ నెలాఖరులో ఇంటర్ పరీక్షా ఫలితాలు!?

హైదరాబాద్, మార్చి26(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల పరీక్షలు మంగళవారం (మార్చి 25)తో ముగిశాయి. ప్రధాన సబ్జెక్టు పరీక్షలు మార్చి 20వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే జవాబుపత్రాల మూల్యాంకనం కూడా ప్రారంభమైంది. ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 5 నుంచి ప్రారంభమవగా మార్చి 25తో అన్ని పరీక్షలు ముగిశాయి. తొలుత కొన్ని ప్రశ్నపత్రాల్లో తప్పులు దొర్లడంతో హల్‌చల్ చేసినా ఆ తర్వాత సజావుగానే

మిగతా 2 లో..

# ప్రత్యేక చట్టం చేస్తాం

## ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తాం

- బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్
- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చట్టసవరణకు బిల్లు
- శాంతిభద్రతలపై కొందరు అడ్డగోలు వ్యాఖ్యలు
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన
- ఉపఎన్నికల ప్రచారంపై సీఎం ఘాటు వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ బాటలో మేం నడవడం లేదన్న సీఎం రేవంత్
- సీఎం వ్యాఖ్యలపై అసెంబ్లీలో బీఆర్ఎస్, ఎంఐఎం ఆందోళన



హైదరాబాద్,మార్చి26(సాక్ష్యం): బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల నిషేధానికి సిట్ ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల యాప్స్ వల్ల జరుగుతున్న అనర్థాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు తాము అధికా ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు. అందుకే తమ ఏడాదికి పైగా పాలనలో ఎలాంటి ఘటనలు లేవని చెప్పారు. ఈ మేరకు అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.

మిగతా 3 లో..

## కేటీఆర్ వర్సెస్ భట్టి

- అసెంబ్లీలో వాడీవేడిగా మాటల యుద్ధం
- కమీషన్ లేనిదే పనులు కావడం లేదంటూ కేటీఆర్ ఆరోపణలు
- నిరూపించకపోతే.. క్షమాపణలు చెప్పాలని భట్టి డిమాండ్
- భట్టి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన
- అసెంబ్లీలో ప్రతిపక్షం గొంతు నొక్కుస్తున్నారు
- సభా నిబంధనలకు విరుద్ధంగా సీఎం ప్రకటన
- పార్టీ మారిన ఎమ్మెల్యేలపై జడ్జిమెంట్ ఎలా ఇస్తారు?

### అందుకే సభనుంచి వాకౌట్ చేశామన్న హరీష్ రావు

హైదరాబాద్, మార్చి26(సాక్ష్యం): తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు పదోరోజు వాడీవేడిగా కొనసాగింది. పలు అంశాలపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది.. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్య మాటల యుద్ధం నడిచింది. ప్రభుత్వ పెద్దలు 30శాతం కమీషన్లు తీసుకుంటున్నారంటూ.. స్వయంగా కాంగ్రెస్ నేతలే మాట్లాడుకుంటున్నారంటూ అసెంబ్లీ వేదికగా కేటీఆర్ కామెంట్ చేశారు. అయితే.. కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యల పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30శాతం కమీషన్లు తీసుకుంటున్నట్టు నిరూపించాలంటూ కేటీఆర్‌కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సవాల్ చేశారు. నిరూపించలేకపోతే కేటీఆర్ క్షమాపణ చెప్పాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యులు ఆందోళన చేశారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలంటూ భట్టి హెచ్చరించారు. దోచుకుంది మీరు.. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది మీరే అంటూ బీఆర్ఎస్ నేతలపై భట్టి మండిపడ్డారు. కాగా.. కేటీఆర్ క్షమాపణ చెప్పాలంటూ కాంగ్రెస్ సభ్యుల ఆందోళన నేపథ్యంలో.. కేటీఆర్ వ్యాఖ్యలను రికార్డుల నుంచి

మిగతా 2 లో..



## రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

- 30న సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- త్వరలోనే కార్డుదారులకు మరిన్ని నిత్యావసర సరుకులు
- మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక ఆధారంగా చర్యలు
- తుమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మించి తీరుతాం
- అసెంబ్లీలో స్పష్టంచేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్,మార్చి26(సాక్ష్యం): రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం ఇస్తామన్న హామీని అమలు చేయబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుదారులతో కలసి అందరికీ దీనిని వర్తింప చేస్తామని అన్నారు. త్వరలోనే ఇతర నిత్యావసర వస్తువులను కూడా కార్డుదారులకు అందిస్తామని ప్రకటించారు. దేశంలోనే తొలిసారిగా ఈ నెల 30న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరాకు శ్రీకారం చుడుతున్నట్లు- ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ అంశంలో విజిలెన్స్ నివేదిక వచ్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఎన్డీఎస్‌ఏ తుది

మిగతా 2 లో..

## భూభారతిపై వాడీవేడి చర్చ

- భూభారతి కాదు.. భూహారతి అన్న పల్లా
- ధరణి పేరుతో బీఆర్ఎస్ దగా చేసింది
- అందుకే ధరణిని బంగాళాఖాతంలోకి విసిరాం
- పల్లా వ్యాఖ్యలకు భట్టి ఘాటు సమాధానం
- వచ్చే ఎన్నికల్లో ధరణితో వెళ్లాలని పొంగులేటి సవాల్

హైదరాబాద్,మార్చి26(సాక్ష్యం): తెలంగాణ అసెంబ్లీలో 'భూ భారతి'పై వాడీవేడి చర్చ జరిగింది. భూభారతిపై అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది.. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ పథకాలు అమలు చేస్తున్నారని.. ఇది భూభారతి కాదు భూహారతి అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విపక్ష బిఆర్ఎస్ ఆరోపణలను అధికార పక్షం ఘాటుగా తిప్పికొట్టింది. ధరణి పేరుతో ప్రజల భూములను లాక్కున్న దుర్మార్గాలను అడ్డుకున్నామని తెలిపింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 2 లో..




## భద్రాచలంలో కుప్పకూలిన ఆరంతస్థుల భవనం

- ఇద్దరు మృతి.. పలువురికి గాయాలు
- శిథిలాలు తొలగిస్తే.. మృతుల సంఖ్యపై స్పష్టత
- నాసిరకం నిర్మాణం కారణంగానే కూలిందన్న వాదన



భద్రాద్రి కొత్తగూడెం,మార్చి 26(సాక్ష్యం): భద్రాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. భద్రాచలం పంచాయతీ ఆఫీసు దగ్గర నిర్మాణంలో ఉన్న ఓ ఆరంతస్తుల భవనం కుప్పకూలిపోయింది. భవనంలో పని చేస్తున్న కార్మికుల్లో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది.. ప్రమాదస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. జేసీబీలతో శిథిలాలను తొలగిస్తున్నారు. మృతదేహాలను వెలికితీసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే ఇంటి యజమాని శ్రీపతి శ్రీనివాస్ రావు పారిపోయాడు. ఎలాంటి అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిసింది. ఇంటి

మిగతా 3 లో..

## నీటి, కరెంట్ కష్టాల్లో అల్లాడుతున్న

# తెలంగాణ

- పచ్చని పొలాలు మాయమైపోయాయి
- మాజీ మంత్రి కేటీఆర్ మండిపాటు
- కాళేశ్వరం ఎలా వినియోగించాలో చూపిస్తాం
- చేతగాకపోతే తప్పుకోవడం మేలు
- దోచుకోవడం..దాచుకోవడం కాంగ్రెస్ నైజం
- ఎండిన పంటపొలాలను పరిశీలించిన జగదీశ్ రెడ్డి



హైదరాబాద్,మార్చి26(సాక్ష్యం): ఒకవైపు నీటి కష్టాలు.. మరోవైపు కరెంట్ కోతలతో రాష్ట్రంలో ఆందోళనకర పరిస్థితులు ఉన్నాయని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాపాలనలో ప్రగతి అధోగతిగా మారిందని తెలిపారు. సాగునీళ్లు ఆగిపోయాయని.. వ్యవసాయం ఆగమైందని పేర్కొన్నారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో పచ్చని పొలాలు మాయమైపోయాయని కేటీఆర్ అన్నారు. పంట చేలు పశువులకు మేతగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో మాయమైన బోరు బం డ్లు.. 15 నెలల కాంగ్రెస్ నిర్లక్ష్య పాలన మూలంగా గ్రామాల్లో సాగునీటి కోసం మళ్లీ బోరు బండ్లు ప్రత్యక్షమయ్యాయని అన్నారు. కేసీఆర్ పాలనలో మిషన్ భగీరథతో ఇంటింటికి అందిన తాగునీళ్లు.. నేడు మళ్లీ తాగునీటి కోసం బోర్లు, బావులు, ట్యాంకర్లను ఆడబిడ్డలు ఆశ్రయిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. నాడు ఎండాకాలంలో మత్తళ్లు దుంకిన చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు.. నేడు రైతన్నలపై కక్షగట్టిన కాంగ్రెస్ పాలనలో చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు వట్టిపోయాయని, పంటచేలు ఎండుతున్నాయని అన్నారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ పాలన తెచ్చిన కరువు అని

మిగతా 3 లో..

## తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్

శాంతిభద్రతల విషయంలో రాజీలేదు
గత బిఆర్ఎస్ ప్రభుత్వంలాగా వ్యవహరించడం లేదు
శాంతిభద్రతలపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



హైదరాబాద్,మార్చి26(సాక్ష్యం): శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. శాంతి భద్రతలు కాపాడేందుకు చాలా మంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. మతపరమైన ఉద్రిక్త పరిస్థితులకు తెలంగాణలో అవకాశం లేదని పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బుధవారం శాంతి భద్రతలపై చర్చ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సైబర్ క్రైమ్ పోలీసులు రూ.185 కోట్లు బాధితులకు వాపస్ ఇచ్చారు.. ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ రికవరీ చేయలేదని తెలిపారు. ఆనాడు కేసులను నమోదు చేయకుండా బాధితులను భయపెట్టించారు.. కానీ ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే ఏంటో మేం చేతల్లో

మిగతా 3 లో..

# సంపాదకీయం

## పర్యావరణ విధ్వంసం!

దేశంలో ఎండలు ముదరుతున్నాయి. పట్టణాల్లో ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటోంది. గ్రామాల్లోనూ ఎండలు మంటపుట్టిస్తున్నాయి. కోతుల బెడద కారణంగా గ్రామాల్లో ఇంటిముందున్న చెట్లను నరికి వేస్తున్నారు. కోతుల బెడ నుంచి ఇప్పటికి రక్షణకు కార్యాచరణ కానరావడం లేదు. అడవులను వదిలి అవి గ్రామాల్లో తిష్టవేశాయి. ఇక ప్రజలు మొక్కల పెంపకాన్ని వదిలి చల్లదనం కోసం కూలర్లు, ఎసిలు వాడుతున్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ఇదే సందర్భంలో కాలుష్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం. మొక్కలు నాటడం,పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న విషయాలను పక్కన పెట్టారు. ఇదంతా ప్రభుత్వాల పని అన్నట్లుగా ప్రజల భావన ఉంది. అందమైన ఇల్లు కట్టుకుంటున్న వారు సైతం నాలుగు మొక్కలు నాటాలన్న స్పృహ లేకుండా పోతున్నది. మొక్కలు నాటేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలు ఫోటోలకు పోజులిచ్చే కార్యక్రమంగా మారింది. తమ ఇళ్లల్లోనే ఓ మొక్కను నాటి గ్రీన్ ఛాలెంజ్ అంటూ ఇంతకాలం ప్రచారం చేసుకున్నారు. నిజానికి గ్రీన్ ఛాలెంజ్ అంటే గ్రామాల రూపురేఖలు మారాలి. కానీ అలా జరగడం లేదు. హరితహారంలో 200 కోట్లమొక్కలు నాటామిన ఘనంగా చెప్పిఉకున్న బిఆర్ఎస్ పాలకులు వాటి ఆనవాళు ఎక్కడో చూపితే బాగుండేది. అలా జరిగితే కనీస మార్పు వచ్చి ఉండేది. చంద్రబాబు ఉమ్మడి ఎపిలో ఇలాంటి ప్రచారాలే చేసినా ఎక్కడా మొక్కల జాడలేదు. ప్రస్తుత పరిస్తితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పు కోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు పర్యావరణ విధ్వంసానికి కారణ మవుతున్నాయి. వాగులూవంకల జాడలేకుండా పోయింది. కొండలు, గుట్టలను తవ్వేస్తున్నాం. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటిలే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. అంటువ్యాధుల నివారణకు పరిశుభ్రత ముఖ్యమని హెచ్చరి స్తున్నా ప్రజలు చలించడం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకుంటున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికి వేస్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు పలు రాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవు తుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో మన వాతావరణంలో మార్పులు రావడం లేదు. అకాల వర్షాలు..తట్టుకోలేని ఎండలు..తట్టుకోలేని చలిగాలులు మనలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పాలకులకు ఇవేవీ పట్టడం లేదు. ఎందుకంటే ఉన్నన్నాళ్లూ పదవి అనుభవించి.. తదుపరి ఏమైతే మాకేంటన్న ధోరణిలో ఉన్నారు. కోట్లాదిమంది చేస్తున్న విధ్వంసం అంటే ప్లాస్టిక్ వాడిపడేం, చెత్తాచెదారం తీసివేయడం వేలల్లో ఉన్న పారిశుద్య సిబ్బందికి సాధ్యం కాదు. కనీసం ఇక్కడైనా ప్రజలను కట్టుబాట్లు పెట్టివుంటే బాగుండేది. ప్రజలు పారిశుధ్య పనులు లాంటివి ఎందుకనో చేయడం లేదు. దీంతో కాలుష్యం మళ్లీ పెరుగుతోంది. ఎక్కడిక్కడ చెత్తకుప్పలు పేరుకు పోతున్నాయి. ప్లాస్టిక్ వాడకంతో కాలువల్లో అవన్నీ నిండి మురుగునీటి పారుదల అస్తవ్యస్తంగా తయారయ్యింది. దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ప్రజలు కూడా చెత్తను బయటకు విసిరేసి చోద్యం చూస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యత కాదన్న రీతిలో కాలం గడిపేస్తున్నారు. చెత్త పేరుకుపోయిందని ..అందుకు ప్రభుత్వానిదే బాధ్యతన్నట్లుగా దీరాలు తీస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం లాంటి విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దగా పట్టింపు లేకుండా ఉన్నాయి. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా..భూగర్భ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటికాయేడు దేశంలో ఎండలు మండి పోతున్నాయి. పర్యావరణ విధ్వంసం పై దృష్టి పెట్టకపోవడంతో భానుడు చెలరేగిపోతున్నాడు. ఎండ వేడిమి, వడగాడ్పులతో ప్రజలు అల్లాడి పోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడు చలికాలం వణికిస్తే..ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు మనం చేస్తున్న విధ్వంసం కారణమని గుర్తించడం లేదు. పాలకులతో పాటు.. ప్రజలు కూడా ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగిపోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుం డటంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణశాఖ నిపుణులు చెబుతున్నారు. దీనిని కనీసం కొంతయినా తగ్గించడానికి కొంతమేరకు అయినా పరిసరాల పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలి. ఇందుకోసం నిరంకుశంగా అయినా ప్రభుత్వాలు ప్రజలను హెచ్చరించాలి. ప్రచండ భానుడి ప్రతాపానికి దేశం అల్లాడుతోందని ఊరుకుంటే ఇకముందు కూడా ఇలాగే ఉంటుంది. ప్రధానంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రం అయ్యింది. ఇలాగే మనం ముందుకు సాగితే దేశం ఎడారిగా మారుతుందనడంలో సందేహం లేదు. ఏటా ఎండాకాలం బాధలను వానాకాలంటో గుర్తుంచుకోక పోవడం వల్ల మంచినీటి సమస్యలు పునరావృతం అవుతున్నాయి. తాగునీరు కాదుకదా రోజువారీ వాడకానికి సరిపడా నీటికి కూడా కటకట తప్పడం లేదు. ప్రధాన జలాశయాలు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకుంటున్నాయి. పాలకులు కూడా కఠినంగా చర్యలు తీసుకుని పర్యావరణ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజులు మరింత భయంకరంగా ఉండడం ఖాయమని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తు న్నారు. కనీసం ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటుతూ పోయినా కొంతయినా ఉపశమనం లభించేది. ప్రభుత్వాలను తిడుతూ కూర్చునే బదులు మన ఇంటినుంచే పరిశుభ్రత అన్నది అలవాటు కావాలి.

# కేటీఆర్ వర్సెస్ భట్టి

**మొదటిపేజీ తరువాయి..**

తొలగిస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. ధరణి, భూ భారతిపై కూడా తెలంగాణ అసెంబ్లీలో రచ్చ జరిగింది. ధరణిపై విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు ఇంకా అదే చట్టాన్ని అమలుచేస్తున్నారు. ధరణిలో వివరాల ఆధారంగానే ఇప్పటికీ ప్రభుత్వ పథకాల అమలు జరుగుతుందని.. పైగా ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతిలో అనేక లోపాలు ఉన్నాయన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి. ఈ వ్యాఖ్యల పట్ల అధికార పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ధరణి ఓ దుర్మార్గమైన చట్టమంటూ డిప్యూటీ సీఎం భట్టి మండిపడ్డారు. పార్ట్–బీ పేరుతో భూములు దోచుకున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉద్యమాలతో వచ్చిన చట్టాలను ఒక్క కలంపోటుతో వెనక్కు తీసుకెళ్లారు. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని ఎన్నికల్లో చెప్పాం .. చెప్పినట్టుగానే భూ భారతిని తీసుకొచ్చామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కమీషన్లతోనే కాంగ్రెస్ పాలన సాగుతుందని బీఆర్ఎస్ సభ్యులు అన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బుధవారం కేటీఆర్ మాట్లాడిన తరువాత భట్టి కేటీఆర్‌ను ఉద్దేశించి ఘాటుగా స్పందించారు. దీనిపై బీఆర్ఎస్ శ్రేణులు వద్దురా నాయనా 20 పర్సంట్ పాలన అంటూ.. అసెంబ్లీ ఎమ్మెల్యేల ప్రవేశ ద్వారం వద్ద నిరసన తెలిపారు. ఇది పర్సంటేజ్‌ల పాలన అంటూ బీఆర్ఎస్ నినాదాలు నినాదాలు చేశారు. ఇదేమి ప్రభుత్వం.. 20 శాతం, 30 శాతం పర్సంటేజీల ప్రభుత్వం అని కాంగ్రెస్ సర్కారుపై ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం ఉదయం శాసనసభలో కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా సచివాలయంలో కమీషన్లపై, కాంట్రాక్టర్ల ధర్నా గురించి కేటీఆర్ ప్రస్తావించారు. కేటీఆర్ వ్యాఖ్యలపై భట్టి విక్రమార్క స్పందిస్తూ.. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని అన్నారు. భట్టి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. అనుచిత వ్యాఖ్యలపై భట్టి విక్రమార్క క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు వాపస్ పోతారనీ డౌట్ వచ్చిందేమో.. అందుకే ఉప ఎన్నికలు రావని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడాడని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో చిట్ చాట్ చేశారు. సుప్రీంకోర్టులో పెండింగులో ఉన్న పార్టీ ఫిరాయింపుల విషయమై నిబంధనలకు విరుద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారు. ముఖ్యమంత్రి సభలో మాట్లాడింది పూర్తిగా అసెంబ్లీ పార్లమెంట్ వ్యవస్థకు విరుద్ధం. కోర్టులో పెండింగులో ఉన్న విషయాలను చట్టసభల్లో మాట్లాడకూడదని పార్లమెంటరీ ప్రొసీజర్ బుక్‌లో స్పష్టంగా ఉంది. కోర్టు పరిధిని అధిగమించి ముఖ్యమంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టులో కేసు పెండింగులో ఉన్నా కూడా ముఖ్యమంత్రి అసెంబ్లీలో ఈ విషయంపై జడ్జిమెంట్ ఇచ్చాడు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు డిస్‌క్వాలిఫై కారు, ఉప ఎన్నికలు రానే రావు అని జడ్జిమెంట్ ఇచ్చారు. ముఖ్యమంత్రి తన పరిధిని దాటి సుప్రీంకోర్టులో ఉన్న విషయం మీద మాట్లాడడం అసెంబ్లీ ప్రివిలేజ్ కిందకే వస్తుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అందుకే తాము సభలో అభ్యంతరం చెప్పామని, నిరసనగా వాకౌట్ చేశామని అన్నారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ కింద నేను చెప్పే ప్రయత్నం చేస్తే మధ్యలో నా మైక్ కట్ చేశారు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశాం. సలహాలు ఇవ్వాలంటే ఇవ్వచ్చని ముఖ్యమంత్రి చెప్పారు, కానీ సలహాలు ఇవ్వడానికి మైక్ ఇవ్వాలని కోరితే ఇవ్వలేదు. ప్రతిపక్షం గొంతు నొక్క ప్రయత్నం చేస్తున్నారు. తక్కువ సభ్యులు ఉన్నవారికి మైక్ ఇస్తున్నారు, మాకు ఇవ్వడం లేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్ బ్యాన్ చేస్తూ వచ్చింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల పాలనలో బెట్టింగ్ యాప్స్‌ని కంట్రోల్ చేయడంలో విఫలమైందన్నారు. రాష్ట్రంలో ప్రతి మూడు గంటలకు ఒక అత్యాచారం, ఆరు గంటలకు ఒక హత్య జరుగుతున్నది. లా అండ్ ఆర్డర్ మెయిన్టైన్ చేయడంలో ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఫెయిలయ్యారు. ఒకరోజే హైదరాబాద్‌లో రెండు అత్యాచార ఘటనలు, రెండు హత్యలు జరిగాయి. హైదరాబాద్‌లో 50 శాతం సీసీ కెమెరాలు పనిచేయడం లేదు. పెట్టిన సీసీ కెమెరాలును మెయింటైన్ చేయడంలో ఫెయిల్ అయ్యారు. పోలీసులకు ఆత్యాధునిక వాహనాలు మేం కొనిస్తే మీరు డీజిల్ పోయించే పరిస్థితిలో కూడా లేరు. పోలీస్ చరిత్రలో పోలీసు కుటుంబాలను పోలీసుల చేత అరెస్టు చేయించిన ఘనుడు సీఎం రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు విమర్శించారు. అమనగల్‌లో ముఖ్యమంత్రి భూముల కోసం నాలుగు లైన్ల రోడ్లు రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్ ఉండగా మరో రోడ్డు ఎందుకని ప్రశ్నించారు. రూ. 5000 కోట్లు– ఖర్చుపెట్టి 10 లైన్ల రోడ్డు ఎందుకు వేస్తున్నావ్. ఉద్యోగులకు పెన్షనర్లకు ఇవ్వడానికి డబ్బులు లేవని చెబుతూనే రూ. 5000 కోట్లతో అత్తగారి ఊరికి రోడ్లు వేస్తారా? అని ప్రశ్నించారు. జానారెడ్డి గారిని ఆదర్శంగా తీసుకోండి అన్నారు సీఎం. ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వాలని కోరితే వెంటనే కేసీఆర్ వచ్చారు. మీరు కూడా ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గం అభివృద్ధి కోసం ఏసీడీపీ నిధులు ఇవ్వండని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భూములమ్మితే బొంద పెట్టడానికి కూడా స్థలం మిగలదు అని చెప్పి.. ఈరోజు అసెంబ్లీ సాక్షిగా భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నారు. గచ్చిబౌలిలోని 400 ఎకరాలను బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాడి కాపాడింది.. మీరు అధికారంలోకి వచ్చాక కోర్టు తీర్పు వచ్చిందని, వాటిని కాపాడకుండా అమ్మితే ఎలా అన్నారు.

## భూభారతిపై వాడీవేడి చర్చ




**మొదటిపేజీ తరువాయి..**

ఒక్క కలం పోటుతో భూమిపై హక్కులు లేకుండా చేసిన దుర్మార్గమైన చట్టం ధరణి అని భట్టి విక్రమార్క అన్నారు. ఆ చట్టాన్ని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని.. అలానే చేశామని చెప్పారు. ధరణిపై ప్రజలు గట్టి తీర్పు ఇచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అంతకుముందు పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది భూ భారతి కాదని.. భూ హారతి అని ఆరోపించారు. జమాబందీ పేరుతో ప్రభుత్వం మరో దుకాణం తెరిచిందని విమర్శించారు. ఇప్పుడు జమాబందీ ఎందుకో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి సత్యదూరమైన ఆరోపణలు చేస్తున్నారన్నారు. దున్నేవాడిదే భూమి అనేది సాయుధ పోరాట స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వం భూములపై హక్కులు కల్పించిదన్నారు. కానీ బిఆర్ఎస్ ధరణిపేరుతో సామాన్యుల భూములను కాజేసిందని అన్నారు. వారికి భూమిపై హక్కులు లేకుండా చేసేందుకు ధరణిని తీసుకుని వచ్చారని, ఎందరో భూములు మాయమయ్యాయని అన్నారు. అందుకే ధరణిని బంగాళాఖాతం లో వేస్తామని చెప్పాం.. వేసి చూపామని అన్నారు. అందుకు ప్రత్యమ్నాయంగా 'భూ భారతి' పేరిట కొత్త చట్టం తీసుకొచ్చి ప్రజలకు రక్షణ కల్పించామని అన్నారు. ధరణిని బంగాళాఖాతంలో వేయాలనే ప్రజలకు మాకు అధికారం కట్టబెట్టారని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పల్లా వ్యాఖ్యలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ధరణి వద్దని ఓటుతో ప్రజలు తీర్పునిచ్చారని అన్నారు. అన్ని వర్గాలతో చర్చించాకే భూభారతి తెచ్చామని అన్నారు. భూభారతి కాన్సెప్ట్ తో ఈసారి ఎన్నికలకు వెళ్తామని.. ధరణి కాన్సెప్ట్ తో బీఆర్ఎస్ నేతలు ఎన్నికలకు రాగలరా అంటూ మంత్రి పొంగులేటి సవాల్ విసిరారు. ప్రజలు ఎవరికి మద్దతు ఇస్తారో చూద్దామని అన్నారు. బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు.

వీఆర్ఏ వ్యవస్థను మళ్ళీ తీసుకొస్తామని.. వీఆర్ఏలు కావాలని ప్రజలు అడుగుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కట్టుకథలు చెబుతున్నారని మండిపడ్డారు పొంగులేటి. అసత్యాన్ని సత్యం చేసేందుకు పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. భారాస ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే ఆ పార్టీని ఓడించారు. వీఆర్ఏ, వీఆర్వోలపై గత ప్రభుత్వం ఏవిధంగా ప్రేమ చూపించిందో అందరికీ తెలుసు. వాళ్లకు ప్రత్యేకమైన గౌరవం ఇస్తాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని పొంగులేటి చెప్పారు. ధరణి పోర్టల్ పై ప్రజలు తీర్పు ఇచ్చారు.. మా సభ్యులే కాదు.. మీ వైపు ఉన్న సభ్యులు కూడా ఇబ్బంది పడ్డారు.. ధరణిలో ఏర్పడిన సమస్యలతో తమ భూముల సమస్యలు పరిష్కారం కోసం నా దగ్గరికి పలువురు ఎమ్మెల్యేలు వస్తున్నారు వెల్లడించారు. మేము వచ్చే ఎన్నికల్లో భూ భారతి గురించి చెప్పి ఎన్నికలకు పోతాం.. బీఆర్ఎస్ ధరణి పేరుతో ఎన్నికలకు వెళ్తారా? అని ప్రశ్నించారు. మీకు మాట్లాడే నైతిక హక్కు లేదు.. ధరణి తెచ్చి రూల్స్ అసలు ఫ్రేమ్ చేయలేదు.. మేము చట్టం తెచ్చి రూల్స్ సిద్ధం చేస్తున్నాం.. మీరు మాకు చెప్పడం ఎందుకు అని ప్రశ్నించారు. పేదలకు మేము ఇందిరమ్మ ఇండ్ల ఇస్తున్నాం.. వాళ్ళ మాదిరిగా మేము పార్టీల కార్యకర్తలు ఇవ్వం అని తెలిపారు. తమ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ఇక, ఇందిరమ్మ కమిటీ ఛైర్మన్ సర్పంచ్.. మీలాగా బీఆర్ఎస్ నాయకులను పెట్టలేదు.. సభను పదే పదే తప్పుదోవ పట్టిస్తున్నారు అని మంత్రి పొంగులేటి తీవ్రంగా మండిపడ్డారు.

## లోక్‌సభలో ప్రతిపక్ష గొంతు నొక్కే కుట్ర

**మొదటిపేజీ తరువాయి..**

అవకాశం ఇవ్వడంలేదని రాహుల్ ఆరోపించారు. రాహుల్ గాంధీ బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. 'సభలో ఏం జరుగుతుందో నాకు తెలియదు. నాకు మాట్లాడే అవకాశం ఇవ్వమని స్పీకర్‌ని ఎన్నిసార్లు అభ్యర్థించినా.. నాకు మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదు. సభను నడిపే పద్ధతి ఇది కాదు. ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ నా గురించి అసత్యాలు మాట్లాడుతున్నారు. సభను పదేపదే వాయిదా వేస్తున్నారు. ఇదంతా ఎందుకు? నేను మాట్లాడేందుకు లేచి నిలబడడానికి ప్రయత్నించినప్పడల్లా ఆయన లేచి వెళ్లిపోతున్నారు. సభలో మాట్లాడేందుకు ప్రతిపక్షసభ్యులకు మైక్ ఇవ్వాలి కదా. ఇవ్వడం లేదు. మేం ఏం చెప్పాలో అది చెప్పనివ్వడం లేదు. నేను ఏం చేయలేదు. నిశ్శబ్దంగా కూర్చున్నాను. ఒక్కమాట మాట్లాడలేదు. 7-8 రోజులుగా నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. ప్రధాని కుంభమేళా గురించి మాట్లాడారు. ఆ సమయంలో నేను నిరుద్యోగం గురించి మోదీని ప్రశ్నించాలని అనుకున్నాను. కానీ స్పీకర్ నాకు ఆ అనుమతి ఇవ్వలేదు. స్పీకర్ విధానం ఏంటో నాకు తెలియదు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న స్పీకర్ ఓం బిర్లా తనకు మైక్ ఇవ్వడం లేదని రాహుల్ గాంధీ స్పీకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మైక్ ఇవ్వమంటే స్పీకర్ పారిపోతున్నారని అన్నారు. ఇది సభ నడిపే పద్ధతి కాదని, ఎలాంటి ఆధారాలు లేకుండా స్పీకర్ తనపై అసత్యాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'మేము ఏం చెప్పాలి అని అనుకుంటున్నామో అది చెప్పాలి కదా.. అందుకు మైక్ ఇవ్వాలి. కానీ ఇవ్వడం లేదు. లోక్‌సభలో ప్రతిపక్షానికి అవకాశం ఇవ్వకుండా కుట్ర జరుగుతోందని.. ప్రధాని కుంభమేళ గురించి మాట్లాడిన రోజు తాను నిరుద్యోగం గురించి మాట్లాడుదాం అనుకుంటే.. అవకాశం ఇవ్వలేదని తెలిపారు. ఈ స్పీకర్ విధానం అర్థం కావడం లేదని.. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ధ్వజమెత్తారు.

## ఏప్రిల్ నెలాఖరులో ఇంటర్ పరీక్షా ఫలితాలు!?

**మొదటిపేజీ తరువాయి..**

పరీక్షలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9,96,971 విద్యార్థులు పరీక్షలు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షలు రాశారు. వీరిలో ఫస్టియర్‌లో విద్యార్థులు 4,88,448 మంది, సెకండియర్ విద్యార్థులు 5,08,523 మంది ఉన్నారు. ఇక గతంలో ఫెయిలైన విద్యార్థులు 67,735 మంది కూడా ఈసారి పరీక్షలకు హాజరయ్యారు. మొత్తం 1,532 పరీక్ష కేంద్రాల్లో అక్కడక్కడా కొందరు విద్యార్థులు కాపీ కొడుతూ డీబార్ అయినప్పటికీ సింహభాగం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఇక ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19 సెంటర్లల్లో నిర్వహిస్తున్నారు. మార్చి 19 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు మూల్యాంకన ప్రక్రియ కొనసాగనుంది. మూల్యాంకనం అనంతరం ఇంటర్ పరీక్షల ఫలితాలను ఏప్రిల్ నెలాఖరులోపు విడుదల చేసే లక్ష్యంతో అధికారులున్నారు. ఏప్రిల్ 29వ తేదీ నుంచి ఈఏపీసెట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. అందువల్ల ఆ పరీక్ష ప్రారంభానికి కనీసం రెండు మూడు రోజుల ముందుగానే ఫలితాలు వెల్లడించాలని ఇంటర్ బోర్డు భావిస్తుంది. అంటే ఏప్రిల్ నాలుగో వారంలో ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉంది. గతేడాది మార్చి 19వ తేదీకి పరీక్షలన్నీ పూర్తికాగా, ఏప్రిల్ 24న ఫలితాలు విడుదల చేశారు. ఈసారి కూడా ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు వెల్లడించాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## కోర్టు అంశాలను అసెంబ్లీలో ఎలా ప్రస్తావిస్తారు

హైదరాబాద్,మార్చి26(సాక్ష్యం): పార్టీ ఫిరాయింపులు, ఉప ఎన్నికలపై అసెంబ్లీ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలో సీఎం రేవంత్ కామెంట్స్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. రేవంత్ రెడ్డి ఆయన సీఎం అనే విషయం మర్చిపోతున్నారు..

# రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం

**మొదటిపేజీ తరువాయి..**

నివేదిక వచ్చిన తర్వాత మరమ్మతుల విషయంపై దృష్టిసారిస్తామన్నారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు లేవలెత్తిన అంశాలపై మంత్రి వివరణ ఇచ్చారు. కాళేశ్వరం ఆనకట్టల డిజైన్, నిర్మాణం, నిర్వహణలో తీవ్రమైన లోపాలు ఉన్నాయని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. డీపీఆర్‌లో షీట్ ఫైల్స్ ఉంటే.. నిర్మాణంలో సీకెంట్ ఫైల్స్ వాడారని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం దురదృష్టకరమని.. ప్రపంచస్థాయి నిపుణులను భాగస్వామ్యం చేసి సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు ఉత్తమ్ తెలిపారు. ప్రమాదం జరిగిన 3 గంటల్లోపే తాను అక్కడికి వెళ్లినట్లు చెప్పారు. సీఎం రేవంత్ కూడా రెండు రోజుల క్రితం దీనిపై సమీక్షించి సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారన్నారు. సొరంగ ప్రమాదం తాత్కాలికంగా వచ్చిన ఎదురుదెబ్బ మాత్రమేనని.. ఎస్ఎల్‌బీసీ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆర్థిక, సాంకేతిక పరిశీలన కొనసాగుతోందని తెలిపారు. వీలైనంత త్వరగా పనులు చేపడతామన్నారు. తక్కువ ఖర్చుతో త్వరితగతిన ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై భాజపా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు శాసనసభ వేదికగా ఘాటు వ్యాఖ్యలు చేశారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం 8వ ప్రపంచ వింత అని పెయిడ్ ప్రచారం చేయించారని దుయ్యబట్టారు. ఆ ప్రాజెక్టుకు కేసీఆరే ఇంజినీర్ కావడం దౌర్భాగ్యమని అన్నారు. లూజ్ సాయిల్, లూజ్ ఫౌండేషన్ మీద కాళేశ్వరాన్ని నిర్మించడం పెద్ద తప్పు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్, హరీశ్‌రావును క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టి శీల పరీక్షను నిరూపించుకోవాలని పాల్వాయి హరీశ్ వ్యాఖ్యానించారు.కమిషన్ కె అంటే కాళేశ్వరం, కరెంటు కొనుగోళ్లు, కాకతీయ అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చురకలంటించారు. శాసన సభలో నిరసన తెలిపే అవకాశం ఉన్నప్పటికి లాబీలోకి వెళ్లి నిరసన తెలపడం సరికాదని ధ్వజమెత్తారు. సభ జరుగుతున్నప్పుడు ఫొటోలు, వీడియోలు తీయడం నిషేధమని, లాబీల్లో ఫొటోలు తీసిన బిఆర్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మార్షల్స్‌పై బిఆర్ఎస్ సభ్యులు దౌర్జన్యం చేయడం సరికాదని పేర్కొన్నారు. అవినీతి, అక్రమాలతోనే బిఆర్ఎస్‌ను ప్రజలు అక్కడ కూర్చోబెట్టారని, బిఆర్ఎస్ నేత కవిత లిక్కర్ స్కామ్ చేయడంతోనే ఢిల్లీలో ప్రభుత్వం పోయిందని ఎద్దేవా చేశారు. సభలో బిఆర్ఎస్ కావాలని హంగామా చేసిందని, కావాలని లాబీల్లోకి వెళ్లి షో చేశారని దుయ్యబట్టారు.


**ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్** (సెక్యూర్డ్ అండ్ అన్‌సెక్యూర్డ్ లెండింగ్ బిజినెస్ డివిజన్)

muthoot FINCORP Jab zindagi badalni ho

(ముత్తూట్ పప్పాచన్ గ్రూప్ కంపెనీ) CIN: U65929KL 1997PLCO11518

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 710 ఏ & 711 ఏ, 7వ అంతస్తు, ఫేజ్-2, స్పెన్సర్ ప్లాజా, మౌంట్ రోడ్, అన్నాసలై, చెన్నై-600002

రిజిస్టర్డ్ ఆఫీస్: ముత్తూట్ సెంటర్, టిసి నం 27/3022, పున్నెన్ రోడ్, త్రివేండ్రమ్, కేరళ-695 001

**ఇ-వేలం అమ్మకపు నోటీసు (ఇ-బిడ్డింగ్ ద్వారా మాత్రమే అమ్మకం)**

**సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) మరియు 9(1) కింద జారీ చేయబడిన స్థిరాస్తుల అమ్మకపు నోటీసు**

ముత్తూట్ ఫిన్ కార్ప్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి కాలమ్ (డి) లో వివరించిన విధంగా తీసుకున్న సింబాలిక్ ఆస్తి/స్వాధీనం అయిన కాలమ్ (సి) లో వివరించిన విధంగా సెక్యూర్డ్ క్రెడిటర్ కు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తి(లు) కాలమ్ (ఎ) లో సూచించిన సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) కు నోటీసు ఇవ్వబడింది. క్రింద పేర్కొన్న వివరాల ప్రకారం **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** కింద విక్రయించబడుతుంది.

రుణగ్రహీత/తనఖాదారు(లు) చట్టపరమైన వారసుడు, చట్టపరమైన ప్రతినిధులు (తెలిసిన లేదా తెలియని), కార్యనిర్వాహకుడు(లు), నిర్వాహకుడు(లు), వారసుడు(లు) మరియు సంబంధిత రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు) (మరణించినప్పటి నుండి) యొక్క అసైన్డ్(లు) కు నోటీసు ఇవ్వబడింది, ఈ కేసును సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002 యొక్క నియమం 9(1) కింద కాలమ్ (A)లో సూచించవచ్చు. అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు & షరతుల కోసం, దయచేసి ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటర్స్ వెబ్‌సైట్ అంటే **www.muthootfincorp.com** మరియు **https://www.auctionfocus.in** లో అందించిన లింక్‌ను చూడండి.

| క్ర. సం. | (ఎ) లోన్ అకౌంట్ నం./ రుణగ్రహీత(లు)/ తనఖాదారు(లు)/గ్యారంటర్(లు) | (బి) రికవరీ చేయాల్సిన బకాయి మొత్తం (సెక్యూర్డ్ డెట్స్) | (సి) స్థిరాస్తి ప్రాపర్టీ/సెక్యూర్డ్ అసెట్ వివరణ | (డి) పొజిషన్ రకం | (ఇ & ఎఫ్) రిజర్వ్ ధర (రూ.లో) / ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (రూ.లో) | (జి) వేలం తేదీ & సమయం |
|---|---|---|---|---|---|---|
| 1. | **లోన్ A/c నం. MFLTELSECUL000005023181** **1. దార నవీన్ (రుణగ్రహీత)** **2. దార శిరీష (సహ-రుణగ్రహీత)** **ఇద్దరి నివాసం:** H.No. 4-40/1, టేకుమట్ల, సూర్యాపేట్, ల్యాండ్‌మార్క్, SC కాలనీ నల్గొండ, తెలంగాణ - 508376 **ఆస్తి చిరునామా:** నం.1-8-44/A, చర్చి కాంపౌండ్ వెనుక వైపు, భేచిరాగ్ మాధారం గ్రామం, సూర్యాపేట, నల్గొండ, తెలంగాణ - 508376 | 20.03.2025 నాటికి రూ. 24,04,959.18/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల యాభై తొమ్మిది మరియు పద్దెనిమిది పైసలు మాత్రమే) | సూర్యాపేటలోని నం.1-8-44/A, చర్చి కాంపౌండ్ వెనుక వైపు, భేచిరాగ్ మాధారం గ్రామం, సూర్యాపేట్, నల్గొండ, తెలంగాణ 508376 వద్ద ఆస్తి 535 చదరపు అడుగులు మొత్తం భూమి. ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ఆలూరి జాన్ ఇల్లు దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు తూర్పు: పెద్దమంగ దేవమ్మ ఇల్లు పశ్చిమ: తీగలపల్లి ఈశారమ్మ స్థలం | (సింబాలిక్ పొజిషన్) | రూ. 24,04,959.18/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల యాభై తొమ్మిది మరియు పద్దెనిమిది పైసలు మాత్రమే) / రూ.2,40,495.91/- (రూపాయలు రెండు లక్షల నలభై వేల నాలుగు వందల తొంభై ఐదు మరియు తొంభై ఒక పైసలు మాత్రమే) | **25-04-2025 from 02.00 P.M. to 04.00 P.M. (టెండర్ డాక్యుమెంట్ పరంగా ఒక్కొక్కటి 5 నిమిషాల ఆటోమేటిక్ పొడిగింపులతో)** |
| | **2 లోన్ A/c నం. MFLTELSECUL000005023199** **1.శ్రీమతి కట్కూరి స్వప్న (రుణగ్రహీత)** **2. శ్రీ కట్కూరి కిరణ్ కుమార్ (సహ-రుణగ్రహీత)** **ఇద్దరి నివాసం:** H.No.3-330/1G/a/2 వలిగొండ రోడ్, చౌటుప్పల్ ల్యాండ్‌మార్క్ - చౌటుప్పల్ నల్గొండ, తెలంగాణ - 508252 **ఆస్తి చిరునామా:** P No.127/1, SY No. 236/E3 & 237 చౌటుప్పల్ టౌన్ & మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా. నల్గొండ-508252. | 20.03.2025 నాటికి రూ. 29,67,109.41/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల అరవై ఏడు వేల నూట తొమ్మిది మరియు నలభై ఒక్క పైసలు మాత్రమే) | యాదాద్రి భువనగిరిజిల్లా, చౌటుప్పల్ రెవెన్యూ మండలం, చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలో చౌటుప్పల్ గ్రామం, సర్వే నెం.236/E3 మరియు 237, బ్లాక్ నెం.3, నాగారం వెనుక వైపు రోడ్డు, ప్లాట్ నెం.127/1 పశ్చిమ భాగం 92 చదరపు గజాలు లేదా 76.91 చదరపు మీటర్లు, (ఇకపై "చెప్పబడిన ఆస్తి"గా సూచిస్తారు) యొక్క మొత్తం భాగం, సేల్ డీడ్ నెం. 1111/2023 తేదీ 08.02.2023 ప్రకారం చెప్పబడిన ఆస్తి ఈ క్రింది విధంగా సరిహద్దులు: ఉత్తరం: పి.రామచంద్రం ఇల్లు, తూర్పు: యెల్దొండ సంతోష ప్లాట్, పశ్చిమం: ప్లాట్ నెం.127/1 తూర్పు భాగం, దక్షిణం: 18' వెడల్పు గల రోడ్డు. | (సింబాలిక్ పొజిషన్) | రూ. 29,67,109.41/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల అరవై ఏడు వేల నూట తొమ్మిది మరియు నలభై ఒక్క పైసలు మాత్రమే) / రూ.2,96,710.94/- (రూపాయలు రెండు లక్షల తొంభై ఆరు వేల ఏడు వందల పది మరియు తొంభై నాలుగు పైసలు మాత్రమే) | |

● ఆస్తి తనిఖీ తేదీ - 23-04-2025. ● బిడ్ పెరుగుదల మొత్తాన్ని రూ.10,000/- గుణించవచ్చు.

● బిడ్/ఇఎండి/పాల్గొనడానికి అభ్యర్థన లేఖ సమర్పించేందుకు చివరి తేదీ 24-04-2025 సాయంత్రం 5 గంటల వరకు.

* రుణ ఒప్పందం నిబంధనలలో వర్తించే అదనపు వడ్డీతో కలిపి, యాదృచ్ఛిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవి చెల్లింపు తేదీ మరియు/లేదా దాని అమలు తేదీ వరకు వర్తిస్తాయి

ఆస్తి తనిఖీకి సంబంధించిన ఏదైనా సహాయం కోసం, లేదా బిడ్ డాక్యుమెంట్ పొందడానికి మరియు ఏవైనా ఇతర ప్రశ్నల కోసం, దయచేసి **మట్టా లక్ష్మీ వెంకట శిరీష్ చంద్రను అతని మొబైల్ నంబర్. 9666899965, ఈ-మెయిల్ ఐడి: mattalaxmivenkatasirish.chandra@muthoot.com / శ్రీ శివకుమార్ ఆర్ 9840236066 ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ అధికారికి** సంప్రదించండి. ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి తెలిసినంత వరకు మరియు పైన పేర్కొన్న స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేవు.

ఆసక్తిగల పాల్గొనేవారు/బిడ్డర్లు www.muthootfincorp.com మరియు https://www.auctionfocus.in వెబ్‌సైట్‌లను సందర్శించాలని అభ్యర్థించారు. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ కోసం, భావి బిడ్డర్లు **ఆక్షన్ ఫోకస్ ప్రైవేట్ లిమిటెడ్ (సెల్ నెం. +91 90166 41848, ఇమెయిల్: support@auctionfocusin)**ను సంప్రదించవచ్చు.

**తేదీ : 27.03.2025**
**స్థలం: తెలంగాణ**

**అధీకృత అధికారి**
**ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ కొరకు**

## భద్రాచలంలో కుప్పకూలిన ఆరంతస్థుల భవనం

మొదటిపేజీ తరువాయి..

యజమాని ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు. నిర్మాణంలో ఉన్న ఆరు అంతస్థుల భవనం ఒక్కసారిగా నేలమట్టం అయ్యింది. శిథిలాల కింద పలువురు చిక్కుకుపోయారని అనుమానిస్తున్నారు. వెంటనే పోలీసులు బృందాలు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అయితే అనుమతులు లేకుండా భవన నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తోంది. భవనం కింద చిక్కుకుని పలువురు మృతి చెందినట్లు సమాచారం. భద్రాచలం పట్టణంలోని సూపర్ బజార్ సెంటర్‌లో ఆరంతస్తుల మేర స్లాబ్ నిర్మాణం చేపట్టి వదిలేశారు.

ఈ భవనం బుధవారం మధ్యాహ్నం హఠాత్తుగా కుప్పకూలింది. భవనం కూలిపోవడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పాత భవనంపైనే మరో నాలుగు అంతస్తులు నిర్మిస్తుండగా ప్రమాదం జరిగింది. నిర్మాణంలో లోపాల వల్లే ఘటన జరిగినట్టు అధికారులు భావిస్తున్నారు. నిర్వాహకులు ట్రస్ట్ పేరుతో విరాళాలు సేకరించి భవన నిర్మాణం చేపట్టారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు, రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఇందుకోసం ఐటీసీ నుంచి క్రేన్లు, పొక్లెయిన్లు రప్పిస్తున్నారు. కూలిన భవనం పక్కనే ఓ ఆలయం కూడా నిర్మిస్తున్నారు.నాశిరకం నిర్మాణం చేయడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుందని అంటున్నారు. ఓ పాతభవనంపై మరో నాలుగు అంతస్థులు కొత్త భవనాన్ని నిర్మిస్తున్నారు. గత ఏడాది పంచాయతీ సిబ్బంది నిర్మాణాన్ని అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా ఎలా నిర్మిస్తారని ప్రశ్నించడంతో అప్పటి నుంచి నిర్మాణం నిలిచిపోయింది. ఒకవేళ భవనం ప్రారంభోత్సవమై భక్తులు ఉండి ఉంటే పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగి ఉండేదని ఆందోళన వ్యక్తమవుతోంది. బుధవారం పనులు జరుగుతున్న సమయంలో భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. అయితే భవన యజమాని భార్య చెబుతున్న ప్రకారం.. ఇద్దరు కూలీలు మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే శిథిలిలాల కింద ఎంతమంది ఉన్నారనేది తొలగింపు తరవాత బయటపడనుంది. నిర్మాణంలో నాణ్యత లోపం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు భావిస్తున్నారు.

### తెలంగాణలో ఫ్రెండ్లీ పోలీసింగ్

మొదటిపేజీ తరువాయి..

చూపించామని అన్నారు. పోలీసులు పిల్లల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నిర్మిస్తున్నామని.. రంగారెడ్డి జిల్లా మంచిరేవులో ఈ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీసుల పిల్లలకు విద్యను అందిస్తామని చెప్పారు. ఇప్పుడు తెలంగాణ పోలీసులు స్వేచ్ఛగా కేసులు నమోదు చేస్తున్నారని.. గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ నేతల చెప్పినే కేసులు నమోదయ్యాయని ఆరోపించారు. మంథనిలో అడ్వకేట్ దంపతుల మర్డర్ జరిగితే.. ఈ ఘటనలో పోలీసులు ఎలా వ్యవహరించారు తీరు అందరి చూశారని విమర్శించారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో ఇప్పుడు క్యూ ఆర్ కోడ్ ఏర్పాటు చేశామని చెప్పారు. డ్రగ్స్ నిర్మూలన కోసం ఏర్పాటు చేసిన టీజీ న్యాబ్‌ను మరింత బలోపేతం చేసేందుకు కొత్త పోస్టులు మంజూరు చేశామని తెలిపారు. టెక్నాలజీని ఉ పయోగించుకుని పోలీసులు కేసులు వేగంగా పరిష్కరిస్తున్నారని కొనియాడారు. సైబర్ నేరాలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉ ంటున్నామని.. సైబర్ సెక్యూరిటీ యావత్ దేశం సమస్య అని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ చర్యలు తీసుకుంటున్నామని.. ఏఐ బేస్డ్ ట్రాఫిక్ మానిటరింగ్ చేయాలని నిర్ణయించామని తెలిపారు. ట్రాఫిక్‌కు సంబంధించి అదనపు సిబ్బందిని నియమించామని గూగుల్ మ్యాప్ ఉ పయోగించుకుని ట్రాఫిక్ నియంత్రణ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## తెలంగాణలో నిరుద్యోగులకు వరంగా యువ వికాసం

### వందశాతం రాయితీతో రూ. 50 వేల యూనిట్లు

హైదరాబాద్, మార్చి26(సాక్షం): తెలంగాణ రాష్ట్రంలో యువ వికాసం పథకం నిరుద్యోగులకు వరంగా మారింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాలకు ప్రత్యేకంగా ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. యువతకు స్వయం ఉపాధి కోసం సహాయం చే యడానికి ప్రభుత్వం వివిధ చర్యలను అమలు చేస్తోంది. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ జనాభా ప్రాతిపదికన యూనిట్లు ఖరారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను కలెక్టర్లు మండలాల, సంక్షేమ వర్గాల జనాభా ఆధారంగా యూనిట్లు మంజూరు చేయనున్నారు. రూ.50 వేల విలువైన యూనిట్లకు 100 శాతం రాయితీ కల్పిస్తారు. ఈ పథకం విధివిధానాలను ప్రభుత్వం ఖరారు చేసింది. ఈ మేరకు ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా అర్హులైన యువత దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విధివిధానాలు ఇలా ఉ న్నాయి. కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. మొత్తం యూనిట్లలో 25 శాతం మహిళలకు.. దీనిలో వితంతు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్లు ఉంటాయి. తెలంగాణ ఉద్యమం, ఎస్సీ వర్గీకరణ పోరాటంలో పాల్గొన్నవారికి.. స్వయం ఉ పాధిలో నైపుణ్యం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. దరఖాస్తు ఫారాలను పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసి.. సంబంధిత పత్రాలను జతచేసి మున్సిపల్ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, ఎంపీడీఓ కార్యాలయాల్లో అందజేయాలి. ఇటువంటి పథకాల ద్వారా యువతకు ఉ ద్యోగావకాశాలు కల్పించబడతాయి. గ్రామీణ ప్రాంతాల్లో 1.5 లక్షల రూపాయల కుటుంబ ఆదాయం, పట్టణాల్లో 2 లక్షల రూపాయల ఆదాయం ఉన్న వారు ఈ పథకంలో భాగస్వామి కావచ్చు. దరఖాస్తు చేయడానికి అభ్యర్థులు కొన్ని ముఖ్యమైన పత్రాలు జతచేయాలి. వాటిలో రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం అందజేయాలి. ఎంపికైన వారికి 15 రోజుల పాటు ఓరియంటేషన్ తరగతులు నిర్వహిస్తారు. ఆ తర్వాత యూనిట్లను మంజూరు చేసి.. అవసరం అయిన వారికి సహాయం చేస్తారు. ఇక యూనిట్ గ్రౌండ్ చేసిన వారికి ఆరు నెలల నుంచి ఏడాది వరకు నిపుణుల ఆధ్వర్యంలో సాంకేతిక శిక్షణ ఇస్తారు. వ్యవసాయం కాకుండా ఇతర పథకాలకు దరఖాస్తు చేసిన వారి వయస్సు 21 నుంచి 55 ఏళ్ల మధ్య ఉ ండాలి. వ్యవసాయ పథకాలకు అయితే 21 నుంచి 60 ఏళ్ల మధ్య ఉన్న వారు అర్హులు. ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కాగా.. ఏప్రిల్ 5 చివరి తేదీగా నిర్ణయించారు. తర్వాత ఏప్రిల్ 6 నుంచి 20 వరకు మండలస్థాయి కమిటీల ద్వారా అర్హులను ఎంపిక చేస్తారు. జూన్ 2 తర్వాత అర్హులకు మంజూరు పత్రాలు జారీ చేస్తారు.

## నీటి, కరెంట్ కష్టాల్లో అల్లాడుతున్న తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి ఏమి లేదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి విమర్శించారు. బుధవారం చివ్వెంల మండలం మొగ్గాయిగూడెంలో ఎండిపోయిన పంట పొలాలను బీఆర్ఎస్ నేతలతో కలిసి జగదీష్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం సోయిలేకుండా ప్రవర్తిస్తోందని అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటిపారుదల శాఖ తీసుకున్నడు.. కానీ దానిపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడని విమర్శించారు. పాలన చేతగాక పోతే మాకు అప్పగించండి.. కాళేశ్వరం నీటిని ఏ విధంగా విడుదల చేయాలో చేసి చూపిస్తామని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. కేసీఆర్ అద్భుతమైన ప్రణాళికతో తెలంగాణను భారతదేశంలోనే నెంబర్ వన్‌గా చేశారని.. కాంగ్రెస్ ప్రభుత్వ ఆర్థిక రంగం మొత్తం కుదేలై దివాళాకార పరిస్థితి ఏర్పడిందని ధ్వజమెత్తారు. ఒక ఏడాది ప్రజల ఖజానాకు రావాలసిన రూ.15 వేల కోట్ల డబ్బులు మీ జేబుల్లోకి పోయిందని స్పష్టంగా అర్థమవు తుందని ఆరోపించారు. తెలంగాణ కోసం కేసీఆర్ పద్ద పదేళ్ల కష్టం నామరూపాల్లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం 10 ఏండ్లలో అభివృద్ధి చేసి చూపిస్తే సంవత్సర కాలంలోనే కాంగ్రెస్ తెలంగాణను నాశనం చేస్తోందని దుయ్యబట్టారు. ఇకనైనా ప్రభుత్వం సాగునీరు ఇస్తే కొన్ని పొలాలైనా చేతికొచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ఆలోచించి తక్షణమే రైతులకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం.. చివరి పంటకు సాగుకైన నీటిని విడుదల చేయాలన్నారు.



## ప్రత్యేక చట్టం చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

వీటిని నిరోధించడానికి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం సిట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. బెట్టింగ్ యాప్, ఆన్‌లైన్ గేమ్‌ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. మన పరిధిలో విచారణ జరిపిస్తే సమస్యకు సరైన పరిష్కారం దొరకదన్నారు. ఈ కేసులో శిక్షపడేలా ప్రత్యేక చట్టం చేస్తామని కూడా అన్నారు. బెట్టింగ్ యాప్ ల వల్ల ఎంతోమంది బలైపోతున్నారని సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. నేరం అంతర్జాతీయ స్థాయిలో జరుగుతోందన్నారు. గుట్కా నిషేదం పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేసిన వాళ్లను విచారిస్తే సరిపోదు.. బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై కూడా కఠిన చర్యలు ఉండాలన్నారు. మమ్మల్ని చంపుతారని కోర్టులో పిటిషన్ వేసినా వామనర్ రావు దంపతుల ప్రాణాలు దక్కలేదన్నారు. వామన్ రావు హత్య ఆరోపణలు ఎదుర్కొన్న వాళ్లను తప్పించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గంజాయి మత్తులో సింగరేణి కాలనీలో ఆరేళ్ళ చిన్నారిని దారుణంగా హత్య చేశారని చెప్పారు. శాంతి భద్రతలపై కొందరు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని సిఎం మండిపడ్డారు. పెట్టుబడుదారులకు రక్షణ కల్పించినప్పుడే పెట్టుబడులొస్తాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై యాసిడ్ దాడులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రం దివాళా తీస్తేనే మంచిదనేటట్లు కొంతమంది వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము వచ్చిన తర్వాత ఎక్కడైన గొడవలు జరిగాయా? అని రేవంత్ ప్రశ్నించారు. ఈ క్రమంలో జూదాల పట్ల కఠినంగా ఉ ండాలని అనుకుంటున్నామని అన్నారు. ఆన్ లైన్ బెట్టింగ్ పట్ల రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. విమర్శల జోలికి పోను.. ఆన్‌లైన్ రమ్మీ.. బెట్టింగులపై కఠినంగా ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. వచ్చే సమావేశాల్లో ఆ÷-లనైన్ బెట్టింగులుపై చట్ట సవరణ చేస్తామన్నారు. గుట్కా నిషేధిత పదార్థాలు మార్కెట్లో కి వచ్చాయి. వీటిపై కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ ప్రచారం చేసే వారిని పిలిచి విచారిస్తున్నాము. దానితో పరిష్కారం కాదు. బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారు.. బాధ్యులను కూడా విచారించాలన్నారు. దీనికోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీ-ం వేస్తున్నాం. ప్రకటనలు చేసినా.. నిర్వహణలో భాగస్వామ్యం ఉన్న.. కఠినంగా వ్యవహారం ఉంటుందని సభలో సిఎం రేవంత్ ప్రకటించారు. నేరాలు చెప్పి జరగవు. నేరాల పట్ల అప్రమత్తంగా ఉంటుంది ప్రభుత్వం. న్యాయవాదుల హత్య.. వెటర్నరీ డాక్టర్ హత్యలు గతంలో చూశాం. నడి బజారులో న్యాయవాదులను చంపిన వారిపై సీబీఐ విచారణకి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సుప్రీం కోర్టుకు చెప్పినట్లు వెల్లడించారు. ఆరేళ్ల అమ్మాయిని సైదాబాద్ లో చంపితే అనాడు సర్కార్ పట్టించుకోలేదు. జూబ్లీహిల్స్ లో మైనర్ బాలిక రేప్ కేసు.. దాంట్లో బీఆర్ఎస్ నాయకుడు ముద్దాయి. మాజీమంత్రి కొడుకుపై ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి ఘటనల్లోని బాధితుల పట్ల సానుభూతితో ఉండాలి. కానీ ప్రతిపక్షం.. ప్రభుత్వమే చేయిస్తుంది అన్నట్టు మాట్లాడు తున్నారు అని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇకపోతే ధరల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా ఉంది. 85 శాతం సొంత పన్నుల వసూళ్లతో రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. కడుపునిండా విషం పెట్టుకొని ఎందుకు మాట్లాడుతారని ఘాటుగా స్పందించారు. గతంలో జానారెడ్డి.. విపక్ష నేతగా ప్రభుత్వానికి సహకరించారు. జానారెడ్డి నెలకొల్పిన సంప్రదాయాన్ని ఎందుకని కొనసాగించరని అన్నారు. ఎన్నికలు ఎప్పుడో 2029లో వస్తాయి.. మీరు కోరుకున్నంతమాత్రాన ఇప్పుడే రావు. భారాస ముఖ్యనేతలు ఇద్దరు పోటీపడి మరీ దుష్ప్రచారం చేస్తున్నారు. ఆ ఇద్దరి పోటీతో మాకు తలనొప్పి వస్తోంది. నేను పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటాను. గజ్వేల్ ఎమ్మెల్యే నా దగ్గరకు వచ్చినా మనస్ఫూర్తిగా సహకరిస్తాను. పద్మారావు వచ్చారు.. కొన్ని నియోజకవర్గ పనులు అడిగారు. అక్కడికక్కడే ఇచ్చేశా. విపక్ష ఎమ్మెల్యేలు వచ్చినా పనులు చేసి పెడుతున్నాను అని సీఎం పేర్కొన్నారు. మాకు తరతమ భేదాలు లేవని, పార్టీలకు అతీతంగా అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు. పార్టీ ఫిరాయింపులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగింది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం సుప్రీంకోర్టులో ఉ ందని.. కోర్టు పరిధిలో ఉన్న అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ఎలా మాట్లాడుతారని ప్రతిపక్ష బీఆర్ఎస్, ఎంఐఎం సభలో ఆందోళనకు దిగాయి. స్పీకర్ పోడియం ఎదుట బీఆర్ఎస్, ఎంఐఎం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. కోర్టు పరిధిలో ఉన్న ఎమ్మెల్యేల ఫిరాయింపు అంశంపై సీఎం సభలో ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. వెంటనే కలగజేసుకున్న మంత్రి శ్రీధర్ బాబు ప్రతిపక్షాల నిరసనలను తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి కోర్టు తీర్పు గురించి మాట్లాడలేదని.. కేవలం ఫిరాయింపుల విషయంలో గతంలో మాదిరిగానే వ్యవహరిస్తామని అన్నారని వివరణ ఇచ్చారు. సీఎం మాట్లాడిన దాంట్లో తప్పేమి లేదని.. ఉప ఎన్నికలు వస్తాయని బయట బీఆర్ఎస్ నాయకులు చేస్తోన్న బెదిరింపుల గురించి మాత్రమే మాట్లారని శ్రీధర్ బాబు స్పష్టత ఇచ్చారు.


**క్లిక్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై. లిమిటెడ్ (Clix)**
రిజిష్టర్డ్ కార్యాలయం: W2/14, మొదటి అంతస్తు, వెస్ట్ పటేల్ నగర్, ఢిల్లీ, 110008

**స్వాధీనం నోటీసు (అనుబంధం IV) రూల్ 8(1)**

అయితే క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై. లి.(Clix) యొక్క అధీకృత అధికారిగా, కంపెనీల చట్టం, 1956 కింద సక్రమంగా స్థాపించబడి నమోదు చేయబడిన నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ, W2/14, మొదటి అంతస్తు, వెస్ట్ పటేల్ నగర్, ఢిల్లీ, 110008 వద్ద రిజిష్టర్డ్ కార్యాలయాన్ని కలిగి ఉన్నారు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 OF 2002) (ఇకపై "చట్టం"గా సూచిస్తారు) నిబంధనల ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002లోని నియమం 3తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కింది రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీత/హామీదారుడు పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన రూల్ 8 ప్రకారం క్రింద పేర్కొన్న తేదీతో అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు "క్లిక్స్" మరియు దానిపై వడ్డీ ఇతర ఛార్జీలకు లోబడి ఉంటాయి. సెక్యూర్డ్ ఆస్తిని రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత శ్రద్ధ వహించాలని కోరుతున్నాము.

**రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు & చిరునామా:** 1. **M/S Mkm ఎలక్ట్రానిక్స్ దాని ప్రొప్రైటర్ మంజుషా మద్దు ద్వారా 2. మంజుషా మద్దు W/o మహమ్మద్ ఇనాయత్ అలీ., 3. E మాధవరావు** S/ **మహమ్మద్ ఇనాయత్ అలీ.** అందరూ - ప్లాట్ నెం. 16, సర్వే నెం. 127లో భాగం, బ్లాక్ నెం. 4, కమర్షియల్ టాక్స్ కాలనీ, న్యూ నాగోల్ కాలనీ, L.B. నగర్, సర్కిల్, ఉప్పల్ మండల్ - 500035. **ఇంకా** :- 1-1-48/24/1/5 శృంజెన్ కాలనీ మోహన్ నగర్ కొత్తపేట్ సరూర్‌నగర్, సరూర్‌నగర్, కె.వి. రంగారెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ - 500035. **Sr. No. 2 & 3 కూడా** - ఫ్లాట్ నెం. 312, మూడవ అంతస్తు వినయ్ సిటీ అపార్ట్‌మెంట్ ఆనంద్ నగర్ బండ్లగూడ నాగోల్ హైదరాబాద్ - 500068.

**డిమాండ్ నోటీసు తేదీ:** 23-జూన్-2024 **స్వాధీనం చేసుకున్న తేదీ:** 25.03.2025
**డిమాండ్ నోటీసు మొత్తం:** 12-జూన్-2024 నాటికి రూ. 80,27,388.74/-

**ఆస్తి వివరాలు: ప్రాపర్టీ నం.1** - మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా, L.B. నగర్ సర్కిల్, ఉప్పల్ మండలం, బ్లాక్ నెం. 4, కమర్షియల్ టాక్స్ కాలనీ, (న్యూ నాగోల్ కాలనీ), నాగోల్, G.H.M.C. కింద, సర్వే నెం. 127, ప్లాట్ నెం. 16 భాగం యొక్క 75.5 చదరపు గజాలు లేదా 63.11 చదరపు మీటర్ల విస్తీర్ణంలో మొత్తం భాగం మరియు సరిహద్దు: ఉత్తరం: ప్లాట్ నెం. 16 పార్ట్, దక్షిణం: ప్లాట్ నెం. 16 పార్ట్, తూర్పు: ఎ. రాఘవ రెడ్డి & మల్లా రెడ్డికి చెందిన భూమి, పశ్చిమం: 30' వెడల్పు గల రోడ్డు. **ప్రాపర్టీ నం. 2** - మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా, L.B. నగర్ సర్కిల్, ఉప్పల్ మండలం, బ్లాక్ నెం. 4, కమర్షియల్ టాక్స్ కాలనీ, (న్యూ నాగోల్ కాలనీ), నాగోల్, G.H.M.C. కింద, సర్వే నెం. 127, ప్లాట్ నెం. 16 భాగం యొక్క 86.5 చదరపు గజాలు లేదా 72.31 చదరపు మీటర్ల విస్తీర్ణంలో మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 16 పార్ట్, దక్షిణం: పొరుగువారి భూమి & రోడ్డు, తూర్పు: ఎ. రాఘవ రెడ్డి & మల్లా రెడ్డికి చెందిన భూమి, పశ్చిమం: 30' వెడల్పు రోడ్డు.

**ప్రదేశం: మల్కాజిగిరి, తేదీ: 22.03.2025** **అధీకృత అధికారి, క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై. లిమిటెడ్**



**క్లిక్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై. లిమిటెడ్ (Clix)**
రిజిష్టర్డ్ కార్యాలయం: W2/14, మొదటి అంతస్తు, వెస్ట్ పటేల్ నగర్, ఢిల్లీ, 110008

**స్వాధీనం నోటీసు (అనుబంధం IV) రూల్ 8(1)**

అయితే క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై. లి.(Clix) యొక్క అధీకృత అధికారిగా, కంపెనీల చట్టం, 1956 కింద సక్రమంగా స్థాపించబడి నమోదు చేయబడిన నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ, W2/14, మొదటి అంతస్తు, వెస్ట్ పటేల్ నగర్, ఢిల్లీ, 110008 వద్ద రిజిష్టర్డ్ కార్యాలయాన్ని కలిగి ఉన్నారు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 OF 2002) (ఇకపై "చట్టం"గా సూచిస్తారు) నిబంధనల ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002లోని నియమం 3తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కింది రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీత/హామీదారుడు పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన రూల్ 8 ప్రకారం క్రింద పేర్కొన్న తేదీతో అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు "క్లిక్స్" మరియు దానిపై వడ్డీ ఇతర ఛార్జీలకు లోబడి ఉంటాయి. సెక్యూర్డ్ ఆస్తిని రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై రుణగ్రహీత శ్రద్ధ వహించాలని కోరుతున్నాము.

**రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు & చిరునామా: 1. శ్రీ వాణి ఎడ్యుకేషనల్ సొసైటీ,** ఇండో అమెరికన్ హై స్కూల్ ఇంటి నం.. 16-2-281/1/B, LB నగర్, జనగామ శివార్ గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా, తెలంగాణ 505209., **2. పేరం శ్రీకాంత్, 3. పేరం రేణుకా దేవి, 4. పేరం హేమలత,** అందరి నివాసం ఇంటి నం. 21-4-35, శాంతి నగర్, ఫెర్టిలైజర్ సిటీ, గోదావరిఖని ప్రజా పాఠశాల దగ్గర, రామగుండం, తెలంగాణ 505210.

**డిమాండ్ నోటీసు తేదీ:** 23.12.2024 **స్వాధీనం చేసుకున్న తేదీ:** 22.03.2025
**డిమాండ్ నోటీసు మొత్తం:** 23.12.2024 నాటికి రూ. 2,15,87,677.86

**ఆస్తి వివరాలు:** 1. జనగాన్ గ్రామం మునిసిపాలిటీ రామగుండం మండలం జిల్లా కరీంనగర్ జిల్లా గోదావరిఖనిలోని మార్కండేయ కాలనీలోని ఇంటీరియర్ సెగ్మెంట్ 3 వద్ద ఉన్న ఇంటి నంబర్ 21-2-82/8 పక్కన ఉన్న సైట్ నంబర్ 670లో ఆ 702.77 చదరపు గజాల మొత్తం భాగం మరియు సరిహద్దులు: తూర్పు: 20 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఇంటి నంబర్ 21 2-82/8, ఉత్తరం: పేరం రేణుకా దేవి ప్లాట్, దక్షిణం: 20 అడుగుల వెడల్పు గల రోడ్డు. 2. జనగాం గ్రామం మరియు మునిసిపాలిటీ రామగుండం మండలం కరీంనగర్ జిల్లాకు చెందిన మార్కండేయ కాలనీ ఇంటీరియర్ సెగ్మెంట్ 3 వద్ద ఉన్న సర్వే నంబర్ 670/Bలో 121 చదరపు గజాలు ఉన్న భూమి అంతా మరియు సరిహద్దులు: తూర్పు: H.No. 21 2-82/1 దగ్గర 20 అడుగుల వెడల్పు రోడ్డు , పడమర: పేరం రేణుకా దేవి భూమి, ఉత్తరం: పేరం శ్రీకాంత్ భూమి, దక్షిణం: పేరం రేణుకా భూమి. **3.** జనగాం గ్రామం మరియు మునిసిపాలిటీ రామగుండం మండలం కరీంనగర్ జిల్లాకు చెందిన మార్కండేయ కాలనీ ఇంటీరియర్ సెగ్మెంట్ 3 వద్ద సర్వే నెం. 670/Bలో 1452 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమి అంతా మరియు సరిహద్దులు: తూర్పు: ఇంటి నెం. 21-2-82/1 దగ్గర 20 అడుగుల వెడల్పు గల రోడ్డు, పశ్చిమం: పేరం రేణుకా దేవి భూమి మరియు కె. భాగ్య లక్ష్మి ఇల్లు, ఉత్తరం: 20 అడుగుల వెడల్పు గల రోడ్డు మరియు కోలేటి భాగ్య లక్ష్మి ఇల్లు, దక్షిణం: పేరం రేణుకా దేవి భూమి.

**ప్రదేశం: కరీంనగర్, తేదీ: 22.03.2025** **అధీకృత అధికారి, క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై. లిమిటెడ్**



MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, యూనిట్ 301-315, 3వ అంతస్తు, ఎ వింగ్, "కనకియా వాల్ స్ట్రీట్", అంధేరి-కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబయి-400093.
సంప్రదించు నెం. 022-68194000/022-66211000. బ్రాంచ్: వరంగల్

**అమ్మకం సహిత వేలం ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద క్ర.సం. 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు మేము ఈ అమ్మకపు నోటీసును జారీ చేస్తున్నాము, ఈ తేది నుండి 30 రోజులలోపు క్రింద పేర్కొనబడినట్లుగా వారి రుణ బాధ్యతను క్లియర్ చేయమని సలహా ఇస్తున్నాము, విఫలమైనచో బకాయిలను వసూలు చేసుకొనుటకు దిగువ తెలిపిన తేదీన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని రూల్ 8లోని సబ్ రూల్ 6లోని సెక్షన్ 13(4) యొక్క నిబంధనల ప్రకారం ఈ క్రింద తెలుపబడిన సెక్యూర్డ్ ఆస్తిని బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. క్ర.సం 1లో పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు సదరు చట్టము క్రింద వేలం నోటీసుగా కూడా ఇది పరిగణించబడుతుంది.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/ల & హామీదారు/ల పేరు | స్థిరాస్తి వివరణ | స్వాధీనతా తేది | రావలసిన బకాయి మొత్తం రూ. లలో | రిజర్వు ధర మరియు బయానా మొత్తం రూ. లలో | ఆస్తి తనిఖీ తేది | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | NLAP007 2001680 | తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు & తమ్మిశెట్టి గీత & తమ్మిశెట్టి అన్వేష్ | తెలంగాణ, పిన్: 506144, బిఓ వరంగల్, పి.ఓ. చిన్నపెండ్యాల్, వరంగల్ జిల్లా, ప్రభుత్వ హైస్కూల్ దగ్గర, వర్ధన్నపేట మం॥, చెన్నారం గ్రా॥, ఇం.నెం. 1-19 గా గల ఆస్తి యావత్తు. | 25.02.2025 | రూ. 10,05,277/- | రూ. 15,17,396/- & రూ. 3,79,349/- | 03.04.2025 | 30.04. 2025 మ. 03.00 గం॥ల వరకు |

**వేలం ప్రదేశం:** మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్. భవనము నెం. 1-8-525/ఎ, సాయి ఆర్కేడ్ బిల్డింగ్, 1వ అంతస్తు, బస్టాండ్ రోడ్, హనుమకొండ, వరంగల్ పిన్: 506001.
**నియమ నిబంధనలు: (1)** వేలంలో పాల్గొనేందుకు, ఆసక్తి గల బిడ్డర్లు "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిడి ద్వారా బయానా నగదును డిపాజిట్ చేయాలి. **(2)** విజయవంతమైన బిడ్డర్ డిపాజిట్ చేసిన బయానాను మినహాయించి అతని/ఆమె పేరున నిర్ణయించబడిన అమ్మకము పై వెంటనే బిడ్ మొత్తంలో 25% చెల్లించాలి, మిగిలిన అమ్మకంపు ధరను అమ్మకం తెలియజేసిన తేది నుండి 15 రోజులలోపు చెల్లించాలి. **(3)** విజయవంతమైన బిడ్డరు చెల్లింపులను అమలు చేయడంలో విఫలమైనట్లయితే లేదా ఏదైనా పద్ధతిలో అమ్మకపు నిబంధనలకు కట్టుబడి ఉండటంలో విఫలమైతే, ఇంతకముందు డిపాజిట్ చేసిన మొత్తం జప్తు చేయబడుతుంది మరియు అతను/ఆమె సదరు జప్తు చేసిన మొత్తంపై ఎటువంటి క్లెయిమును కలిగి ఉండరు. **(4)** ఏదైనా కారణం చేత, బహిరంగ వేలం రోజున, రిజర్వు ధర కార్యరూపం దాల్చకపోతే, అప్పుడు ఆ తర్వాత అనుకూలమైన తేదీన సంబంధిత ఆస్తితో లావాదేవీ చేయుటకు రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, హామీదారు/లు మరియు సాధారణ ప్రజలకు ఎటువంటి తదుపరి నోటీసు ఇవ్వకుండా టెండర్/ప్రైవేట్ ఒప్పందాన్ని పిలిచే హక్కు అధీకృత అధికారికి ఉంటుంది. **(5)** అమ్మకం "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన ఉంటుంది, ఆసక్తి గల వ్యక్తులు ఆస్తిని ప్రభావితం చేసే ఆస్తి యొక్క టైటిల్ మరియు ప్రభుత్వం/ సెమీ ప్రభుత్వం నుండి క్లెయిమ్‌లు/బకాయిల ఏవైనా ఉంటే వాటి గురించి వారి స్వంత స్వతంత్ర విచారణలు జరుపుకోవాలి. ఈ ఆస్తులపై చెల్లించాల్సిన మరియు బకాయి ఉన్న ఏవైనా చట్టబద్ధమైన లేదా ఇతర బకాయిలను కొనుగోలుదారులు/బిడ్డర్లు మాత్రమే భరించాలి. ఆస్తిని బదిలీ చేయడానికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ రుసుము మొదలైన వాటితో కలుపుకొని అన్ని రకాల ఖర్చులు కొనుగోలుదారు మాత్రమే భరించాలి మరియు కంపెనీ ఏ విధంగానూ బాధ్యత వహించదు. **(6)** అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు ఎటువంటి నోటీసు లేకుండా ఈ ప్రకటన/అమ్మకం యొక్క ఏవైన నిబంధనలు మరియు షరతులను జోడించడం లేదా తొలగించడం వంటి వాటికి ఎలాంటి కారణం లేకుండా అన్ని లేదా ఏవైనా బిడ్‌లను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా వేలాన్ని వాయిదా వేయడానికి/రద్దు చేయడానికి హక్కును కలిగి ఉన్నారు. **(7)** బయానా మొత్తాన్ని చెల్లించడానికి ఆసక్తి గల బిడ్డరు వేలం తేది కంటే ముందుగా కార్యాలయ వేళలల్లో కంపెనీచే నిర్వహించబడిన ఆస్తి పత్రాల కాపీలను ధృవీకరించుకొనవచ్చును. **(8)** ఇది పైన తెలిపిన ఆస్తిని విక్రయించే ఆఫర్ కాదని గమనించగలరు. కానీ వేలం/బిడ్డింగ్‌లో పాల్గొనడం ద్వారా కొనుగోలు చేయడానికి ఆఫర్ చేయడానికి సాధారణ ప్రజలకు ఆహ్వానం మాత్రమే.

**తేది: 27/03/2025, ప్రదేశం: వరంగల్** **సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున**



MANAPPURAM HOME FINANCE LTD.

**మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**
ఇంతకుముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923K12010PLC039179
రిజిస్టర్డ్ ఆఫీస్: IV/470ఎ (పాతది) డబ్ల్యు/638ఎ (కొత్తది), మణప్పురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ-680567.
కార్పొరేట్ ఆఫీస్: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, 3వ అంతస్తు, యూనిట్ నెం. 301-315, ఎ వింగ్, "కనకియా వాల్ స్ట్రీట్", అంధేరి-కుర్లా రోడ్డు, అంధేరి ఈస్ట్, ముంబయి-400093, మహారాష్ట్ర. ఫోన్ నెం. 022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ *(యాక్ట్), 2002 (2002 యొక్క 54) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("ఎంఎహెచ్ఓఎఫ్ఐఎన్")** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకందారు జారీ **చేసిన డిమాండ్ నోటీసు** ప్రకారము రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరియున్నారు. సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు *(యాక్ట్)లోని రూల్ 9తో చదవబడు సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని **లాంఛనముగా** స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరపరాదనియు ఒక వేళ జరిపినట్లయితే వాటి సంబంధిత ఆస్తుల కొరకు దిగువ తెలిపిన విధంగా **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి ఛార్జ్‌కి లోబడి ఉంటాయి.

| క్ర.సం. | రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు/రుణ ఖాతా నెంబర్/బ్రాంచ్ | ఆసక్తి వ్యక్తీకరించిన తనఖాపెట్టబడిన స్థిరాస్తి వివరణ | డిమాండ్ పంపిన నోటీసు తేది & రావలసిన బకాయి మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| 1 | బొల్లం నవీన్ బొల్లం రేఖ బొల్లం ప్రవీన్ /NLAP0111006065/ తిరుమల టాలిస్ క్రాస్ రోడ్ | తెలంగాణ-పిన్: 502108, సిద్దిపేట జిల్లా, హబ్సిపూర్ పి.ఓ. దుబ్బాక, దుబ్బాక మం॥, హబ్సిపూర్ గ్రా॥ & గ్రామ పంచాయతీ వద్ద 211.03 చ॥గ॥ల విస్తీర్ణము కలిగి ఖాళీ ప్రదేశం మరియు ఏ.సి.సి. రూఫ్ ఇంటి ప్లింత్ ఏరియా 250.00 చ॥అ॥లు గల ఇం.నెం. 2-8 (అసెస్‌మెంట్ నెం. 161) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గున్నాల భీరయ్య ఇల్లు, పడమర: గున్నాల భీరయ్య ఇల్లు, దక్షిణం: అబ్దుల్ సత్తార్ ఖాళీ ప్రదేశం, ఉత్తరం: రోడ్డు. | 25.12.2024 & రూ. 3,75,345/- | 22-03-2025 |
| 2 | బెజుగం శ్రీనివాస్ బెగగం రామ తుంకి నరేష్ /NLAP0111014893/ తిరుమల టాలిస్ క్రాస్ రోడ్ | తెలంగాణ-పిన్: 505402, కరీంనగర్, రుద్రారం పి.ఓ., రాజన్న సిరిసిల్లా జిల్లా, వేములవాడ మం॥, శంకర్‌పల్లి రెవెన్యూ గ్రా॥, రుద్రారం ఆర్ & ఆర్ కాలనీ గ్రా॥ & గ్రా॥ పంచాయతీ వద్ద సర్వే నెం. 398లో మొత్తం ఏరియా 121.00 చ॥గ॥లు లేదా (101.17) చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 796 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: ఖాళీ ప్లాట్ నెం. 790, దక్షిణం: బెజుగం శేఖర్ యొక్క ఖాళీ ప్లాట్ నెం. 796 భాగము, ఉత్తరం: రోడ్డు. | 30.12.2024 & రూ. 2,96,861/- | 22-03-2025 |
| 3 | వెగోలం ప్రవంతి వెగోలం శ్రీనివాస్ /MHL01090015054/ కరీంనగర్ | తెలంగాణ-పిన్: 505185, కరీంనగర్, సుల్తానబాద్ పి.ఓ., పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ మం॥, పూసల లొకాలిటీ వద్ద మొత్తం ఏరియా 84.79 చ॥గ॥లు దానికి సమానమైన 70.89 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన మున్సిపల్ ఇంటి.నెం. 3-81 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: వల్స భాస్కర్ యొక్క గృహము ఇం.నెం. 3-71/1, దక్షిణం: కలవేణి కనకయ్య గృహము ఇం.నెం. 3-80, ఉత్తరం: వెగొలం రాజమల్లు గృహము ఇం.నెం. 3-82. | 21.12.2024 & రూ. 4,84,394/- | 22-03-2025 |

**తేది: 27 మార్చి 2025**
ప్రదేశం: తెలంగాణ

సం/-
అధీకృత అధికారి,
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్



Bank of India
Relationship beyond banking

**సుల్తాన్ బజార్ బ్రాంచ్,**
చిరునామా: నెం. 4-3-161, గ్రౌండ్ ఫ్లోర్,
హనుమాన్ టెక్డి, సుల్తాన్ బజార్, హైదరాబాద్-500001.

**అనుబంధము-4 (రూల్ 8(1)ని చూడుము)**
**స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా, సుల్తాన్ బజార్ బ్రాంచ్, తెలంగాణ జోన్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 02.01.2024** ప్రకారము రుణగ్రహీత **శ్రీమతి శ్రీదేవి దోమకొండ భర్త రమేష్ కుమార్,** నివాసం: డి.నెం. 8-4-16/6, పవనపురి కాలనీ, ఖర్మన్‌ఘాట్, మెఘా ఫంక్షన్ హాల్ ప్రక్కన, సరూర్‌నగర్, రంగారెడ్డి, తెలంగాణ-500079 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 1,19,88,927.29** + గృహ రుణ ఖాతాలోని నెలవారీ మిగిలిన మొత్తాలపై వడ్డీ వార్షిక ఒప్పంద రేటు వంతున 30.11.2023 అలాగే నెలవారీ మిగిలిన మొత్తాలపై రూ. 3,26,235.80 + వడ్డీ వార్షిక ఒప్పంద రేటు వంతున 30.11.2023 నాటికి వ్యక్తిగత రుణంలో అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.
రుణగ్రహీతలు రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు చట్టములోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13(4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 26 మార్చి, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసినే బకాయి మొత్తము **రూ. 1,19,88,927.29** + గృహ రుణ ఖాతాలోని నెలవారీ మిగిలిన మొత్తాలపై వడ్డీ వార్షిక ఒప్పంద రేటు వంతున 30.11.2023 అలాగే నెలవారీ మిగిలిన మొత్తాలపై రూ. 3,26,235.80 + వడ్డీ వార్షిక ఒప్పంద రేటు వంతున 30.11.2023 నాటికి వ్యక్తిగత రుణంలో అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి యొక్క పూర్తి వివరణ:**
శ్రీమతి దోమకొండ పేరును ఉండి తెలంగాణ రాష్ట్రం, ఎల్‌బి నగర్ సర్కిల్ పరిధిలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మం॥, కర్మన్‌ఘాట్ గ్రా॥, సాయిరాం నగర్ వద్ద బ్లాక్ నెం. 4, వార్డు నెం. 8లోని సర్వే నెం. 144 నుండి 153 మరియు 156 నుండి 159లలో 253.33 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 211.81 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 82లో మొత్తం 5791.5 చ॥అ॥ల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా (గ్రౌండ్ ఫ్లోర్ 891చ॥అ॥లు, మొదటి అంతస్తు 1633.5 చ॥అ॥లు, రెండవ అంతస్తు 1633.5 చ॥అ॥లు మరియు మూడవ అంతస్తు 1633.5 చ॥అ॥లు) కలిగిన గ్రౌండ్, మొదటి, రెండవ & మూడవ అంతస్తులతో నిర్మించబడిన నివాస ఇం.నెం. 8-4-17/82 యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 76, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 81, పడమర: ప్లాట్ నెం. 83.

**తేది: 26.03.2025,**
**ప్రదేశం: హైదరాబాద్,**
**సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా**



Bank of India
Relationship beyond banking

**హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్,**
పోస్ట్ బాక్స్ నెం. 134, 5-8-659, నాంపల్లి రోడ్,
హైదరాబాద్-500001. ఫోన్: 040-23202041/2320 4225/2320 3478, ఫ్యాక్స్: 23203225
ఇ-మెయిల్: HYDmain.Telangana@bankofindia.co.in

**స్వాధీనతా నోటీసు**
**(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 02.12.2024** ప్రకారము రుణగ్రహీతలు **మిస్ మధాది సరిత రెడ్డి,** నివాస ఫ్లాట్ నెం. 102, మొదటి అంతస్తు, విజన్స్ మధుబన్, ప్లాట్ నెం. 9, ఇం.నెం. 1-89/ఎ/9, సర్వే నెం. 28,29 & 30 మాధాపూర్ గ్రా॥, శేరిలింగపల్లి మం॥, రంగారెడ్డి, తెలంగాణ-500081 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 1,46,09,220.79 (రూపాయలు ఒక కోటి నలభై ఆరు లక్షల తొమ్మిది వేల రెండు వందల ఇరవై మరియు పైసలు డెబ్బై తొమ్మిది మాత్రమే)** + 01.12.2024 నుండి వసూలు చేయని వడ్డీ సంవత్సరానికి 9% + 2.00% జరిమానా వడ్డీ నెలవారీ వర్తింపుతో ఖర్చులు మొదలైన వాటితో కలిపి + ఛార్జీలు సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.
మిస్ మధాది సరిత రెడ్డి, నివాస ఫ్లాట్ నెం. 102, మొదటి అంతస్తు, విజన్ మధుబన్, ప్లాట్ నెం. 9, ఇం.నెం. 1-89/ఎ/9, సర్వే నెం. 28,29 & 30, మాధాపూర్ గ్రా॥, శేరిలింగంపల్లి మం॥, రంగారెడ్డి, తెలంగాణ-500081 వారు రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 21 మార్చి, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
మిస్ మధాది సరిత రెడ్డి, నివాస ఫ్లాట్ నెం. 102, మొదటి అంతస్తు, విజన్ మధుబన్, ప్లాట్ నెం. 9, ఇం.నెం. 1-89/ఎ/9, సర్వే నెం. 28,29 & 30, మాధాపూర్ గ్రా॥, శేరిలింగంపల్లి మం॥, రంగారెడ్డి, తెలంగాణ-500081 ను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 1,46,09,220.79 (రూపాయలు ఒక కోటి నలభై ఆరు లక్షల తొమ్మిది వేల రెండు వందల ఇరవై మరియు పైసలు డెబ్బై తొమ్మిది మాత్రమే)** + 01.12.2024 నుండి వసూలు చేయని వడ్డీ సంవత్సరానికి 9% + 2.00% జరిమానా వడ్డీ నెలవారీ వర్తింపుతో ఖర్చులు మొదలైన వాటితో కలిపి + ఛార్జీల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి యొక్క పూర్తి వివరణ:**
**షెడ్యూల్ -ఎ ఆస్తి**
రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥ మరియు మున్సిపాలిటీ, మధాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 28, 29 మరియు 30లలో 800 చ॥గ॥లు లేదా 668.80 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 9 గల ఇం.నెం. 1-89/ఎ/9 యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: 33 అడుగుల రోడ్డు, దక్షిణం: పొరుగువారు, తూర్పు: పొరుగువారు, పడమర: ప్లాట్ నెం. 10.
**షెడ్యూల్ -ఎ ఆస్తి**
రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మం॥ మరియు మున్సిపాలిటీ, మధాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 28, 29 మరియు 30లలో 800 చ॥గ॥లలో 81 చ॥గ॥ల భూమిఅవిభాజ్యవాటా గల ప్లాట్ నెం. 9లో "విజన్ మధుబన్" అను పేరుగల అపార్ట్‌మెంట్ నందు 2085 చ॥అ॥ల సూపర్ బిల్టప్ ఏరియా (ప్లింత్ ఏరియా, కామన్ ఏరియాలు, కారిడార్స్, బాల్కనీలు, స్టెయిర్‌కేస్ మొ॥గు॥ కలుపుకొని) మరియు ఒకదాని తరువాత ఒకటి రెండు కార్ పార్కింగ్ నెంలు. 14 & 15లలోని స్టిల్ట్ ఫ్లోర్‌తో నిర్మించబడిన మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. 102లో గల ఇం.నెం. 1-89/ఎ/9 యావదాస్తి. **సరిహద్దులు:** ఉత్తరం: కారిడార్ మరియు స్టెయిర్‌కేస్, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం.

**ప్రదేశం: హైదరాబాద్,**
**తేది: 21.03.2025,**
**సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా**



Bank of India
Relationship beyond banking

**హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్,**
పోస్ట్ బాక్స్ నెం. 134, 5-8-659, నాంపల్లి రోడ్,
హైదరాబాద్-500001. ఫోన్: 040-23202041/2320 4225/2320 3478, ఫ్యాక్స్: 23203225
ఇ-మెయిల్: HYDmain.Telangana@bankofindia.co.in

**స్వాధీనతా నోటీసు**
**(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 16.12.2024** ప్రకారము రుణగ్రహీత **శ్రీ లక్ష్మణ్ శేరిపల్లి,** ప్లాట్ నెం. 149/పి, శ్రీనివాస నగర్, చింతల్, హెచ్ఎంటి టౌన్‌షిప్, కుత్బుల్లాపూర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500054 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 46,40,617.00 (రూపాయలు నలభై ఆరు లక్షల నలభై వేల ఆరు వందల పదిహేడు మాత్రమే)** ప్లస్ అదనంగా సంవత్సరానికి 9.00% వడ్డీ, నెలవారీ విశ్రాంతి మరియు 31.05.2024 నుండి 2% జరిమానా వడ్డీ మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు, బ్యాంకు చేసిన ఖర్చులు మొదలైనవి ఛార్జీలతో కలిపి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.
శ్రీ లక్ష్మణ్ శేరిపల్లి, ప్లాట్ నెం. 149/పి, శ్రీనివాస్ నగర్, చింతల్, హెచ్ఎంటి టౌన్‌షిప్, కుత్బుల్లాపూర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500054 వారు రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 24 మార్చి, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
శ్రీ లక్ష్మణ్ శేరిపల్లి, ప్లాట్ నెం. 149/పి, శ్రీనివాస్ నగర్, చింతల్, హెచ్ఎంటి టౌన్‌షిప్, కుత్బుల్లాపూర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500054లను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 46,40,617.00 (రూపాయలు నలభై ఆరు లక్షల నలభై వేల ఆరు వందల పదిహేడు మాత్రమే)** ప్లస్ అదనంగా సంవత్సరానికి 9.00% వడ్డీ, నెలవారీ విశ్రాంతి మరియు 31.05.2024 నుండి 2% జరిమానా వడ్డీ మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు, బ్యాంకు చేసిన ఖర్చులు మొదలైనవి ఛార్జీలతో కలుపుకొని.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)ని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

**స్థిరాస్తి యొక్క పూర్తి వివరణ:**
తెలంగాణ రాష్ట్రం, జిల్లా & రిజిస్ట్రేషన్ జిల్లా మేడ్చల్ మల్కాజ్‌గిరి, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా & మం॥ కుత్బుల్లాపూర్, జిహెచ్‌ఎంసి సర్కిల్ క్రింద, కుత్బుల్లాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 93,94,96,99,102,107 & 109 (బ్లాక్ నెం. 49 క్రింద కవర్‌చేయబడినది)లోని ప్లాట్ నెం. 470లో 400 చ॥గ॥లలో 40 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన "పద్మ ప్రైడ్ అపార్ట్‌మెంట్" నందు సూపర్ బిల్టప్ ఏరియా 1175.0 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్ స్థలములోని స్టిల్ట్ ఫ్లోర్‌తో కలుపుకొని) గల 2వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 201 యావదాస్తి. **సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం. **ప్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం. 469, దక్షిణం: ప్లాట్ నెం. 471, తూర్పు: ప్లాట్ నెం. 482, పడమర: 30' వెడల్పు రోడ్డు.

**ప్రదేశం: హైదరాబాద్,**
**తేది: 24.03.2025,**
**సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా**

## గంప చిట్టి వేలం పాట

ములుగు ప్రతినిధి మార్చి 26(సాక్ష్యం న్యూస్)
ములుగు జిల్లా ఏటూరునాగారం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు శుక్ర వారం ఉదయం 11 గంటలకు గంపచిట్టి, (తైబజారు )కామేళా వేలం పాట బహిరంగంగా నిర్వహించనున్నట్లు ఏటూరు నాగారం గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేలం పాటలో పాల్గొనువారు గంపచిట్టి (తైబజారు )కి డిపాజిట్ 25,000/- రూపాయలు కామేలాకు 10,000/- రూపాయలు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనవలసిందిగా కోరారు.

## డాక్టర్ సాయిమోహన్ ను అభినందించిన పిరినాకి ...

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 26,( సాక్ష్యం న్యూస్ )
ఏజెన్సీ ప్రాంతం లోపు ప్రభుత్వ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ మార్తి సాయిమోహన్ యాదవ్(ఎండి జనరల్ మెడిసిన్)ను కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ సన్మానించి



అభినందనలుతెలిపారు . బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆస్పత్రిలో ప్రభుత్వ వైద్యులు గా నియమితులై వైద్య సేవలను ప్రారంభించిన మణుగూరు ఆంధ్రప్రభ దినపత్రిక రిపోర్టర్ మార్తి శ్రీనివాస్ యాదవ్ కుమారుడు యువ డాక్టర్ మార్తి .సాయిమోహన్ యాదవ్ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ అధ్యక్షులు శివ సైదులు, నీలకంఠేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు, మండల నాయకులు గాండ్ల సురేష్,బల్లెం సురేష్, బర్ల శ్వేతన్,బోజ్జా త్రిమూర్తులు,పల్లపు నాగేశ్వరావు,ఎండి యాకూబ్ ఆలీ, తుపూడి శ్రీనివాస్, సురేందర్ రెడ్డి,శ్రీరాముల పెదులు, తదితరులు, పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 26,( సాక్ష్యం న్యూస్ ):
అక్రమ ఇసుక రవాణా కు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కరక గూడెం ఎస్సై రాజేందర్ హెచ్చరించారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని పెద్దవాగు నుంచి రాత్రి సమయంలో పదుల సంఖ్యలో ఇసుకను అక్రమంగా ట్రాక్టర్లతో తరలించడం జరుగుతుందన్నారు. , పెద్దవాగు అక్రమ ఇసుక




తోలకాలను అరికట్టేందుకు జేసీబీతో ట్రంచ్ తరలించారు. ఎవరైనా అక్రమ ఇసుక తోలకాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఈఓ పై చర్యలు తీసుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 26 ,(సాక్ష్యం న్యూస్ )
భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో పై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాల్ని తుంగలో తొక్కి విస్తారంగా బిల్డింగులు కడుతున్న వాటిపై చర్యలు తీసుకోకుండా వ్యవహరించిన ఈవో పై చర్యలు తీసుకోవాలన్నారు.గత కొంతకాలం నుండి భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఆఫ్టర్ బిల్డింగులు నిర్మాణాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులని కలిసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ చర్యలు శూన్యం



అన్నారు. గ్రామపంచాయతీ ఈవో కు అనేక సందర్భాల్లో దరఖాస్తులు చేసిన పై అధికారులు వచ్చినప్పుడు మొరపెట్టుకున్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దాని ఫలితంగా భద్రాచలం పట్టణంలో బిల్లింగ్ కుప్పకూలి ఏడుగురు మృతికి కారుకులైన గ్రామపంచాయతీ ఈఓపై సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## కంగ్టి మండల కేంద్రంలో వెంచర్ల పేర్లతో మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నారాయణఖేడ్ మార్చ్ 26( సాక్ష్యం న్యూస్ )
కంగ్టి మండల కేంద్రంలో గుంటల లెక్క రిజిస్ట్రేషన్ రియల్ ఎస్టేట్ కొనసాగుతుంది గతంలో కొంతమంది రియల్ ఎస్టేట్ వాళ్ళు కొన్ని ఎకరాల భూములు తీసుకొని పర్మిషన్ లేకుండా వెంచర్లు చేస్తూ ప్లాట్ల లాగా అమ్మకుండా గుంటల లెక్క అమ్ముతున్న పరిస్థితి ఉందన్నారు దీంతో ప్రభుత్వానికి



ఆదాయం గండి పడుతుందని స్థానికంగా మండల అధికారులు ఉన్నప్పటికీ పర్యవేక్షణ కరువైంది కాబట్టే ఇలాంటి అక్రమ వెంచర్లు వెలబడుతున్నాయని దీంతో గుంటల మాదిరిగా రిజిస్ట్రేషన్లు చేసుకొని కొనుగోలుదారులు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఇలాంటి వెంచర్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. సిపిఎం పార్టీ నాయకులు మైపాల్ సంతోష్ గణపతి కోటరి నర్సింలు ఉన్నారు

## కాంట్రాక్టు కార్మికుల అవకతవకలు సరిచేయాలి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 26 ,(సాక్ష్యం న్యూస్):
13వ వేతన ఒప్పందములో కాంట్రాక్టు కార్మికుల మినిట్స్ ఆఫ్ ది కన్సాలిడేషన్ ప్రొసీడింగ్స్ క్లాజు నెం.4 స్కిల్ అప్ గ్రేడేషన్ ప్రకారం ఐటీసీ మిల్లులో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు స్కిల్డ్ మ్యాట్రిక్స్ అమలు చేయాలని ఐఎన్టియుసి మిత్ర పక్షాల నాయకులు హెచ్ ఆర్ మేనేజర్ శ్యామ్ కిరణ్ కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సకాలంలో ఎల్ టి ఏ పూర్తి అయినప్పటికి థర్డ్ పార్టీ సర్వే పేరుతో 2 1/2 సం వత్సరాలు కాలయాపన చేసి దీనిని అక్టోబర్ 2024 నుండి అమలు చేస్తున్నామని కాంట్రాక్టు.ఎల్ కార్మికులకు తెలియజేయడం జరిగిందన్నారు. దీని వల్ల సుమారు రూ .4 కోట్ల రూపాయలు కాంట్రాక్టు కార్మికులు నష్టపోయారని వివరించారు. థర్డ్ పార్టీ సర్వే పేరుతో యాజమాన్యం , గుర్తింపు సంఘం కుమ్మక్కై తీసుకున్న నిర్ణయం వల్ల కాంట్రాక్టు కార్మికులలో తీవ్రమైన వ్యతిరేకత నెలకొని ఉందని తెలియజేశారు. గతంలో వలే అంశాల ప్రకారం స్కిల్డ్ మ్యాట్రిక్స్ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. థర్డ్ పార్టీ చేసిన సర్వే రిపోర్టును వెంటనే నోటీసు బోర్డులో పెట్టాలని కోరారు. స్కిల్డ్ మ్యాట్రిక్స్ అమలు విషయంలో 01-04-2009 పెట్టిన కటాఫ్ డేట్ తీసివేయాలని యాజమాన్యానికి తెలిపారు. ప్రస్తుతం అమలు చేసిన 16 సంవత్సరాలు సర్వీసు కాకుండా గతంలో వలె అన్-స్కిల్డ్ నుండి సెమీస్కిల్కు 7 సంవత్సరాలు సెమీ-స్కిల్డ్ నుండి స్కిల్డ్ కు 6 సంవత్సరాలు సర్వీసును ప్రామాణికంగా తీసుకుని అర్హులైన వారందరికీ ఒకేసారి స్కిల్డ్ మ్యాట్రిక్స్ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని పని ప్రదేశాలలో కార్మికులు స్కిల్డ్, సెమీస్కిల్డ్ పనులు చేస్తున్నప్పటికీ



వారికి అన్స్కిల్డ్ గానే పరిగణించారు. దీనిని సరిచేయాలని పేర్కొన్నారు. కొన్ని డిపార్టుమెంటులో హెచ్ డి డి థర్డ్ పార్టీకి కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న పని గురించి క్షుణంగా వివరించకపోవడం వల్ల థర్డ్ పార్టీ ఇచ్చిన రిపోర్టు వల్ల చాలా మంది కాంట్రాక్టు కార్మికులకు అప్ గ్రేడేషన్ చేయలేదు. దీనిని పునఃసమీక్షించి, వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఐఎన్టియుసి మిత్రపక్షాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు. యారం పిచ్చిరెడ్డి. ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల నాయకులు కార్యకర్తలు ,కాంట్రాక్టర్ కార్మికులు , తదితరులు ,పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### టీయూడబ్ల్యూజే (ఐజేయు) జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :
జర్నలిస్టుల సమస్యల సాధన కోసం టియుడబ్ల్యూజే (ఐజేయు) పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఐజేయు సీనియర్ జాతీయ నాయకులు దాసరి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జిల్లా యూనియన్ నూతన సభ్యత్వాల నమోదు కార్యక్రమం లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన దాసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడబ్ల్యూజే మాత్రమే నని అన్నారు. ఆరు దశాబ్దాల యూనియన్ చరిత్రలో అక్రిడిటేషన్ లు , హెల్త్ కార్డులు , ఇండ్ల స్థలాలు సాధించి పెట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ,ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే నిలుస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు , హెల్త్ కార్డుల జారి , ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అమలుపరిచేలా చర్యలు



తీసుకుంటామన్నారు. టీయూడబ్ల్యూజే ( ఐజేయు) యూనియన్ కు మరే యూనియన్ సాటి రాదని గుర్తుచేసిన ఆయన దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని వారి విశ్వాసానికి అనుగుణంగా జర్నలిస్టు బాధ్యులుగా పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా త్వరితగతిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్ పెండెం వేణు మాధవరావు జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు బొల్లారపు సదయ్య జాతీయ కౌన్సిల్ సభ్యులు వల్లాల బుచ్చి రెడ్డి జిల్లా నాయకులు డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్ వరప్రసాద్ ఎంఏ. నయీం గన్ను సంతోష్ పులికంటి రాజేందర్ ముదిగిరి ఓదెలు అల్లె రామారావు, ఖాదర్ పాషా ఎం. రాజేంద్ర ప్రసాద్ రాంమోహన్ బి. శ్రీహరి రాజు కిరణ్ రెడ్డి దామోదర్ ఎండి ఉస్మాన్ పాషా తాండూరి గోపి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుల వినాశనకర విధానాలతో ఆర్థిక సంక్షోభంలో రైతులు

### ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ ( సాక్ష్యం న్యూస్ ) :
పాలకుల వినాశకర విధానాలతో రైతులు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి అనేక అవస్థలు పడుతున్నారని అఖిలభారత రైతు సమైక్య ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. అఖిల భారత రైతు సమాఖ్య ఏఐకేఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి అధ్యక్షతన వరంగల్ లోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా రైతాంగ అమరులకు నివాళి అర్పించారు.
అనంతరం ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉత్పత్తిలో ప్రధాన భూమిక పోషించే వ్యవసాయరంగాన్ని రైతులను దివాలా తీయించే విధంగా విధానాలను రూపొందిస్తూ కార్పొరేట్ పెట్టుబడుదారు శక్తులకు ఊడిగం చేస్తున్నదని విమర్శించారు. ఈ క్రమంలో పంటల ఉత్పత్తి ఖర్చులను పెంచి మార్కెట్ వ్యవస్థను పూర్తిగా వ్యాపారులకు మధ్య దళారులకు వదిలివేసిందని ప్రభుత్వ జోక్యం లేకుండా చేసేందుకు కుట్ర పన్నుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల పంటల ఉత్పత్తి ఖర్చులు తగ్గించి కనీస మద్దతు ధర చట్టాన్ని సాధించేందుకు రాజకీయాలకు అతీతంగా రైతాంగ ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.
ఎన్నికల సందర్భంగా పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి దాటవేయడం సరికాదన్నారు. రైతుల పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా మద్దతు ధర నిర్ణయిస్తామని రుణమాఫీ చేస్తామని సమగ్ర పంటల బీమా రైతు బీమా వర్తింప చేస్తామని చెప్పి ఆచరణలో విస్మరించడం సిగ్గుచేటు అన్నారు. పైగా ఢిల్లీ పంజాబ్ సరిహద్దుల్లో రైతులు శాంతియుతంగా తమ హక్కుల




కోసం పోరాడుతుంటే నిర్బంధం ప్రయోగించి కేసులు పెట్టి జైల్లో పంపడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగాన్ని రక్షించే విధంగా చట్టాల రూపొందించి రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకొని తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఏప్రిల్ 7 8 తేదీలలో ఏఐకేఎఫ్ జాతీయ సమావేశాలు పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ లో జరుగుతున్నాయని భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలతో వేలాదికరాల్లో రైతులు పంటలు కోల్పోయిన ప్రభుత్వం స్పందించకపోవడం సరైన చర్య కాదన్నారు. ఇప్పటికైనా తక్షణమే కనీసం ఎకరాకు 20వేల రూపాయలు చొప్పున పరిహారం అందించి రైతు ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్కేఎం ఆధ్వర్యంలో ఈనెల 28న రైతు ఉద్యమంపై నిర్బంధాన్ని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. సంఘ నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు రైతాంగానికి చైతన్య పరిచేందుకు కార్యకర్తలు శక్తివంతంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వల్లేపు ఉపేందర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గోనే కుమారస్వామి రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన చంద్రయ్య జి ప్రభాకర్ రెడ్డి ఏం మానయ్య కుసుంబ బాబూరావు మహమ్మద్ ఇస్మాయిల్ నాగెల్లి కొమరయ్య సింగతి మల్లికార్జున్ వక్కల కిషన్ కుర్ర రవీందర్ గౌడ్ తదితర రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన అధ్యాపకులు ..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 26 ,(సాక్ష్యం న్యూస్ )
ప్రభుత్వ డిగ్రీ అతిథి అధ్యాపకుల సమస్యలపై అసెంబ్లీ లో ప్రస్తావించినందుకు గాను ఖానాపురం ఎమ్మెల్యే కు మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ధన్యవాదములు తెలిపారు. బుధవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గెస్ట్ లెక్చరర్ సంఘం అధ్యక్షులు భూక్య జబ్బర్, మణుగూరు డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకుల అధ్యక్షులు బూర్గుల సతీష్ మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న గెస్ట్ లెక్చరర్ల సమస్యలపై అసెంబ్లీలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ప్రస్తావించినందుకు మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిథి ఆధ్యాపకులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం డిగ్రీ కళాశాలలో కోసం ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక కావడం జరుగుతుందన్నారు, మాకు 12 నెలల వేతనం ఇవ్వడం లేదని రోజువారి బయోమెట్రిక్ ఆధారంగా జీతం చెల్లించడం జరుగుతుందని ఈ విధంగా చేయడం వల్ల తాము ఎంతో నష్టపోతున్నామని, ప్రతి సంవత్సరం ఆటో రెన్యువల్ చేసి 12 నెలల జీతం చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా మాసమస్యలపై అసెంబ్లీలో మాట్లాడినటువంటి ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డిగ్రీ కళాశాల లెక్చరర్స్ కే. శిరీష, యస్. నవీన్, పి. నవీన, పి. శ్రీకళ ,తదితరులు ,పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీ లను తప్పకుండ అమలు పరుస్తాం

మెదక్ జిల్లా ప్రతినిధి, 26 మార్చి( సాక్ష్యం):
బి ర్ స్ పది సం లలో రూ 11వేల కోట్లు రుణ మాఫీ చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సం కాలం లో రూ 20వేల కోట్ల రుణ మాఫీ చేసిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సాబ్ తెలిపారు, బి ర్ స్ రైతులకు రుణ మాఫీ ఎగ్గొడితే, కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు, ఈ నేల 30లోపు రైతు బంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జామ అవుతాయి అని అయన అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని పండగ చేసింది అని



అన్నారు, రైతులను దగా చేసిన వారు, రైతులను మోసం చేసిన వారు రైతుల గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వాళ్ళించినట్లు ఉందని హాఫిజ్ మొల్సాబ్ అన్నారు,తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం నికి 5సం లు సమయం ఇచ్చారు అని ఇపుడు కేవలం 15నెలలే అయందని, మిగిలిన సమయం లో ఆరు గ్యారంటీ లను తప్పకుండ అమలు చేస్తా మని అన్నారు, హరీష్ రావు గారు ప్రభుత్వం పై బురద జల్లే పనులు మనుకోవాలి అని అన్నారు, గత ప్రభుత్వం అప్పులు చేసి పోతే ఆ అప్పులకు వడ్డీలు కట్టుకుంటూ ఒకొక్క హామీని అమలు చేస్తుంది మా రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం అని అన్నారు.

## 4వ రోజు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతం

మెదక్ జిల్లా ప్రతినిధి 26 మార్చ్ సాక్ష్యం :
4వ రోజు పదవ తరగతి గణితం పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు అదనపు కలెక్టర్ నగేష్ తెలియజేశారు. 26, మార్చి 2025 నాలుగవ రోజున జరిగిన గణితం పరీక్ష మొత్తం 68 పరీక్షా కేంద్రాలలో జరిగిన గణితం పరీక్షకు 10420 జిల్లాలో






విద్యార్థులకు గాను 10393 మంది విద్యార్థులు హాజరయ్యారని27 విద్యార్థులు 90 హాజరు కాలేదన్నారు పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ నగేష్ కొడిపల్లి, నరసాపూర్, మెదక్ జిల్లా స్థాయి పరిశీలకులు తూప్రాన్, మాసాయిపేట వెల్దుర్తి, మనోహరాబాద్, ఫ్లయింగ్ స్క్వాడ్ ఘనపూర్, మెదక్ అల్లా దుర్గ్ ప్రత్యేకత బృందాలు పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు. , నేటి పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా అదన కలెక్టర్ తెలిపారు.

## ఆస్థి పన్ను కు సంబంధించిన ఓటిఎస్ ను సద్వినియోగం చేసుకోండి

### బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే
### సువర్ణావకాశం కేవలం 4 రోజులు మాత్రమే

వరంగల్ ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ )
వన్ టైం సెటిల్మెంట్(ఓటిఎస్) స్కీమ్ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకొని పన్ను పై 90% వడ్డీ మాఫీ పొందాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం నకు చెందిన ఆస్తి పన్ను బకాయిల మొత్తాన్ని చెల్లిస్తే, ఆస్తి పన్నుపై 90% పేరుకుపోయిన బకాయి వడ్డీని మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2025 మార్చి 31 వరకు వడ్డీ/పెనాల్టీలతో సహా మొత్తం ఆస్తి పన్ను బకాయిలను ఒకేసారి చెల్లించిన పన్ను చెల్లింపుదారులకు సంబంధించి, బకాయిలపై 90% వడ్డీ/పెనాల్టీలను మాఫీ చేయడం జరుగుతుందని, ఇదివరకే పన్నులు చెల్లించిన వారికి భవిష్యత్తు చెల్లింపులతో సర్దుబాటు చేయాలని కూడా ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగిందని, ఈ సువర్ణావకాశం కేవలం 4 రోజులు మాత్రమే వర్తిస్తుందని, ఈసదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చొరవతో నగర ప్రజలకు ఊరట

### ఆస్తి పన్నుపై వడ్డీ బకాయిలలో 90 శాతం రాయితి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్)

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ కు కూడా ఆస్తి పన్నుపైహోవడ్డీ బకాయిలలో 90 శాతం రాయితీ వన్ టైమ్ సెటిల్‌మెంట్‌హో చేయాలంటూ శాసన సభలో లేవనెత్తిన వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి లేవనెత్తారు. ఇప్పటి వరకు ఈ వన్ టైం సెటిల్మెంట్ కేవలం గ్రేటర్ హైదరాబాద్ కుహో మాత్రమే అందుబాటులో ఉండేది. గ్రేటర్‌హో హైదరాబాద్‌హోమున్సిపల్‌హోకార్పోరేషన్‌హో లాగేహో గ్రేటర్ వరంగల్ మున్సిపల్‌హో కార్పోరేషన్‌హోకుహోఆస్తి పన్నుపైహోవడ్డీ బకాయిలలో 90 శాతంహోరాయితీ వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఇస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని నాయిని కోరారు. నాయినిహో అసెంబ్లీ లో ప్రస్తావించిన తర్వాతహో సమర్థించిన అందరు శాసన సభ్యులు



ఈ అంశంపై సానుకూలంగా స్పందించారు.హోరాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలు ఆస్తిపైహో90 శాతంహోబకాయి వడ్డీని మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువులు జారి చేసింది. ప్రభుత్వం ఈ విషయాన్ని మరితగా సమీక్షించి రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలకు ఓటీఎస్‌హోసౌకర్యాన్నిహోప్రభుత్వం విస్తరించాలని నిర్ణయించింది.హోదీని ప్రకారం ఆస్తి పన్నుపైహోవడ్డీ బకాయిలలో 90 శాతంహోరాయితీ వన్ టైమ్ సెటిల్‌మెంట్ ఇస్తూహోమునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌హోఅండ్‌హోఅర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఉత్తర్వులు జారి చేసింది.హో గ్రేటర్‌హో హైదరాబాద్‌హోమున్సిపల్ కార్పోరేషన్‌హోలోని వన్ టైం సెటిల్మెంట్ పథకం కింద అన్ని ఆస్తులకు సంబంధించి పన్ను చెల్లింపు దారుడు 2024 %-% 2025 ఆర్థిక సంవత్సరం వరకు ఆస్థి పన్ను బకాయిల సూత్రప్రాయ మొత్తాన్ని మరియు పేరుకుపోయిన బకాయిలపై 10 శాతం వడ్డినిహోఒకేసారి చెల్లించినట్లయితే ఆస్తిహోపన్నుపై 90 శాతం పేరుకుపోయిన బకాయి వడ్డీని మాఫీ చేయడానికి ప్రభుత్వం ఉత్తరువులు జారి చేసింది.హోప్రభుత్వం 90 శాతం రాయితి వన్ టైమ్ సెటిల్‌మెంట్ ను ప్రకటించినందుకుగాను ఎమ్మెల్యేహోనాయిని రాజేందర్ రెడ్డికిహోరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నగర ప్రజలుహోకృతజ్ఞతలు తెలియజేశారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మార్చి26 ( సాక్ష్యం న్యూస్ ) :

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ శివనగర్ చెందిన వడ్నాల శృతి - సంతోష్ దంపతుల కుమారుడు వడ్నాల ధ్రువన్ పుట్టిన రోజు సందర్భంగా వడ్నాల శృతి - సంతోష్



దంపతుల సహకారంతో వరంగల్ ఆటోనగర్ లోని లూయిస్ ఆందుల ఆదర్శ పాఠశాల ఆటోనగర్ ఉన్న చిన్నారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్నాల శృతి - సంతోష్ వంగర ప్రియాంక - రాజు వర్షిత్ అక్షర ప్రసాద్ నాగరాణి యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ అలువల పృథ్వి ఉప్పరపల్లి రాజ్ కుమార్ మునిగాల రాంప్రసాద్ ఊరటి రవికుమార్ సృజన జ్యోతి భావన బిటుకూరి యాకయ్య పాలకుర్తి విష్ణు ఎస్.కె ముస్తఫా లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్) యాద రవి కుమార్ చెలిమల్ల అశోక్ కుమార్ తూనం రాము సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ మండల భూపాల్ మోడెం రాజశేఖర్ గౌడ్ నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నర్సంపేట మార్చి 26 (సాక్ష్యం న్యూస్ ) :

ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. నర్సంపేట మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి ఎల్ఆర్ఎస్ క్రింద క్రమబద్ధీకరణకు చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 26 ఆగస్టు 2020 కు ముందు రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్లు, లే అవుట్ల క్రమబద్ధీకరణ ఈ నెల 31 తో ముగుస్తున్నందున దరఖాస్తుదారులు త్వరితగతిన ఫీజు చెల్లించి 25 శాతం రిబెట్ పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ప్లాట్ల క్రమబద్ధీకరణకు వచ్చిన దరకాస్తుదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆడిగి తెలుసుకొగా అధికారులు బాగా స్పందిస్తున్నారని వారు తెలిపారు. నర్సంపేట మునిసిపల్ పరిధిలో 5732 మంది దరకాస్తూ చేసుకోగా 2271 క్రమబద్ధీకరణకు మంజూరు చేయగా, 293 మంది ఫీజు చెల్లించారని, 186 మందికి క్రమబద్ధీకరణ పత్రాలు అందజేయడం జరిగిందని అధికారులు కలెక్టర్ కు తెలిపారు.ఈ సదావకాశాన్ని వినియోగించుకొని దరఖాస్తు దారులు సకాలంలో లే అవుట్ల క్రమబద్ధీకరణ చేయించుకోవాలని తెలిపారు. దరఖాస్తు దారులు రుసుము చెల్లించిన 48 గంటల్లోగానే ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ సంధ్య టి పి ఓ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.




## పార్లమెంట్ లో త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ బిల్లు హర్షణీయం

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :

సహకార రంగంలో సమగ్ర అభివృద్ధిని సాధించవచ్చని ఇందులో నైపుణ్యం కోసం విశ్వవిద్యాలయాల స్థాయి సంస్థలను నెలకొల్పడం హర్షణీయమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ బిల్లు పై బుధవారం ఎంపీ డా.కడియం కావ్య పార్లమెంట్ లో తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సహకార రంగంలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు దేశవ్యాప్తంగా శాటిలైట్ క్యాంపస్ లను ప్రోత్సహించాలని వరంగల్ ఎంపీ సూచించారు. లోక్‌సభలో త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ బిల్లు ఆశా కిరణాలతోపాటు అనిశ్చితిని కూడా తెస్తోందన్నారు. వరంగల్ రైతులు సహకార కార్మికుల సంక్షేమం కోసం దీనినిజాగ్రత్తగా పరిశీలిస్తున్నామని అన్నారు. గుజరాత్‌లోని ఆనంద్‌లో ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటు సహకార రంగంలో శిక్షణ పరిశోధనకు ఊతమిస్తుందన్నారు. వరంగల్ రైతులకు ఇది అందుబాటులో ఉంటుందా అని ఎంపీ ప్రశ్నించారు. ఇర్మాను విశ్వవిద్యాలయంగా మార్చడం సానుకూలమైనప్పటికీ , గ్రామీణ భారత అవసరాలకు ఇది ఎలా సరిపోతుందని ఎంపీ డా.కడియం కావ్య ఆందోళన వ్యక్తం



చేశారు. తెలంగాణలో శాటిలైట్ క్యాంపస్‌లు మొబైల్ శిక్షణ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. సహకార ఉద్యోగుల సామర్థ్యం కోసం 5 ఏళ్ల కార్యాచరణ ప్రణాళిక 50 శాతం గ్రామీణ కార్మికులకు శిక్షణ 10 ప్రాంతీయ కేంద్రాల ఏర్పాటు వంటి లక్ష్యాలను బిల్లులో చేర్చాలని డా. కావ్య కోరారు. వరంగల్ కాకతీయ వారసత్వం సామూహిక పురోగతిని నేర్పింది. ఈ బిల్లు చిన్న రైతులకు, గ్రామీణ ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. సమానత్వ దీపస్తంభంగా ఈ బిల్లు ఉపయోగపడాలి అనిహోపేర్కొన్నారు. సహకార లభ్యత, సమ్మిళిత భావన, పారదర్శకత కోసం ఈ బిల్లును సమర్థవంతంగా రూపొందించాలని సభను కోరారు. గ్రామీణులకూ ఉపకరించే సహకార బిల్లు కోసం వరంగల్ చూస్తోందని తెలంగాణ ఎదురుచూస్తోంది అని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం నల్లబెల్లి మండలంలోని రామతీర్థం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఏర్పాటు చేసిన భూమి పూజలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని కోరారు. మార్చి 31లోపు బేస్మెంట్ లెవెల్ పూర్తి చేసుకున్నట్లయితే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. అధికారులు లబ్ధిదారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి నేరుగా తీసుకురావాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా క్యాప్చర్ చేసి జియో ట్యాగింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్



స్వయంగా పరిశీలించి పకడ్బందీగా నిర్వహించాలన్నారు. వేసవికాలం రావడంతో గ్రామాల్లో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైతే వ్యవసాయ బావులను అద్దెకు తీసుకొని మంచినీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. అనంతరం కలెక్టర్ మండలంలోని నరకపేటలోని మిషన్ భగీరథ పంప్ సెట్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఇందిరమ్మ హౌసెస్ పిడి గణపతి, తహసీల్దార్ ఉప్పు కృష్ణ , ఎంపీడీఓ నరసింహామూర్తి మిషన్ భగీరథ ఏ. ఇ, ఏపీఓ వెంకటనారాయణ , పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.హో

## బెల్లం కుంటలోకి సాగు నీళ్లు రాకుండా కాలువను ధ్వంసం చేసిన వారిపై చర్య లు తీసుకోవాలి

### మా పంటలు ఎండిపోతున్నాయి మమ్ములను ఆదుకోండి బెల్లంకుంట రైతులు

చిన్నకోడూర్/సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :

కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రంగనాయ క సాగరు ప్రారంభమైన నాటి నుండి



బెల్లంకుంట రైతులను సాగునీళ్ల కోసం అనేక తండాలు పడ్డామని ఈ సంవత్స రం నీళ్లు వచ్చి మా పంటలు పండుతా యి అనుకుంటే గత రాత్రి దుండగులు కావాలని మా కాలువను మూసివేయ డం పాసవిక చర్య అని వారి పైన చ ర్యలు తీసుకోవాలని బెల్లంకుంట రై తులుగా కోరుతున్నాంబుధవారం రోజు చిన్నకోడూరు మండల కేంద్రంలో బెల్లం కుంట రైతులు మాట్లాడుతూ రంగ నాయక సాగర్ ప్రారంభమై ఐదు సంవ త్సరాలు గడుస్తుందని సాగునీటి కో సము అనేక ఇబ్బందులు పడ్డామని ఈ చెరువు కింద దాదాపుగా 200 మంది రైతులను ఉ ంటామని సాగుకు నీరు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ప డ్డామని మా బాధను స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు కి విన్నవిం చుకోగా ఆయన స్వయంకృషితో ఇరి గేషన్ అధికారుల ద్వారా కాలువ తీ యించి అందులో పైపులు వేసి పక్షం రోజుల క్రితం సాగునీరు వదలగా గత రాత్రి కావాలని కొంతమంది ఆ యొక్క కాలువ పైపులను బండరాళ్లతో మూసి వేసి వృధా కాకుండా నీరును ఆపుకునే సంచులను ధ్వంసం చేసినారు ఇట్టి వి షయంపై సంబంధిత అధికారులు జి ల్లా కలెక్టర్ స్పందించి బెల్లం కుంట నిం డే విధంగా సాగునీరు వదిలి కాలువను ధ్వంసం చేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము ఇట్టి కార్యక్రమంలో రెడ్డి రాజిరెడ్డి గడ్డ మీద రాజేశం జంగిటి ఆనందం ఏదుల అశోక్ రెడ్డి ఏదుల శ్రీనివాసరెడ్డి కుందే ళ్ళ దశరథం జంగిటి శ్రీనివాస్ గోపాల్ గోపయ్య శేఖర్ ఇట్టబోయిన బాల పో సి ఇట్టబోయిన కనకయ్య ఉపరబో యిన శంకర్ రాజు వికాస్ జంగిటి శ్రీశైలం,రాజు తదితరులు ఉన్నారు.

## సిఎంఆర్ ఫ్ చెక్కును పంపిణి చేసినసి ద్ధిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :

బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహా య నిధి నుండి సిద్దిపేట అర్బన్ మం డలం పొన్నాల గ్రామానికి చెందిన పిట్ల బాలలక్ష్మి కి వైద్య ఆరోగ్య ఖర్చుల కోసం 60,000 రూపాయల సిఎంఆర్ ఎఫ్ చెక్కును ఆమె భర్త పెద్ద నారా యణ కు అందజేసిన సిద్దిపేట నియో జకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ ఈ సందర్బంగా హరి కృష్ణ మాట్లాడు తూ అనారోగ్యం తో భాధపడుతున్న భాది తులకు సకాలంలో ఇంచార్జి మంత్రి వర్యులు కొండాసురేఖ సహకారం తో సీఎంఆర్ ఎఫ్ చెక్కులు మంజూరు చేసి వారి కుటుంబాలకు కు సకాలంలో చెక్కులు అందించి వారి కటుంబాలకు భరోసా కల్పించి వారి కుటుంబాలని ఆదుకొంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల కొసం పని చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఎర్పిడిన నుండి పేదల సంక్షేమ%శీ% ఆరోగ్యం కోసం సిఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ ఓ సి ద్వారా 930కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు ,అర్బన్ మండల అధ్యక్షులు కొలిమి బిక్షప తి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాహ బ్,చిన్న,ఎగ్గు రాజు,తదితరులు పాల్గొ న్నారు.




## జొన్నలకు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి: మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నారాయణఖేడ్ మార్చ్ 26 ( సాక్ష్యం న్యూస్ ):

నారాయణఖేడ్ నియోజకవర్గంలో జొన్న పంటను మార్కెట్లోకి తీసుకువస్తున్నారు. అపంటను కొనుగోలు చేయడానికి జొన్నల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే



ఏర్పాటు చేయాలని నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే జొన్నలకు ప్రభుత్వం మద్దతు ధరను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు సరిగా ఇవ్వక నీటి సమస్య వల్ల జొన్నలు ఎండిపోయి దిగుబడి లేకపోవడంతో రైతులు నష్టపోయారని తెలిపారు.

## ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి మల్ల న్న గుట్ట పట్నాలు

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :

దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి పరి ధిలోగల శ్రీ మల్లికార్జున స్వామి మల్ల





న్న గుట్ట రేణుకా మాత పట్నాలు ఘ నంగా నిర్వహించి ఆలయ పునర్నిర్మా ణానికి శ్రీకారం చుట్టారు.ఇట్టి మహ త్తరమైన కార్యక్రమాన్ని పెద్ద గుండవెల్లి అప్పనపల్లి తిమ్మాపూర్ పద్మనాంపల్లి హాసన్ మీరాపూర్ దుంపలపల్లి తది తర గ్రామాల నుండి ప్రజలు భక్తులు తండోపదండాలుగా విచ్చేసి కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు.మల్లికా ర్జున స్వామి ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ 100 సంవ త్సరాలకు పైబడి సాక్షాత్ పాండవులు నిర్మించినటువంటి ఈ మల్లన్న గుట్టను పునర్ నిర్మించి పుణ్యక్షేత్రంగా తీర్చిది ద్దుతామని ఈ ఆలయ నిర్మాణానికి పరిరక్షణకు అభివృద్ధికి ప్రజాప్రతిని ధులు దాతలు ముందుకు వచ్చి మల్లికార్జున స్వామి కృపకు పాత్రులు కావాలని వారు పిలుపునిచ్చారు. హిందువులు జాగ్రత్తమై హైందవ శక్తిని చాటాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు సం బంధించిన గ్రామ పెద్దలు ప్రజా ప్రతి నిధులు ,పరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ పర్యవేక్షణ

### 25 శాతం రాయితీని సద్వినియోగించుకోవాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి 26 మార్చ్ సాక్ష్యం:

బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పరిధిలో నిర్వహిస్తోన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు పూర్తిస్థాయి రుసుమును చెల్లించి ప్లాట్ ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీని వర్తింపజేస్తోందని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కింద ప్లాట్ రుసుము చెల్లించిన దరఖాస్తుదారుడి ప్లాట్ ను పర్యవేక్షించి, అతనికి ఈ రాయితీని మినహాయిస్తూ, భూమి క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నగేష్, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రభాకర్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను పై వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓ టి ఏస్) ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :

2024-25 ఆర్థిక సంవత్సరం వరకు రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సం స్థలలో వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓ టి ఎస్) క్రింద ఆస్తి పన్ను బకాయి వడ్డీ పై 90 శాతం రాయితీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించటం జరిగిందని క మిషనర్ అశ్రిత్ కుమార్ తెలిపారు. కావునా సిద్దిపేట పట్టణ ప్రజలు అంతా కూడా ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఇప్పటికే 80 శాతం పన్ను వసూలు చేయటం జరిగిందని 31-03-2025 వరకు 100 శాతం ప న్ను చేయుటకు పట్టణ ప్రజలు సైతం సహకరిస్తూ సకాలంలో పురపాలక సిబ్బందికి పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.మరియు పట్టణంలోని వాణిజ్య వ్యాపారస్తులు సైతం ట్రేడ్ లైసెన్స్ రుసుము సకాలం లో చెల్లించాలన్నారు.



## ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణానికి భూమి కేటాయింపు

- నిరుపేద కుటుంబానికి వరం ఇంది రమ్మ ఇల్లు
- అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

చిన్నకోడూర్/సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేప ట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం లో భా గంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడ ల్ ఇల్లు కు గత నెలలో ఐ కె పి ఆఫీస్ ఆవరణంలో వెనుక భాగం లో ప్రజలకు కనిపించకుండా నిర్మిస్తున్నారని అట్టి నిర్మాణాన్ని వెంటనే



నిలిపివేయాలని సంబంధిత అధికారులు ఎంపీడీఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఇట్టి విషయాన్నీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ మరియు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.అదేవిధంగా వారి ఆదేశాలతో ప్రజల సౌకర్యార్థం ప్రజలు సంచరించే ప్రదేశంలో నిర్మాణం చేపట్టాలని అందుకోసం దానికి సరిఅయినా భూమి కేటాయించాలని సంబంధిత అధికారులు చిన్నకోడూరు తహసీల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.వారు వెంటనే స్పందించి త హసీల్దార్ ఆఫీస్ ఎదురుగా ఇందిరమ్మ మోడల్ ఇల్లు కు భూమి కేటాయించిన తహసీల్దార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉప అధ్య క్షులు సందబోయిన పర్షరాం,ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్,యూ త్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్ నాయకులు నముం డ్ల వినోద్,నక్క రాజు,కల్లూరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల్లో భాగంగా ప్ర భుత్వ ఉద్యోగ పత్రం అందజేత

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశా నుసారం కారుణ్య నియామకాల్లో భాగంగా 8 నెలల క్రితం అనారోగ్యంతో చనిపోయిన హెడ్ కానిస్టేబుల్ సయ్య ద్ సలీముద్దీన్,కుమారునికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ నియామక పత్రాన్ని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం కారు ణ్య నియామకాల్లో భాగంగా 8 నెలల క్రితం



అనారోగ్యంతో చనిపోయిన హె డ్ కానిస్టేబుల్ సయ్యద్ సలీముద్దీన్, కుమారుడు సయ్యద్ సోహెల్ పాషా కు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ ని యామక పత్రాన్ని అందజేయడం జరి గిందని తెలిపారు.విధి నిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబాలకు విడతలవారీగా కారుణ్య నియామ కాలలో ఉద్యోగాలు వస్తాయని తెలిపా రు.నీతి నిజాయితీగా ఉద్యోగాలు చేస్తూ డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ మధు, ఏఓ యాదమ్మ,సూపరిండెంట్ ఫయాజుద్దీన్,ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్,రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ మున్సిపల్ కేంద్రంలో 9వ వార్డ్ లోని ఇఫ్తార్ విందు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 26 సాక్ష్యం న్యూస్
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో మాజీ కౌన్సిలర్ మున్సిపల్ కేంద్రంలో 9వ వార్డ్ లోని ఇఫ్తార్ విందు వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముస్లీం సోదరులతో ఇఫ్తార్ విందు ఇచ్చారు.అనంతరం విలేకరుల సమావేశంలో విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి



మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి ముస్లిం సోదరుల ఉపవాస దీక్షలు ఫలించాలని ఆకాంక్షిస్తూ.కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అన్ని మతాలు సమాన గౌరవం ఉ ంటుందని మత సామరస్యం నెలకొంటుందని అన్నారు, ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు పవిత్రంగా భావించే రంజాన్ పండుగ సందర్భంగా చేసే కఠోర ఉపవాస దీక్షలు శాస్త్రీయ మరియు ఆధ్యాత్మిక చింతనతో చేస్తారని అన్నారు,అల్లా ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు, భారతదేశం సెక్యులర్ దేశమని బిన్నత్వంలో ఏకత్వం గా ఉన్న దేశమని అని తెలిపారు,ఈ కార్యక్రమంలో యువ నాయకులు నూకల అభినవరెడ్డి జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలమల్లు,అంబరీష, నల్లు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్,రామ లాల్, కారంపొడి ఉపేందర్, అప్సర్ అఫ్జల్, కొండ%శీ% దశరథ, గంధసిరి బిక్షపతి, పొన్నం వినయ్, ముఖ్య నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మీ సామర్థ్యం మేరకు సాయిబాబ దత్తాత్రేయుడు గుడి నిర్మాణానికి విరాళాలు అందించండి.!

సాక్ష్యం న్యూస్,శివంపేట.
శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ షిరిడి సాయిబాబ ఆలయం మరియు దత్తాత్రేయుడు ఆలయం నిర్మాణం గూడూరు గ్రామంలో చేపట్టడం జరిగింది. అని గురు పీఠం వ్యవస్థాపకులు జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ తెలిపారు. దాదాపు ఇప్పటివరకు 80% నిర్మాణం పూర్తయినది. ఈ ఆలయాలు గురువు ప్రాధాన్యత ప్రార్థన ఆధ్యాత్మిక వృద్ధి సమాజ సమావేశాలకు పవిత్ర స్థలాలుగా ఉపకరిస్తాయి అని గురు పీఠం వ్యవస్థాపకులు జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ అన్నారు. మీ సామర్థ్యం మేరకు విరాళాలు భక్తులు అందించాలని విజ్ఞప్తి చేశారు. గొప్ప సత్కారంలో భాగం పంచుకోవాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నామని అన్నారు. విరాళం ఇచ్చిన భక్తులకు దత్తాత్రేయుడు మరియు సాయిబాబా ఆశీర్వాదం ఉంటుందని అన్నారు. గురు పీఠం దేవాలయమునకు మరియు దత్తాత్రేయుడి దేవాలయమునకు సూచనలు సలహాలు భక్తులు కింద ఇవ్వబడిన లింకు ద్వారా మీమద్దతు ఇవ్వవచ్చునిర్మాణానికిగురు పీఠం ప్రకటన ఓం శ్రీ సాయి రామ్ గురు దేవ దత్తదత్త స్వరూపులు శ్రీ శ్రీ శ్రీ విశ్వయోగి విశ్వంజి మహారాజ్ విశ్వ గురుపీఠం, విశ్వనగరం గుంటూరు వారి దివ్య అశీస్సులతో



ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా గురువు ప్రాధాన్యతను విశదీకరించే గురుపరంపర కలియుగ దత్తాత్రేయ అవతారుల అద్భుత అద్వితీయ శాస్త్రోక్త దేవాలయం.ఆది వృక్షాల సహిత పంచవటి. షిరిడి సాయినాథ మందిరం.మెదక్ జిల్లా శివంపేట మండలం, గూడూరు గ్రామంలో %ళి%బ్రహ్మ భూమిపై నాటిన అధి వృక్షాలు%రి% అని పిలువబడే పంచవటి చెట్లతో సహ శ్రీ దత్తాత్రేయ పంచాయతనమ్ మరియు శ్రీ షిరిడి సాయి ఆలయాల నిర్మాణాన్ని చేపడుతున్నాము. ఈ గురుదేవుల ఆరాదన వల్ల సర్వ అరిష్టాలు తొలిగి సర్వ శుభాలు కలుగుతాయి.ఈ దైవిక ప్రాజెక్టును ఫలవంతం చేయడానికి, మేము మీ ఉ దారమైన మద్దతు మరియు సహకారాలను వినయంగా కోరుతున్నాము. మీ విరాళాలు ఈ ఆలయాలను నిర్మించడంలో మరియు నిర్వహించడంలో సహాయపడతాయి, భక్తులు తమ ప్రార్థనలు చేయడానికి మరియు ఆశీర్వాదాలు పొందడానికి ప్రశాంతమైన జీవణం ఉండేలా మీ పేరున మీ గోత్ర నామాలతో నిత్య ఆరాదన చేయడానికి, విగ్రహ ప్రతిష్ట సమయంలో మీ పేరు ప్రకటించుటకు మీ సామర్థ్యం మేరకు విరాళాలు అందించాలని మరియు ఈ గొప్ప సత్కార్యం లో భాగం పంచుకోవాలని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము. ఆ దత్తాత్రేయుడు మరియు షిరిడి సాయి బాబా మీ దయ మరియు దాతృత్వానికి మిమ్మల్ని సమృద్ధిగా



ఆశీర్వదించుగాక అని అన్నారు. క్రింద ఇవ్వబడిన లింక్ ద్వారా మీరు మాకు మద్దతు ఇవ్వవచ్చు. యూపీఐ మరియు బ్యాంకు వివరాలు ఖాతా పేరు శ్రీ గురు పీఠం, బ్యాంకు పేరు ఇండియన్ బ్యాంక్, ఖాతా నెంబర్, 7641774226. ఐఎఫ్ ఎస్ సి : ఐడిఐబి 000 ఎస్ ఓ 63. ఎవరైనా భక్తులు విరాళం అందించిన తర్వాత స్క్రీన్ షాట్ ను పంపించాలని గురి పీఠం వ్యవస్థాపకులు జిన్నార పెద్దగోని శివకుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
బుధవారం మహిళాభివృద్ధి,శిశు సంక్షే మ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం



ఆధ్వర్యంలో సెట్విన్ ట్రైనింగ్ సెంటర్ సహకారంతో మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమా న్ని సెట్విన్ కార్యాలయంలో బుధవా రం రోజు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ లోక ల్ బాడీస్ గరిమ అగర్వాల్ విచ్చేసి భేటీ బచావో బేటి పడావో పథకంలో భాగంగా నిర్వహించబడుతున్న ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ఉపయో గించుకొని అందరూ వారి వారి నైపు ణ్యాలను పెంపొందించుకొని సాధికార త వైపు అడుగులు వేయాలని మాట్లా డారు.అందుబాటులో వున్న స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్స్ ను ఉపయో గించుకుంటూ మహిళలు ముందుకె ళ్లాలని మాట్లాడటం జరిగింది.మ హిళలు పెంపొందించుకున్న నైపుణ్యా లను ఉ పయోగించుకుంటూ వారి కాళ్ళ పైన వారు నిలబడే విధంగా స్వయం ఉపాధిని ఏర్పరుచుకోవాలని మాట్లాడడం జరిగింది.బాలికలు మరి యు మహిళలు అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య మరియు అవకాశాల ను ఉ పయోగించుకుంటూ సాధికారత వైపు అడుగులు వేయాలని మాట్లాడ దం జరిగింది.మహిళలకు రుణాలు మరియు శిక్షణ కార్యక్రమాలు,స్వయం ఉపాధిని పెంపొందించుకునే విధంగా వనరులు అందుబాటులో ఉన్నాయనే విషయాన్ని అవగాహన కల్పించడం జరిగింది.సెట్విన్ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా వివిధ రకాల కోర్సులను అనగా కంప్యూటర్, బ్యూ టీషియన్,మగ్గం,మెహందీ,ఐటిఐ మొదలగు వాటిని మహిళలకు అం దుబాటులో ఉ ంచడం జరిగింది అనే విషయాలను సెట్విన్




డిస్టిక్ కో ఆర్డి నేటర్ అమీనా మాట్లాడడం జరిగింది. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా మహిళలకు అందుబాటులో ఉ న్న సర్వీసెస్ గురించి జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడడం జరిగింది. అలాగే బుధవారం రోజు సెట్విన్ ద్వారా వివిధ రకాల శిక్షణల ను పొందిన వారికి సర్టిఫికెట్స్ అందిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆ ర్డినేటర్ వాసవి,జెండర్ స్పెషలిస్ట్ లావ ణ్య,సెట్విన్ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ టీచింగ్ స్టాఫ్ మరియు మహిళలు పాల్గొనడం జరిగింది.

## పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమా వేశం

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
బుధవారం రోజు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ,సిద్దిపేట ఏసిపి మరియు సిద్దిపేట వన్ టౌన్,టూ టౌన్, త్రీ టౌ న్,ఇన్స్పెక్టర్లతో కమిషనర్ కా ర్యాలయంలో పెండింగ్ ఉన్న కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించి (2023, 2024, 2025 అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్,నాను గ్రేవ్ కేసుల గురిం చి ఏసిపి,సీఐలను,అడిగి తెలుసుకు న్నారు.ఫోక్సో, ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాల ని,క్రికెట్ బెట్టింగ్స్ పై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేయాలనీ,గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలన్నారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ ఫోక్సో ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజులలో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి, క్రికెట్ బెట్టింగ్స్ పై ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేయాలి, గంజాయి ఇతర మత్తు పదార్థాలను ఉక్కు పాదంతో అణిచివేయాలి. నూతన టెక్నాలజీని అధికారులు సిబ్బంది అందిపుచ్చుకో వాలి ఏరోజుకు కారోజు అప్డేట్ కావా లి,కేసు నమోదైన వెంటనే నిందితుల ను అరెస్టు చేయాలి,నిందితులను అరెస్టు చేసే విషయంలో ఎలాంటి జాప్యం ఉండకూడదు,ఫిర్యాదుదారు లతో మర్యాదగా మాట్లాడి వారి సమ స్యను పరిష్కరించాలి.స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్ర ణాళికలు తయారు చేసుకోవాలి,లాం గ్ పెండింగ్ కేసులు త్వరగా డిస్పోజల్ చేయాలి,రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్త



చర్యలు తీసుకో వాలి.సీసీటీఎంఎస్ డాటా ప్రతిరోజు మానిటర్ చేయాలి,నేను సైతం సీసీ కెమెరాలను జియో టాకింగ్ చేయాలి, 2023, 2024 సంవత్సరంలో పెండింగ్ ఉన్న కేసులలో అన్ని కోణాలుల్లో పరి శోధన చేసి కేసులు ఫైనల్ చేయాలని సూచించారు.దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలి రాత్రి సమయాలలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ అధికారులు సిబ్బంది నిరంత రంగా విధులు నిర్వహించాలి.డయల్ 100 కాల్ రావాలి వెంటనే రెస్పాండ్ అయి స్వార్థమైనంత త్వరగా సంఘ టన స్థలానికి వెళ్లి సమస్యలు పరిష్క రించాలని సూచించారు.డయల్ 100 కాల్స్ పై అలసత్వం వహించవద్దు. నా న్ బేలబుల్ వారెంట్ సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచిం చారు.సిఈఐ ఆర్ పోర్టల్ లో ఫోన్లు పోయినట్టు నమోదైన ఫిర్యాదులలో వెంటనే ఫోన్లు రికవరీ చేయాలని సూ చించారు.పెండింగ్ ఉన్న దరఖాస్తుల ను విచారణ చేసి త్వరగా డిస్పోజల్ చేయాలని సూచించారు.ఈ సమావే శంలో సిద్దిపేట ఏసీపీ మధు,ఇన్స్పెక్ట ర్లు వాసుదేవరావు,ఉపేందర్, విద్యాసా గర్,సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్లు కిరణ్,శ్రీధర్ గౌడ్, ఏఓ యాదమ్మ,సూపరిండెంట్ ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ఏ పి ఓ ను బదిలీ చెయ్యాలి

### సిపిఐ మరిపెడ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ డి ఆర్ డి ఓ పి డి కి వినతి పత్రం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 26 సాక్ష్యం న్యూస్
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మరిపెడ మండలం ఏ పీ ఓ గా విధులు నిర్వహిస్తున్న మంగమ్మ దీర్ఘకాలికంగా ఒకే చోట గత 13 సంవత్సరాలుగా పనిచేస్తూ వీధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ మరిపెడ మండలంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతి అవకతవకలు ను పాల్పడుతున్న ఏపీవో మంగమ్మను వెంటనే బదిలీ చేయాలని సిపిఐ మండల కార్యదర్శి మాడగాని బాలకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డిఆర్డిఓ పిడికి వినతి పత్రం ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఇటీవల కాలంలో భారీ స్థాయిలో అవినీతి మరిపెడ మండలంలోని నీలికుర్తి, ఎల్లంపేట గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు భారీగా అవినీతికి పాల్పడ్డారన్నారు. ఏబీవో మంగమ్మ సొంత మండలం కావడంతో అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. ఏపీవో రాజకీయ ప్రాబల్యంతో దీర్ఘకాలంగా పని చేస్తుందని విమర్శించారు.ఈ మండలం నుండి ఏపీవో మంగమ్మను వెంటనే బదిలీ చేయాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.



## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

సాక్ష్యం (పాపన్నపేట,మార్చి 26)
ముస్లిం హిందూ సోదరులు కలిసి మెలిసి ఉండాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ నాయకులు హన్మంత రావు అన్నారు.పాపన్నపేట మంజీరా ఫంక్షన్ హాల్ లో



బుధవారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్బంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఇందులో భాగంగా కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ అప్ప,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ గౌస్,నాయకులు ప్రశాంత్ రెడ్డి,మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్, మాజీ ఉప సర్పంచ్ ఖలీమ్,సుఫీ ,నిటలాక్షప్ప,చోటు,నరేందర్ గౌడ్,ప్రవీణ్ గౌడ్, అబేడ్ తదితరులు ఉన్నారు.

## సొంత ఖర్చులతో మోరి మరమ్మత్తులు

### మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 26 సాక్ష్యం న్యూస్
మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ కనకదుర్గ మినీ ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న మురికి కాలువపై ఏర్పాటు చేసిన మోరీ(వంతన)గత కొంతకాలం క్రితం కూలిపోయింది. అయితే ఇదే మార్గం గుండా మోడల్ పాఠశాలకు వెళ్లే 800 మంది విద్యార్థులకు, అంతేగాకుండా ఆ మార్గం గుండా వెళ్లే ద్విచక్ర వాహనాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో మాజీ వార్డు కౌన్సిలర్ ఊరుకొండ శ్రీనివాస్, మాలి బాలాజీ, మాలి ప్రతాప్ సింగ్, మాలి చరణ్, చిన్ని లు కలిసి రూ 10000 తమ సొంత నిధులతో కలిసి మరమ్మత్తులు చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొన్ని నెలలుగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ద్విచక్ర వాహనదారులు ఆ కాలంలో పడి తీవ్ర గాయాలు పాలయ్యారన్నారు. అయితే మున్సిపాలిటీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన వారు పెడసేవన పెట్టారన్నారు. దీంతో చేసేది ఏమీ లేక తమే డబ్బులు పెట్టుకుని మరమత్తులు చేయించామన్నారు. మరమ్మత్తులు చేయించడంతో ఆ కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## ఆరోగ్య రంగానికి పెద్దపీట..

ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 26,( సాక్ష్యం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగానికి పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ మణుగూరు మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ అన్నారు. బుధవారం మణుగూరు మండలంలో గల ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిలో ఏడుగురు స్పెషలిస్ట్ వైద్యులను నియమించడం జరిగిందని అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ




ప్రాంతంలో ప్రజలకు ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తుందన్నారు. గత పాలకుల వైఫల్యం కారణంగా ఏరియా వైద్యాశాల శిదిలావస్థకు చేరే సమయం లో కాంగ్రెస్ పార్టీ ఎన్నోసార్లు ధర్నాలు, నిరసన కార్యక్రమలు, దీక్షలు చేయడం వల్ల పునరావృతం అయి మరలా కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలకు వైద్యాసేవలు అందుబాటులోకి రావడం అభినందనీయం అన్నారు. ఎంఈ కార్యక్రమంలో మణుగూరు పట్టణ అధ్యక్షులు శివ సైదులు, నీలకంఠేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు,మండల నాయకులు గాండ్ల సురేష్,బల్లెం సురేష్, బర్ల శ్వేతన్,బోజ్జా త్రిమూర్తులు, నాగేశ్వరావు,ఎండి యాకూబ్ ఆలీ, తుపూడి శ్రీనివాస్, సురేందర్ రెడ్డి,శ్రీరాములు , తదితరులు ,పాల్గొన్నారు.

## అధికలోడ్ తొ తరలిస్తున్న ఇసుక లారీలు పట్టివేత

**రెవెన్యూ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్**

ములుగు ప్రతినిధి మార్చి 26(సాక్ష్యం న్యూస్):




ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా అధికలోడ్ తో ఇసుక లారీలు పరిమితికి మించి తరలిస్తున్న క్రమంలో ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఇసుక లారీలను పట్టుకున్నారు బుదవారం ఉదయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమక్క పేట ఇసుక ర్యాంప్ నుండి ఇసుక లారీలు అధిక లోడింగ్ తో ఉండగా చిన్న బోయినపల్లి వే బ్రిడ్జి వద్ద తూకం వేయగా అధిక లోడింగ్ తో ఉండగా పట్టుకొని లారీలను అదుపులోకి తీసుకొని ఉన్నత అధికారులకు సమాచారం అందించి పట్టుబడిన లారీలను జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్ స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించారు. వేరు వేరు గా చిన్న బోయినపల్లి వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్ పోస్ట్ వద్ద ఇటు పోలీసు అధికారులు అటూ రెవెన్యూ అధికారులు పట్టుకున్న సంఘటనలు చోటు చేసుకున్నాయి ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు. జూనియర్ అసిస్టెంట్ గంపల శంకర్. రాజు .పోలీస్ సిబ్బంది భూక్యా లక్ష్మణ్ నాయక్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాల లో రక్తదాన శిబిరం

ములుగు ప్రతినిధి మార్చి 26(సాక్ష్యం న్యూస్)



ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల లో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. తలసేమియా బాధితుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో ఔత్సాహికులు, రక్త దాతలు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. జిల్లా లోని యువత, ఉద్యోగస్తులు, పాత్రికేయులు రక్తదాతలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్యఅతిథిలుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి: డిఎస్పి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 26,( సాక్ష్యం న్యూస్ ):

ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి అన్నారు . బుధవారం మణుగూరు బి టి పి ఎస్, పినపాక ఏడుల్ల బయ్యారం చెక్ పోస్ట్ లను ఆయన సందర్శించారు . అనంతరం మాట్లాడుతూ ప్రధాన రహదారిపై బొగ్గు టిప్పర్లు, ఇసుక లారీలు రోడ్లపై నిలుపు రాదన్నారు. తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తెలిపారు .చెక్పోస్ట్ వద్ద నిత్యం లారీలను తనిఖీలు నిర్వహిస్తూ ఇసుక అక్రమ రవాణా ను అరికట్టాలని సీఐ వెంకటేశ్వర్లు, రాజకుమార్కు కు ఆయన సూచించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, తదితరులు ,పాల్గొన్నారు.



# సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరానికి అందించడమే లక్ష్యం: రేవంత్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 26 ,(సాక్ష్యం న్యూస్ )

గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ఖండాంతరాలకు వ్యాపించడానికి భద్రాచలంలోని ఐటిడిఏ ప్రాంగణంలో గిరిజన తెగలకు సంబంధించిన ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయడంతో వారి సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేసే విధంగా అవకాశం కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి అన్నారు.బుధవారం హైదరాబాదులోని శాసనసభ ఆవరణలోని ముఖ్యమంత్రి చాంబర్లో భద్రాచలంలోని ట్రైబల్ మ్యూజియం సంబంధించిన బ్రోచర్లను మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, మట్టా దయానంద్, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సమక్షంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజనుల జీవన విధానాలు సాంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు వేష భాషలు హస్త కళలను పాతకాలపు వస్తువులను వారి వ్యవసాయ పద్ధతులను ప్రత్యేకంగా ప్రదర్శించేందుకు ఈ మ్యూజియం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. భద్రాచలంలో కొలువైయున్న సీతారామచంద్రస్వామి దేవస్థానం పవిత్ర క్షేత్రంగా ఖ్యాతి గడిచిందని, దేశం నలుమూలల నుండి భక్తులు అక్కడికి వచ్చి స్వామివారి దర్శనం చేసుకుంటున్నారని, అటువంటి పవిత్ర క్షేత్రమైన భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో భద్రాచలం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని, ఇది స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. గిరిజన సంస్కృతి పరిరక్షణ ప్రభుత్వం తప్పనిసరిగా బాధ్యత తీసుకుంటుందని, గిరిజనుల జీవన విధానం సాంప్రదాయాలు క్రమంగా అంతరించిపోతున్న తరుణంలో నేటి యువతరానికి గిరిజనుల వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడానికి మ్యూజియం ఎంతో ఉపకరిస్తుందన్నారు. గిరిజన కళాకారుల ప్రతిభ ప్రపంచానికి చాటెందుకు వారి కులవృత్తులను తయారు చేసుకొని మార్కెట్ చేసుకునేందుకు ఈ మ్యూజియం దోహదపడుతుందని, భద్రాచలం చుట్టుపక్కల ఉన్న గిరిజన గ్రామాల అభివృద్ధికి ఈ మ్యూజియం ఏర్పాటు ఒక కీలకమైన అడుగు అని, గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు సంబంధించిన మ్యూజియం ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ చూపించిన ఐటీడీఏ పీవో రాహుల్ ను ప్రత్యేకంగా అభినందించారు.



# భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం

**గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనేది ప్రభుత్వ సంకల్పం**

**ఇందులో భాగంగానే 10,954 మంది గ్రామ పాలన అధికారుల నియామకం**

**లబ్ధిదారులకు సంక్షేమ, అభివృద్ధి పథకాల ఫలాలను అందించేందుకు రెవెన్యూ ఉద్యోగులు సైనికులుగా పని చేయాలి**

**ప్రభుత్వ సహకారంతో తక్కువ సమయంలో ఎక్కువ విజయాలు సాధించాము**

**రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాదించాము**

**భూభారతి చట్టంలో తహశీల్దార్లు, ఆర్డీఓలు, అడిషనల్ కలెక్టర్లకు అధికారాలు**

**సీఎం రేవంత్ రెడ్డికి, రెవెన్యూ శాఖ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం**

**తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి**

ములుగు ప్రతినిధి మార్చి 26 సాక్ష్యం న్యూస్:

తెలంగాణ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖ బలోపేతం అవుతుందని తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి అన్నారు. నూతన చట్టంతో త్వరలోనే భూ సమస్యలకు క్షేత్రస్థాయిలోనే పరిష్కారం దొరుకుతుందన్నారు. భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణగా మార్చేందుకు రెవెన్యూ ఉద్యోగులు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ములుగు జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టంతో రెవెన్యూ శాఖతో పాటు రెవెన్యూ సేవలలో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం బ్10,954 మంది గ్రామ పాలన అధికారులను అప్పన్ల ద్వారా నియామకం చేస్తుందన్నారు. రెవెన్యూ ఉద్యోగుల ఆకాంక్ష, ఉద్యోగుల పోరాటానికి ప్రభుత్వ సహకారం తోడవడంతో రెవెన్యూ శాఖలోకి గ్రామ




స్థాయిలో రెవెన్యూ సేవలు అందించేందుకు మార్గం సుగమం అయ్యిందన్నారు. అయితే రాష్ట్రంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందించేందుకు రెవెన్యూ శాఖ ఉద్యోగులు సైనికులుగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ సహకారంతో తక్కువ సమయంలోనే ఎక్కువ విజయాలు సాధించామని, రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాదించామన్నారు. అలాగే గతంలో ధరణిలో తహశీల్దార్లకు, ఆర్డీఓలకు, అడిషనల్ కలెక్టర్ల అధికారాలు లేని కారణంగా రైతుల సమస్యలు సత్వరం పరిష్కరించే పరిస్థితి లేదన్నారు. కానీ త్వరలోనే అమల్లోకి రాబోతున్న భూ భారతి చట్టంలో తహశీల్దార్లకు ఆర్డీఓలకు, జేసీలకు అధికారాలు ఉంటాయన్నారు. భూ భారతి చట్టం ద్వారా రాష్ట్ర రాజధానిలోని సీసీఎల్ఏ నుండి గ్రామ పరిపాలన అధికారి వరకు అధికారాల వికేంద్రీకరణ జరిగిందన్నారు. జీపీవోల వలన రైతులకు గ్రామ స్థాయిలో సేవలు అందడంతో పాటు సత్వర సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలనలో ప్రభుత్వం ఒకవైపు రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేస్తూనే మరోవైపు రైతులకు, ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను క్షేత్రస్థాయిలోనే అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. నాడు రైతులకు, ప్రజలకు దూరాభారమైన రెవెన్యూ సేవలు త్వరలోనే గ్రామ స్థాయిలోనే అందుతాయని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు, రాష్ట్ర మంత్రివర్గం, రెవెన్యూ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ ప్రభుత్వ పెద్దల, ఉన్నతాధికారుల అందరి సహకారంతో అనతి కాలంలోనే అనేక చారిత్రిక విజయాలను తెలంగాణ ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో సొంతం చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కొండంత అండగా నిలిచిన ప్రభుత్వానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని అన్ని శాఖల ఉద్యోగులకు అండగా నిలుస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అనేక విజయాలు సాధించిన రెట్టించిన ఉత్సాహంతో ఉద్యోగులు ప్రజా సంక్షేమానికి పునరంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు. తక్కువ సమయంలో ఎక్కువ విజయాలు. 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టులను సాధించడంతో పాటు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల సంఖ్యను పెంచడం, గ్రామ స్థాయిలో రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు గ్రామానికో అధికారిగా 10,954 పోస్టుల ఏర్పాటు మనకు అతిపెద్ద విజయాలుగా లచ్చిరెడ్డి అభివర్ణించారు. అలాగే జీఓ నం.317 రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిందన్నారు. ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారన్నారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా ఉద్యోగుల ఆంక్షలను, 317 జీవోలోని నిబంధనలను ప్రభుత్వం సడలించిందన్నారు. ముఖ్యంగా స్పౌజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం ఉద్యోగుల బదిలీలకు అవకాశం కల్పించిందన్నారు. అలాగే రాష్ట్రంలో కొత్త డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూరు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం, తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు గతంలో కొల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరణ, పూర్వ వీఆర్ఏ, వీఆర్వోలను ఆప్షన్ పద్ధతిలో తిరిగి




మాతృశాఖలోకి తీసుకోవడం తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ సాధించిన విజయాలు అన్నారు. అలాగే పూర్వ వీఆర్ఏలు వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన వారిని తిరిగి వారి సొంత జిల్లాకు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. సుమారు 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా నియాకం చేయడం జరిగిందన్నారు. 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్‌కు బదిలీ చేసేందుకు శాయాశక్తుల కృషి చేస్తున్నామన్నారు. వీటితో పాటు రెవెన్యూ ఉద్యోగులుగా మనం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, మనం కోరుకుంటున్న సంక్షేమం, ఇతర శాఖాపరమైన పదోన్నతులు, బదిలీలు మరియు సీనియారిటీ అంశాలను గురించి మనమంతా ఒక చోట కలిసి చర్చించుకోవాల్సిన సందర్భం ఆసన్నమైందన్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలను యూనిట్‌గా తీసుకొని మనందరం ఆత్మీయ సమ్మేళనాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. సమీప భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించుకుంటామని జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, టీజీటీఏ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేష్ పాక, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, జనగామ ఆర్డీవో గోపిరామ్, స్టేషన్ గన్పూర్ ఆర్డీవో వెంకన్న, హన్మకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, టీజీటీఏ సెక్రటరీ జనరల్ పూల్ సింగ్, టీజీటీఏ మహిళా విభాగం అధ్యక్షులు పి.రాధ, టీజీటీఏ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ చిల్ల శ్రీనివాస్, టీజీఆర్ఎస్ఏ మహిళా విభాగం అధ్యక్షురాలు సుజాత చౌహాన్, టీజీఆర్ఎస్ఏ సీసీఎల్ఏ విభాగం అధ్యక్షులు కృష్ణ చైతన్య, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని తహశీల్దార్ లు, ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీటీఏ, ఉమ్మడి వరంగల్ జిల్లా టీజీఆర్ఎస్ఏ కార్యవర్గ నేతలు ఇక్బాల్, అల్లం రాజు కుమార్, నాగేశ్వరరావు, విక్రమ్ కుమార్, విశ్వప్రసాద్, రంజిత్ కుమార్, రేణుక గిరిబాబు, సురేష్ బాబు, సమ్మయ్య, మేఘన, మమత తదితరులు పాల్గొన్నారు.

## గంజాయిఅక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన నిందితుడి ఆస్తుల జప్తు..

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 26 ,(సాక్ష్యం న్యూస్)

గంజాయి అక్రమ రవాణా ద్వారా సంపాదించిన ఆస్తులను జప్తు చేసే విధంగా కృషి చేసిన జూలూరుపాడు పోలీసులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అభినందించారు. బుధవారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుగ్గెంపూడి శివ శంకర్ రెడ్డి, సన్నాఫ్. వెంకటరెడ్డి(35) , ఇంటి నెంబర్ 8-102 కోయగూడెం, గ్రామపంచాయతీ తాళ్లగొమ్మోరు, సారపాక, బూర్గంప హాడు మండలం అను వ్యక్తి , నాగేంద్రబాబు సన్నాఫ్ కృష్ణార్జునారావు( 27) వృత్తి: కార్ డ్రైవర్, బూర్గంపహాడ్ మండలం మసీదు రోడ్డు, సారపాక, ఇద్దరూ కలిసి నిషేధిత గంజాయిని అక్రమ రవాణా చేస్తూ జూలూరు పాడు పోలీసు వారికి 08-09-2024 న పట్టుబడగా వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కొత్తగూడెం కోర్టులో హాజరు చేయడం జరిగిందన్నారు.ప్రధాన నిందితుడైన దుగ్గంపూడి శివశంకర్ రెడ్డి గంజాయి ద్వారా సంపాదించిన డబ్బులతో తన తండ్రి దుగ్గంపూడి వెంకటరెడ్డి పేరుమీద కోయగూడెం గ్రామపంచాయతీ బూర్గంపహాడు మండలంలో ఇల్లు కట్టించాడన్నారు. తన తల్లి దుగ్గంపూడి యశోద పేరుమీద ఏపీ 09ఏ జడ్ 9868 అను నంబరు గల ఇన్నోవా కారు కొనుగోలు చేశారు.ఇతను హైదరాబాద్ గోకుల్ ఎక్స్ రోడ్డు బ్రాంచ్ కెపిహెచ్బి ఎస్బిఐ బ్రాంచ్లో సేవింగ్ అకౌంట్ , కరెంట్ అకౌంట్లను ఓపెన్ చేసి వాటి ద్వారా లావాదేవీలను నడిపారని తెలిపారు. కనుక గంజాయిని అక్రమ రవాణా చేసి సంపాదించిన డబ్బులతో ఇట్టి ఆస్తులను కొనుగోలు చేసినందున వాటిని జప్తు చేయడానికి జూలూరుపాడు సిఐ ఇంద్రసేనా రెడ్డి కాంపిటెంట్ అథారిటీ,చెన్నై ద్వారా ఫ్రీజింగ్ ఆర్డర్ తీసుకుని, దుగ్గంపూడి శివ శంకర్ రెడ్డి గంజాయి ద్వారా సంపాదించిన అక్రమ ఆస్తులను బ్యాంకు అకౌంట్ లను సీజ్ చేయడం జరిగిందన్నారు. గంజాయి



అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన వారిని జైలుకు పంపించడమే కాక వారి ఆస్తులను కూడా జప్తు చేసే విధంగా కృషి చేసిన జూలూరుపాడు సిఐ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అక్రమార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిషేధిత గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారి ఆస్తులను కూడా జప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

## యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

జీవితంలో క్రీడలు ప్రత్యేక గుర్తింపు ను తెస్తాయి

రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి దనసరి సూర్య

ములుగు ప్రతినిధి మార్చి 26(సాక్ష్యం న్యూస్)

ములుగు జిల్లా తాడ్వాయి మండలం , ఆంకంపల్లి గ్రామంలో సమ్మక్క - సారలమ్మ జాతర సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించిన యువ నాయకుడు రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క తనయుడు ధనసరి సూర్య అనంతరం వాలీబాల్ క్రీడల్లో గెలుపొందినవారికి మొదటి బహుమతిగా 10,016 /- అక్షరాల పదివేల నూట పదహారు రూపాయలు అందజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి దనసరి సూర్య గారు మాట్లాడుతూ నేటి విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు దక్కుతుందని , అదేవిదంగా నిత్యం క్రీడల్లో సాధన చేస్తే మానసిక ఉల్లాసం కలుగుతుందని విద్యార్థులంతా క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొల్లు దేవేందర్ ముదిరాజు , మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్ , బ్లాకు కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండీ ముజఫర్ , మాజీ సర్పంచ్ మంకిడి నరసింహా స్వామీ , సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ది రెడ్డి , పల్నాటి సత్యం , ముక్తి రామస్వామి , మాజీ ఎంపీటీసీ ఇర్పవడ్ల నారాయణ , మంకిడి సమ్మయ్య , ఇర్ప వెంకటేష్ , వంగరి సదానందం , అలెం రమేష్ , మాజీ ఎంపీటీసీ మంకిడి నర్సయ్య , మంకిడి రవి , ఎంపీ నర్సయ్య , యువజన కాంగ్రెస్ మండల నాయకులు మద్రి నరేష్ , గ్రామ పెద్దలు యూత్ సభ్యులు , తదితర నాయకులు పాల్గొన్నారు.



# నిప్పు కణిక చాకలి ఐలమ్మ.. అన్ని ఉద్యమాలకు ఐలమ్మే స్ఫూర్తి

### ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి

పాలకుర్తి, మార్చి 26, (సాక్ష్యం న్యూస్): వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ పోరాటాల నిప్పు కణిక అని, ఐలమ్మ అంటేనే పోరాట స్ఫూర్తి అని ప్రముఖ సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి అన్నారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆమె మొట్ట మొదటి కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, ఆమెపై రూపొందించిన డాక్యుమెంటరీని చిత్రీకరించారు. ఆ తరువాత వచ్చే నెల 2వ తేదిన చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో కాంస్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాశం యాదగిరి మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ పోరాటంలో ఆమె చూపిన తెగువ మనందరికి ఆదర్శం అని పాశం యాదగిరి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో నిత్య స్మరణీయురాలు ఐలమ్మ. బహుజనులు పెద్ద ఎత్తున ఉ ద్యమంలో భాగస్వామ్యం కావటానికి ఆమెనే స్ఫూర్తి. ఉద్యమ పోరాటాల్లో మహిళల పాత్ర అసమానమైనది అని చాటి చెప్పిన యోధురాలు ఐలమ్మ. ఆ మహనీయురాలిని స్మరించుకోవటం గొప్ప అవకాశం అని పాశం యాదగిరి అన్నారు. ఐలమ్మ పోరాట ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పాలన సాగాలని డిమాండ్ చేశారు. బడుగులు, బలహీన వర్గాలకు ఐలమ్మ చరిత్రను తెలపాలి అన్నారు. చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ఏర్పడ్డాక.. ఐలమ్మ జీవిత చరిత్రను పాఠశాల విద్యలో పాఠ్యాంశంగా చేర్చారని, వారి విగ్రహాలను అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడమే కాదు వారి చరిత్రను ప్రతి ఒక్క విద్యార్థికి తెలిసేలా... చర్యలు తీసుకోవాలన్నారు. ఐలమ్మ ఆకాంక్షలను నిత్యం ముందుకు తీసుకెళ్లటంలో, పేదలు, బడుగుల కోసం పరితపించిన ఐలమ్మ ఆశయాలను కొనసాగించటమే ఆమెకు మనమిచ్చే ఘన



నివాళి అని పాశం యాదగిరి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంటరీ నిర్మాత డా.రవికాంత్, దర్శకురాలు డా. సంధ్య, సోమనాథ కళా పీఠం అధ్యక్షులు డా.రాపోలు సత్యనారాయణ, డా. మార్గం లక్ష్మీ నారాయణ, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు, సామాజిక ఉద్యమకారులు మాచర్ల సారయ్య, గుమ్మడి రాజుల సాంబయ్య, గూడూరు లెనిన్, మార్గం సాయి సందీప్ తేజ, ఈదునూరి మదార్, సంగి వెంకన్న యాదవ్, చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులు చిట్యాల మంజుల, చిట్యాల యాకయ్య, చిట్యాల సంపత్, చిట్యాల శ్వేత, చిట్యాల కొండయ్య, చిట్యాల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ బాపూజీ గ్రంధాలయం ఎదుట బీఈడీ అభ్యర్థుల ఆందోళన

కోదాడ మార్చి 26 (సాక్ష్యం)

ఉపాధ్యాయ ఖాళీల భర్తీలో స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని బిఈడి అభ్యర్థుల నియోజకవర్గ అధ్యక్షుడు శివాజీ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. కోదాడ పట్టణ పరిధిలోని బాపూజి శాఖ గ్రంధాలయం ఎదుట బుధవారం పదోన్నతుల ప్రక్రియకు వ్యతిరేకంగా అభ్యర్థులు నిరసనకు దిగారు. సీనియర్ ఎస్జీటీ టీచర్లకు 70శాతం మేరా



పదోన్నతులు కల్పించడంతో బీఈడి అభ్యర్థులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. టీచర్ పోస్టుల ఖాళీలాల్లో 30 శాతం మాత్రమే నేరుగా భర్తీ చేస్తూ, 70 శాతం ఖాళీలు పదోన్నతులు కల్పిస్తుండం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ రాష్ట్రంతో సహా ఇతర రాష్ట్రాల మాదిరిగా 70 శాతం స్కూల్ అసిస్టెంట్ పోస్టులను బీఈడీ అభ్యర్థులతోనే నింపుతున్నట్లుగా మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని కోరారు. పదోన్నతుల అంశంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుని బీఈడీ అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. బీఈడీ అభ్యర్థులు రాంబాబు, శ్రీను, సందీప్, నరేష్, శోభ, సారిక, సుమ, తులసి, రమేష్ శ్రీరాములు, శ్రీకాంత్, రామారావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత

కోదాడ మార్చి 26 (సాక్ష్యం)

పట్టణంలోని జి-పెప్ సర్వీసెస్ ఆఫీస్ నందు వాసవి క్లబ్ నాయకుడు పైడిమర్రి రామారావు భార్య శారద పెళ్లిరోజు సందర్భంగా పేద ఆర్యవైశ్య ఆర్యవైశ్య కుటుంబానికి బియ్యం 25 కిలోలు, కిరాణా సరుకులు పంపిణీ జరిగింది జరిగింది. పైడిమర్రి సతీష్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సేగు



శ్రీనివాసరావు, వాసవి క్లబ్ విజయం ప్రెసిడెంట్ జల్లా జనార్ధన , వాసవి క్లబ్ పొగరుగొండ ప్రెసిడెంట్ ఓరుగంటి శ్రీనివాసరావు , ఎర్ర కోటేశ్వర రావు , వెంపటి ప్రసాద్ , చండూరు నాగమల్లేశ్వర , రంగా కోటి , హు జూర్నగర్ వాసవి క్లబ్ ఉప్పల రామ్ నరేష్ , సాయి , కనుమలపూడి శ్రీహరి , పత్తి నరేంద్ర పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల అకాల మరణం క్రైస్తవ లోకానికి తీరనిలోటు

కోదాడ మార్చి 26 (సాక్ష్యం)

స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో పాస్టర్ ప్రవీణ్ పగడాల క్రైస్తవ



నాయకుల అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామని కోదాడ నియోజకవర్గం యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ వి ఏసయ్య బుధవారం అన్నారు. యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు కోర్ కమిటీ చైర్మన్ లూకా కుమార్ సూర్యాపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్ జీర్ అబ్రహం నియోజకవర్గం కోఆర్డినేటర్ సుందర్ రావు శాంత వర్ధన్ పట్టణ అధ్యక్షులు ప్రభుదాస్ కోఆర్డినేది కొరకు సెక్రటరీ రాజేష్ యూత్ లీడర్ రాహుల్ కోటయ్య విజయానంద్ మోజస్ పాల్గొన్నారు.

## బొబ్బిళ్ళ కనకయ్య- లక్ష్మమ్మ 35వ వర్ధంతి సందర్భంగా అమ్మ నాన్న అనాధాశ్రమంలో అన్నదానం

చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన బొబ్బిళ్ళ కనకయ్య- లక్ష్మమ్మ 35వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు, కుమార్తెలు, మనవళ్లు మనవరాళ్లు



చౌటుప్పల పట్టణ కేంద్రంలోని అమ్మానాన్న అనాధాశ్రమంలో 600 మంది అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మా నాన్న, అమ్మ 35వ వర్ధంతి సందర్భంగా అనాధలకు అన్నదానం చేయడం మా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిళ్ళ కనకయ్య కుమారులు బొబ్బిళ్ళ శ్రీరాములు, బొబ్బిళ్ళ ధణేష్, బొబ్బిళ్ళ వెంకటేశం, వారి మనవళ్లు బొబ్బిళ్ళ కాళేశ్వర్, బొబ్బిళ్ళ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం అయ్యేవరకు పోరాటం

### జర్నలిస్టుల సంక్షేమమే జెండా, ఎజెండా

### టి యు డబ్ల్యు జే (ఐ జె యు ) రాష్ట్ర అధ్యక్షులు కే. విరహత్ అలి

కొండమల్లేపల్లి మార్చి 26 సాక్ష్యం న్యూస్ : తెలంగాణ లోని జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సంఘం పోరాటం చేస్తుందని, జర్నలిస్టుల సంక్షేమమే జెండా



ఎజెండాని టి యు డబ్ల్యు జే (ఐ జె యు ) రాష్ట్ర అధ్యక్షులు కే. విరహత్ అలీ అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా చండూరు మండల కేంద్రంలో స్థానిక రాజశ్రీ బ్యాంకెట్ హాల్లో జరిగిన జిల్లా యూనియన్ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారుప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా పని చేసే జర్నలిస్టులు నిత్యం ఒత్తిడి, సవాళ్లను ఎదర్కోవాల్సి ఉ ంటుందన్నారు.

వారికి ఆరోగ్య రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. విలేకరుల ఇళ్ల స్థలాల విషయమై నివేదికలు అందించినట్లు తెలిపారు. భారతదేశంలో జర్నలిస్టుల సంక్షేమం కోసం 70 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏకైక సంఘం టియుడబ్ల్యూజే - ఐజేయు అన్నారు. సంఘం ఆవిర్భవించిందే జర్నలిస్టుల సంక్షేమం కోసం అని, నాటి నుండి నేటి వరకు జర్నలిస్టులకు ఎన్నో సంక్షేమ ఫలాలు అందించడం కోసం రాజీలేని పోరాటాలు చేసిన సంఘముగా నేడు ఈ సంఘం పనిచేస్తుంది అన్నారు. నేడు జర్నలిస్టులకు అందుతున్న అక్రిడేషన్, ఆరోగ్య భీమా, ఇండ్ల స్థలాలు మొదలైన సంక్షేమ ఫలాలు కేవలం టియుడబ్ల్యూజే - ఐజేయు పోరాటాల ఫలితమేనని తెలిపారు. ఇంకా పూర్తిగా జర్నలిస్టులకు , వారి కుటుంబాలకు యాజమాన్యాల నుండి రక్షణ లేకున్నా తమ సంఘం పోరాటాల ద్వారా జర్నలిస్టులను అన్ని విధాలుగా ఆదుకునే విధంగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటాల కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలియజేశారు. తమ సంఘం ఇచ్చే పిలుపులో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, అన్ని రకాల కమిటీలు బాధ్యతాయుతంగా పనిచేయాలని అందుకు రాష్ట్ర సంఘం నుండి అన్నివేళలా





అండదండలు ఉంటాయని ఆయన తెలిపారు.

జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమల నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, దోటి శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి కేసాని శ్రీధర్ రెడ్డి, జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యం .యాదగిరి, ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వి చంద్రశేఖర్ రెడ్డి, వి వెంకట్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు ఎరుకల వంశీ, దేవరకొండ డివిజన్ అధ్యక్షులు గిరిధర్ రావు, సభ్యులు ఎం. శ్రీనివాస్ రెడ్డి, బి. శ్రీనివాస్ యాదవ్, చండూరు మండల విలేకరులు రాపోలు ప్రభాకర్, సంగేపు మల్లికార్జున్, నల్ల స్వామి, ఆడెపు శంకర్, సంగేపు మల్లేష్, రవీంద్ర చారి, ఆకుల రఘుమయ్య, ముత్యాలు, ముడుపు శ్యామ్ రెడ్డి, మహేశ్వరం సతీష్, వెంకన్న, నక్క శ్రీనివాస్, ఇదం గణేష్, జక్కల నాగరాజు, దోటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల మండలంలో పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### 20 లక్షల ఎన్ అర్ జి ఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

చిట్యాల మార్చి 26(సాక్ష్యం):



చిట్యాల మండలంలోని వనిపాకల, గుమ్మల్ల బావి, ఎలికట్టే గ్రామాలలో 20లక్షల ఎన్ ఆర్ జి ఈ ఎస్ నిధులతో పలు సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి లు శంకుస్థాపన చేశారు. ఏం సి చైర్మన్ పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నదని ప్రతి గ్రామాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ ఎంసీ చైర్మన్ కాటం వెంకన్న,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న మల్లయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దామనూరు పృథ్వి,ఏర్పుల పరమేష్, వనిపాకల మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ మహిపాల్ రెడ్డి, కట్టగూరి మల్లేష్,కోసనం అశోక్,అద్దెల లింగారెడ్డి, అద్దెల నర్సిరెడ్డి,గుత్తా యాదగిరి రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ ఎల్లయ్య, నాగార్జున యాదగిరి,కొండ కింది వెంకటరెడ్డి, పంచాయతీ రాజ్ ఏ ఈ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కిట్స్ లో ముగిసిన శిక్షణ తరగతులు

కోదాడ మార్చి 26 (సాక్ష్యం)

కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో జావా ప్రోగ్రామింగ్ పై మూడు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి గాంధీ బుధవారం తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు ట్రైనర్ గా వచ్చినటువంటి రాకేష్ జావా ప్రోగ్రామింగ్ పై



విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ జావా ప్రోగ్రాం వలన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేయడం జరిగింది. కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు విభాగాధిపతురాలు డాక్టర్ స్రవంతి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో బడి బాట

చిట్యాల మార్చి 26(సాక్ష్యం):

చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం సబిహా ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బడిఈడు వయస్సు గల బాలబాలికలను వచ్చే విద్యా సంవత్సరం 2025-26 పాఠశాలలో




చేర్పించుటకు ఇల్లు ఇల్లు తిరిగి తల్లితండ్రులను కలిసి బడిఈడు పిల్లలను బడికి పంపాలని పాఠశాలలో చేరిన విద్యార్థులకి మంచి విద్యని అందించి ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం సబిహ,అమ్మ ఆదర్శ పాటశాల కమిటీ చైర్మన్ శ్రీమతి వలిగొండ సునీత, పంచాయతీ సెక్రటరీ మల్లేష్, ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, గోపాల్ రెడ్డి, చంద్రా రెడ్డి, నర్సయ్య, వహీద్, లీలావతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల తనిఖీ

### ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసూతి నమోదు పెంచాలి

చిట్యాల మార్చి 26(సాక్ష్యం)

చిట్యాల మండలం వెలిమినెడు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్,టూర్



డైరీ,మందుల రిజిస్టర్, అవుట్ పేషెంట్ రిజిస్టర్,మాత్రలు నిలువచేసే గదిని,రక్త పరీక్షలు జరిపే గది,ప్రసూతి గది లను పరిశీలించి పలు సూచనలు చేశారు.గర్భిణీ స్త్రీల ప్రసూతి లను ప్రైవేటు హాస్పిటల్ లో తగ్గించి ప్రభుత్వ ఆసుపత్రిలో పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఎల్లవేళలా వైద్య సేవలు అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు. చిట్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్ ఓ డా.వేణుగోపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఉబ్బు నరసింహ, సత్య నరేష్, సిహెచ్ఓ లు నరసయ్య,చక్రవర్తి సూపర్వైజర్లు శ్యామల, లక్ష్మి, వెంకటరమణమ్మ,ఫార్మసిస్ట్ సూపర్వైజర్ వీరారెడ్డి,స్టాఫ్ నర్సులు ప్రసన్న కుమారి, ఫార్మసిస్టులు హేమ, వరలక్ష్మి, త్రివేణి ఎంఎల్ హెచ్పీ డాక్టర్ లక్ష్మి,ల్యాబ్ టెక్నీషియన్స్ పద్మావతి,ఏఎన్ఎమ్స్, ఆశా లు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

కోదాడ మార్చి 26 (సాక్ష్యం)
ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తూ ఆటోలను నిర్లక్ష్యంగా నడిపిన డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామనీ ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ హెచ్చరించారు.



పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ట్రాఫిక్ ఎస్సై అవగాహన కల్పించారు. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ఆటోలను కట్టడి చేసేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏఎస్ఐ ఖయ్యూం, సిబ్బంది పాల్గొన్నారు.

## 108 వాహనంలో సుఖ ప్రసావం..

నారాయణఖేడ్ మార్చ్ 26 ( సాక్ష్యం న్యూస్ )
నారాయణఖేడ్ మండలంలోని చెప్తా గ్రామం షెరి తాండకు చెందిన మలావత్ శోభ భర్త సురేందర్ 20 సంవత్సరాలు పురిటి నొప్పులు రావడంతో



108 కు సమాచారం ఇచ్చారు సమాచారం అందుకున్న సిబ్బంది వెంటనే బయలుదేరారు ఆసుపత్రికి తీసుకొని వెళ్లే మధ్య మార్గంలో నొప్పులు అధికం కావడంతో చక చక్రంగా వ్యవహరించిన 108 వాహన సిబ్బంది ఈ ఏంటి శంకర్ నాయక్ పైలెట్ ప్రతాప్ కుమార్ ఈ ఆర్ సి పి డాక్టర్ సలహా తీసుకొని డెలివరీ చేశారు శోభ పన్నింటి ఆడపిల్లను జన్మనిచ్చింది తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని శంకర్ నాయక్ తెలిపారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి సమాచారం ఇచ్చారు.

## మరిపెడ ఎస్ఐ సంతోష్ వాహనాల తనిఖీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 26 సాక్ష్యం న్యూస్:
మరిపెడ మండలం సాయిబాబా గుడి వద్ద ఎస్ఐ సంతోష్ తమ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎవరైతే



వాహనదారులు మోటార్ వాహన చట్టం ను అతిక్రమించి వాహనాలను నడుపుతున్న వ్యక్తులతో పాటు, సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు ఫైన్ లు విధించి వారికి కౌన్సిల్ ఇచ్చారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహనం యొక్క రికార్డులను కచ్చితంగా తమ వెంట తెచ్చుకోవాలని వాహనదారులకు సూచించారు. అలా కాకుండా వాహన చట్టాలను అతిక్రమించిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## పోలీసులు నిర్లక్ష్యం

### 500 బదులు పదిలక్షల ఫైన్
### కోర్టు సమన్లతో ఖంగుతిన్న విద్యార్థి

గాంధీనగర్,మార్చి 26(సాక్ష్యం):
సాధారణంగా హెల్మెట్ పెట్టుకోకుండా పోలీసులకు దొరికితే 500 నుంచి 1000 రూపాయల వరకు ఫైన్ ఉంటుంది. కానీ, ఓ విద్యార్థికి మాత్రం పోలీసులు ఏకంగా 10 లక్షల రూపాయల ఫైన్ వేశారు. అంత పెద్ద మొత్తంలో ఫైన్ పడటం చూసి అతడు షాక్ అయ్యాడు. ఈ సంఘటన అహ్మదాబాద్‌లో ఆలస్యంగా వెలుగుచూసింది. ఆ వివరాల్లోకి వెళితే.. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన అనిల్ హాదియా. అనే లా విద్యార్థి బైకు మీదే లా కాలేజీకి వెళుతూ ఉంటాడు. గతేడాది ఏప్రిల్ నెలలో కూడా హెల్మెట్ లేకుండా బైకు నడుపుకుంటూ కాలేజీకి వెళుతూ ఉన్నాడు. శాంతిపుర ట్రాఫిక్ సర్కిల్ దగ్గర ట్రాఫిక్ పోలీసులకు దొరికాడు. దీంతో పోలీసులు అతడికి ఫైన్ వేశారు. కొద్దిరోజుల తర్వాత అతడి ఇంటికి కోర్టు సమన్లు వచ్చాయి. సమన్లు చదివి షాక్ అయ్యాడు. హెల్మెట్ లేకుండా బైకు నడిపినందుకు గాను..అక్షరాలా 10,00,500 రూపాయలు కట్టాలని అందులో ఉంది. అనిల్‌కు ఏం చేయాలో అర్థం కాలేదు. దీంతో అతను అనిల్‌ను మెట్రో పాలిటన్ కోర్టుతో పాటు పోలీస్ కమిషనర్ దగ్గరకు తీసుకెళ్లాడు. అనిల్ అక్కడ తన గోడు వెల్లబోసుకున్నాడు. పోలీస్ కమిషనర్ ఈ ఘటనపై ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. 500 రూపాయలకు బదులుగా 10,00,500 రూపాయలు అని తప్పుగా పడినట్లు తేలింది. దాన్ని సరిచేస్తామని అధికారులు అనిల్‌కు భరోసా ఇచ్చారు. దీంతో అనిల్ ఊపిరి పీల్చుకున్నాడు.

# మున్సిపాలిటీలో పన్నుల భారాన్ని తగ్గించాలి..!

### సిపిఐ (ఎం) మండల కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 26 సాక్ష్యం న్యూస్:
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ లో పెంచిన పన్నుల భారాన్ని తగ్గించాలని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని జరిగిన మండల కమిటీ సమావేశంలో వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న మరిపెడను ఏకంగా మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం తదనంతరమే తన స్వార్థ రాజకీయాల కోసం పన్నులు పెంచడం తో కొంతమందికి భారంగా మారిందని వీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు.
రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పన్నులు పెంచడంతో పట్టణ ప్రజలు తట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని తెలిపారు. 500 జనాభా కలిగిన తండాలను తండ పంచాయతీలు చేయకుండా మున్సిపాలిటీలో యాడ్ చేసి తండాలను పట్టణ కేంద్రాలను ఒకే కోణంతో చూడడం సరైనది కాదన్నారు. 2017 ఏర్పడిన మున్సిపాలిటీ తండాలలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడనే ఉన్న చందంగా ఉందని ఆరోపించారు. అంతేగాక గతంలో వచ్చిన నిధులు మున్సిపాలిటీకి ఖర్చుపెట్టిన వివరాలను బహిర్గతం చేయాలని అధికారులను కోరారు. మున్సిపాలిటీ వచ్చిన నిధులన్నీ అభివృద్ధి చేయకుండానే ఎవరి జేబులోకి వెళ్ళాయో పట్టణ ప్రజలందరికీ తెలుసన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి పెంచిన ఇంటి పన్ను ఆదాయ పన్ను భారాన్ని తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇది ఇలా ఉంటే పట్టణంలో కొన్ని వార్డులలో మంచినీటి కొరత ఏర్పడుతుందని మిషన్ భగీరథ నీరు పూర్తిస్థాయిలో అందటం లేదని అధికారులు స్పందించి తాగునీటి కొరత లేకుండా చూడాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజయ్య, మండల కమిటీ సభ్యులు కందాల రమేష్, కొండ ఉప్పలయ్య, బోడపట్ల రాజశేఖర్, దొంతు మమత, తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతి సేవా సమితి సేవలు అన్ని వర్గాల ప్రజలకు ఏంతో మేలును చేకూరుస్తున్నాయి

### మెడికల్ ఆఫీసర్ గుగులోత్ రవి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 26 సాక్ష్యం న్యూస్
ప్రగతి సేవా సమితి సేవలు అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలును చేకూరుస్తున్నాయని మరిపెడ మండల మెడికల్ ఆఫీసర్ గుగులోత్ రవి అన్నారు.బుధవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తానంచర్లలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ, ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించారు.
ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల మెడికల్ ఆఫీసర్ గుగులోత్ రవి, ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ లు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంప్ ను ప్రారంభించారు.
ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రగతి సేవా సమితి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆర్థిక అక్షరాస్యతతోపాటు నెలకు నాలుగు ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాలు నిర్వహిస్తున్నామని , వీటితోపాటు కుటుంబాల సర్వే ద్వార వివిధ రకాల రోగులను గుర్తించి మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కోసం వృత్తి నైపుణ్య శిక్షణనిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. శిబిరంలో 96 మందిని పరీక్షించగా 42 మంది ఆపరేషన్ కు ఎంపిక జరిగిందని వారిని హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి కి ఆపరేషన్ కోసం పంపామని తెలిపారు.



ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి, జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు, తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ చెడుపాక వెంకన్న,మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, నర్సింహులపేట మండల కో ఆర్డినేటర్ దుడ్డేల సుస్మిత, శంకర కంటి ఆసుపత్రి ప్రోగ్రాం ఆఫీసర్ అమర్నాథ్, ప్రగతి సేవా సమితి తానంచర్ల ఏరియా కో ఆర్డినేటర్ తప్పెట్ల సతీష్, అబ్బాయిపాలెం కో ఆర్డినేటర్ జినక కృష్ణమూర్తి,మరిపెడ కో ఆర్డినేటర్ బాశిపంగు వీరబాబు,మరిపెడ టౌన్ కో ఆర్డినేటర్ బోడ తుల్సా నాయక్, యల్లంపేట కో ఆర్డినేటర్ నలబోత్ విజయ, చిల్లంచర్ల కో ఆర్డినేటర్ అలువాల మంజుల, గాలివారిగూడెం కో ఆర్డినేటర్ ఈదుల మహేశ్వరి, తాళ్ళఊకల్ కో ఆర్డినేటర్ మట్టే మహబూబ, అమృనాయక్ తండా కో ఆర్డినేటర్ ఏడేళ్లి సునీత, శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, మండల నలుమూలల నుండి కంటి రోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

### ఆనాడు మాకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదు
### రేవంత్ మంచోడు కాబట్టే..మీరు మాట్లాడుతున్నారు
### అసెంబ్లీలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఘాటు విమర్శలు

హైదరాబాద్,మార్చి26(సాక్ష్యం):
అధికారంలో ఉన్న పదేళ్లు బీఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. ఆనాడు విపక్ష సభ్యులను కనీసం మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వలేదన్నారు. అంతేగాకుండా విపక్షమే లేకుండా చేయాలని కుట్ర చేశారని మండిపడ్డారు. తెలంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టే బీఆర్ఎస్ నేతలు ఇంకా ప్రశాంతంగా ఫామ్ హౌజ్‌లో ఉన్నారని లేదంటే.. నిన్నటి దాకా ఒక లెక్క ఇప్పటి నుంచి ఒక లెక్క అనేలా పరిస్థితి ఉండేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో 8 వేల హత్యలు.. లక్ష దొంగతనాలు జరిగాయని.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన అహంకారంతో సాగిందని.. తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలన అధికార దుర్వినియోగానికి ఉదాహరణ అని అన్నారు. పోలీస్ అధికారులు కూడా బీఆర్ఎస్ అధికార దాహానికి బలయ్యారని.. బీఆర్ఎస్ పెద్దలు చెప్పిన అందరి ఫోన్లు ట్యాప్ చేసి ఇప్పుడు ఇబ్బందుల్లో చిక్కుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ చేయించిన పాపాలతో పోలీసులు విదేశాలకు పారిపోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ పోలీసు వ్యవస్థను దారుణంగా వాడుకుందని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలపైనా తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్ పీసీసీ పదవిని రూ. 50 కోట్లకు కొన్నడని కోమటి రెడ్డి అన్నాడని కెటిఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపై కోమటి రెడ్డ రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షం లేకుండా చేసిన బీఆర్ఎస్.. ఇప్పుడు మాకు నీతులు చెప్తున్నారని ఎద్దేవ చేశారు. ఎన్నో తప్పుడు నిర్ణయాలు తీసుకుని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. మీకు నాయకుడే లేడు.. సభకు రావడమే మానేశారని తెలిపారు. ప్రజల సమస్యలు చెప్పడానికి సభకే రావడం లేదు. రేవంత్ రెడ్డి మంచోడు కాబట్టి మీరు ఇంకా ఫామ్ హౌస్ లో ప్రశాంతంగా ఉన్నారు.
లేకుంటే నిన్నటి నుంచి ఒకలెక్కా.. ఇవాళ్టి నుంచి ఇంకో లెక్క అన్నట్టు ఉండేది.సైరన్ సప్పుడు లెకుండా తిరుగుతున్నారు కాబట్టి వాళ్ళు అంత పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ లీడర్లు అందరి ఫోన్లు ట్యాప్ చేసి అధికార దాహానికి బలై పోయారు. అహంకారంతో సాగింది బీఆర్ఎస్ పాలన.. మేము ఆరుగురం ఉన్నప్పుడు మా గొంతు నొక్కారు. సభ మీ సొంతమా అని అడిగారు. ఇప్పుడు నేను అడుగుతున్న.. సభ మీ సొంతమా మరి.. వచ్చినప్పటి నుండి ఒకటే గొడవ.. మీ గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది.. ఆ టైమ్ ప్రజల కోసం కేటాయిస్తే చాలు అని రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు.

## అప్సర హత్యకేసులో పూజారి సాయికృష్ణకు జీవితఖైదు

హైదరాబాద్, మార్చి26(సాక్ష్యం): సరూర్‌నగర్ అప్సర హత్య కేసులో పూజారి సాయికృష్ణకు జీవత ఖైదు విధించింది రంగారెడ్డి కోర్టు. అప్సరను ప్రేమంచి.. పెళ్లి చేసుకుంటానని నమ్మించి.. మోసం చేశాడు పూజారి. అప్సరతో నాలుగేళ్లపాటు ప్రేమయాణం సాగించాడు. పెళ్లి చేసుకోమని వెంటపడటంతో.. శంషాబాద్ ప్రాంతంలో హత్య చేసి.. మ్యాన్‌హోల్‌లో మృతదేహాన్ని పడేశాడు. ఈ కేసులో రంగారెడ్డి కోర్టు నేడు తీర్పు వెల్లడించింది. అతడికి జీవిత ఖైదుతో పాటు.. సాక్ష్యాలను తారుమారు చేసినందుకు అదనంగా మరో ఏడేళ్ల జైలు శిక్షను కూడా విధించింది. వీటితో పాటు.. అప్సర కుటుంబానికి రూ.10 లక్షలు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. తమిళనాడుకు చెందిన అప్సర డిగ్రీ పూర్తి చేసింది. నటన, మోడలింగ్‌పై ఆసక్తితో ఆమె పలు తమిళ చిత్రాల్లో నటించింది. సినిమా అవకాశాల కోసం ఆమె 2022 ఏప్రిల్‌లో హైదరాబాద్‌కు వచ్చింది. కాశీలోని తన తండ్రి ఒక ఆశ్రమంలో పనిచేస్తున్నారు. తల్లితో కలిసి ఆమె సూరూర్‌నగర్‌లోని ఒక ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. ఆమె తల్లి ఒక ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండగా.. అప్సర దేవాలయాలకు తరచూ వెళ్తూ ఉండేది. ఆ సమయంలోనే అక్కడ పూజారి సాయికృష్ణతో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో వారిద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగింది. అది కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది. తనను పెళ్లి చేసుకోవాలని సాయిపై అప్సర ఒత్తిడి తెచ్చింది. పెళ్లి చేసుకుంటే సరి.. లేదంటే ఇద్దరి మధ్య సంబంధాన్ని భయటపెడతానంటూ ఆమె బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసులు చెప్పారు. ఈ విషయం భయటపడితే పరువు పోతుందని భావించిన సాయి.. హత్యకు ప్లాన్ చేశాడు. నాలుగు సార్లు హత్యకు ప్లాన్ చేసినా.. వర్కౌట్ కాలేదు. ఐదోసారి 2023 జూన్ 3వ తేదీన .. కోయంబత్తూరు వెళ్తున్నట్లు.. విమాన టికెట్లు కూడా తీసుకున్నానని నమ్మించాడు. దీంతో ఆమె తమ లగేజీతో సహా ప్రయాణానికి సిద్ధం అయింది. ఆమె తల్లికి శంషాబాద్‌లో దించి వస్తానని చెప్పి తన కారులో తీసుకెళ్లాడు. అక్కడ రాత్రి 11 గంటల సమయంలో.. సుల్తాన్‌పల్లిలోని గోశాల వద్దకు వెళ్లారు. అక్కడ కొంతసేపు గడిపారు. అక్కడే అతడు ఆమెకు కంటపడకుండా.. బెల్లం దంచే రాయిని తన కారులో వేశాడు. జూన్ 4 తెల్లవారు జామున.. గోశాల సమీపంలోని నర్కుడలోని ఓ వెంచర్ వద్దకు చేరారు.

# బీఆర్ఎస్ పార్టీపై ఉన్న కోపాన్ని రైతులపై చూపిస్తారా?

### నీరుఅందక అష్టకష్టాల్లో రైతులు : మాజీ మంత్రి నీరంజన్‌రెడ్డి
### ఎండిపోయిన పంటలను పరిశీలించిన మాజీమంత్రి

జోగులాంబ గద్వాల, మార్చి26(సాక్ష్యం):
కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్‌పై ఉన్న కోపాన్ని రైతులపై చూపిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలో ఎండిన పంట పొలాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. యాసంగిలో రాష్ట్రంతోపాటు జోగులాంబ గద్వాల జిల్లాలోని నెట్టెంపాడు ప్రాజెక్టు పరిధిలో పంటలు ఎండుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదని నిరంజన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం సమావేశం నిర్వహించకుండా యాసంగి పంటల ప్రణాళిక రూపొందించిందని చెప్పారు. వరంగల్ డిక్లేషన్‌లో రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రైతు భరోసాను మూడు ఎకరాలతోనే బందు చేసిందని అన్నారు. రుణమాఫీపై ముఖ్యమంత్రి ఒట్లు వేసి అటు దేవుళ్లను, ఇటు రైతులను నిండా మోసం చేశాడని ఆరోపించారు. ఏడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల నుంచి వ్యతిరేకతను మూటగట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రేలంపాడు రిజర్వాయర్‌లో నాలుగు టీఎంసీల నీటిని నిలువ చేసుకోలేని పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ యాసంగిలో రైతులు ప్రభుత్వం, అధికారుల మాటలు విని పంటలు సాగు చేస్తే.. ఆ పంటలకు ప్రస్తుతం నీరులేక ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే వారికి నష్టపరిహారం చెల్లించాలని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆర్డీఎస్ పరిధిలో గత 50 ఏళ్ల కాలంలో ఏనాడు కూడా ఇలాంటి పరిస్థితి కనిపించ లేదని మాజీ మంత్రి అన్నారు. ప్రస్తుతం ఆర్డీఎస్ కింద 47,000 ఎకరాలలో రైతులు వివిధ పంటలు సాగుచేశారని, ప్రస్తుతం పది రోజులుగా నీరు నిలిచిపోవడంతో పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని చెప్పారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఇక్కడి రైతుల పొలాలకు నీరు ఇచ్చి పంటలను కాపాడలేక పోయారని వాపోయారు. ముఖ్యమంత్రి తన సీటును కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంటే నీటిపారుదల మంత్రి రైతుల బాగోగులు పట్టించుకోకుండా ఆ సీటుపై కన్నేశాడని అన్నారు. పాలమూరు జిల్లా మంత్రికి కక్షలు కార్పణ్యాలపై ఉన్న శ్రద్ధ రైతుల పంటలను కాపాడడంలో లేదని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీయే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందని, అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేయించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఓవైపు పంటలు ఎండిపోయి రైతులు ఇబ్బందులు పడుతుంటే వారిని పరామర్శించడానికి కూడా ఈ నాయకులకు తీరిక లేదని విమర్శించారు. పదేళ్లలో ఎప్పుడు కూడా రైతుల పంటలు ఎండకుండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాపాడితే.. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంటలు ఎండడానికి కారణమయ్యాడని ఆరోపించారు. ప్రస్తుతం రైతులకు జరిగిన నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారని మాజీ మంత్రి ప్రశ్నించారు. కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి నాలుగు టీఎంసీల నీటిని విడుదల చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని రైతుల పంటలు కాపాడాలని మాజీ మంత్రి కోరారు.



## మంచినీటి ఎద్దడి లేకుండా చర్యలు

ఏలూరు,మార్చి26(సాక్ష్యం): జిల్లాల్లో ఈ వేసవిలో ఎక్కడా కూడా తాగునీటి ఇబ్బంది అనే మాట లేకుండా చర్యలకు ఉపక్రమించారు. అవసరమైతే ప్రత్యేక మోటర్లు ద్వారా నీటిని చెరువుల్లోకి మళ్లించాలని ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో తహశీల్దార్లు ప్రజల దాహార్తి తీర్చడానికి ప్రత్యేక చలివేంద్రాలు నెలకొల్పాలని కలెక్టర్ ఆదేశించారు. వేసవిలో సాధ్యమైనంత వరకు ప్రజలు సుదూర ప్రయాణాలను ఉదయం వేళల్లో, లేదా సాయంత్రం వేళల్లో మాత్రమే చేయాలి తప్ప మండు వేసవిలో ప్రయాణాలు చేయవద్దని సూచించారు. జిల్లాలో రబీ పంట చేతికొచ్చిన దృష్ట్యా రైతులకు పూర్తిస్థాయిలో గిట్టుబాటు ధర కల్పించడానికి కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. అగ్నిమాపక యంత్రాలు పూర్తి కండీషన్‌తో ఉంచాలన్నారు.

## జడ్పీటిసి ఖాళీల భర్తీ తరవాతే ఎన్నిక

### కడప జడ్పీటిసి పై హైకోర్టులో పిటిషన్

అమరావతి,మార్చి26(సాక్ష్యం): ఉమ్మడి కడప జిల్లా.. జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నిక వివాదం ఇప్పుడు హైకోర్టు వరకు చేరింది.. జడ్పీ చైర్మన్ ఎన్నికను వాయిదా వేయాలంటూ గోపవరం జడ్పీటీసీ జయరాం రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కడప జిల్లాలో ఖాళీగా ఉన్న రెండు జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించాలని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే, ఈ నెల 27న జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఖాళీగా ఉన్న 2 స్థానాలకు ఎన్నికలు జరపకుండా చైర్మన్ ఎన్నిక జరపడం వల్ల తాను నష్టపోతున్నట్లు– అఫిడవిట్‌లో పేర్కొన్నారు. తాను జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికలలో పోటీ– చేయనున్నానని.. ఖాళీగా ఉన్న స్థానాలకు ఎన్నికలు జరగకపోవడం వల్ల తనకు నష్టం జరుగుతున్నట్లు– ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఖాళీగా ఉన్న పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకుండా, జడ్పీ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వడంపై ఆయన సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.. జడ్పీ చైర్మన్ ఎన్నికపై ఎన్నికల సంఘం ఇచ్చిన నోటిఫికేషన్ ను వాయిదా వేయాలని అందులో పేర్కొన్నారు. టీ–డీపీ జడ్పీ చైర్మన్ రేస్ లో లేదని అంటూనే మరో ప్రక్క టీ–డీపీ జడ్పీటీసీ జయరాం రెడ్డి హైకోర్టులో పిటిషన్ వేయడంపై మరోమారు ఉత్కంఠ నెలకొంది. అయితే, టీడీపీ జడ్పీటీసీ జయరాం రెడ్డి వేసిన పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరగనుంది.

## పారదర్శకంగా వృత్తి పన్ను వసూళ్లు

**ఏప్రిల్ 1 నుంచి వృత్తి పన్ను వసూలు**
**రాష్ట్ర పన్నుల జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్**

విజయవాడ,మార్చి 26(సాక్ష్యం): వృత్తి పన్ను వసూళ్లను సరళీకృతం చేసి మరింత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందని విజయవాడ 1, 2 డివిజన్ వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వాణిజ్య పన్నుల శాఖ ద్వారా వృత్తి పన్నుదారుల నుంచి పన్నుల వసూలును పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వృత్తి పన్ను వసూలు బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్య పన్నుల శాఖకు అప్పగించడం జరిగిందని వెల్లడించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వృత్తి పన్ను వసూళ్లను వాణిజ్య పన్నుల శాఖకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం.63 జారీచేసిందని, ఇది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుందన్నారు. వివిధ వర్గాలకు చెందిన వేతన జీవులు, వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు వారికి నిర్దేశిరచిన రేట్ల ప్రకారం వృత్తి పన్ను చెల్లించాల్సి ఉంటు–ందన్నారు. దుకాణ యజమానులు, రూ. 10 లక్షల కంటే అధిక వార్షిక టర్నోవర్ ఉన్న జీఎస్టీ పన్ను చెల్లింపుదారులు వృత్తి పన్ను చెల్లించాల్సి ఉంటుందన్నారు. వాణిజ్య, వ్యాపార, పారిశ్రామిక సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు నెలకు రూ. 15 వేల కంటే ఎక్కువ జీతం చెల్లిస్తున్న యజమానులు ఉద్యోగుల తరపున ప్రభుత్వానికి వృత్తి పన్ను చెల్లించాలని ఆయన వివరించారు. 2025, మార్చి పన్ను కాలానికి నెలవారీ ప్రొఫెషనల్ ట్యాక్స్ రిటర్న్‌ను వెబ్‌సైట్లో లాగిన్ అయి దాఖలు చేయాలని జాయింట్ కమిషనర్ ప్రశాంత్ కుమార్ తెలిపారు.

## పాస్టర్ మృతిపై లోతైన విచారణ

### హోంమంత్రి అనిత వెల్లడి

రాజమండ్రి,మార్చి 26(సాక్ష్యం): పాస్టర్ పగడాల.ప్రవీణ్ మృతిపై లోతైన విచారణ చేయిస్తున్నామని హోం మంత్రి అనిత వెల్లడించారు. డీఎస్పీ స్థాయి పోలీసు అధికారుల కమిటీ విచారణ చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వం పారదర్శకంగా ఈ ఘటనపై దర్యాప్తు చేస్తోందన్నారు. రాజమండ్రిలో పాస్టర్




ప్రవీణ్ మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహిస్తున్నామని అన్నారు. దీనిని కేవలం యాక్సిడెంట్‌గా మాత్రమే పరిగణించటం లేదని హోం మంత్రి స్పష్టం చేశారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు జరుగుతోందన్నారు. రాజకీయంగా, మతపరంగా విద్వేషాలు రగిల్చేలా వ్యవహరించొద్దని ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోందన్నారు. ప్రమాదవశాత్తూ ఈ ఘటన జరిగిందా ? ఏమైనా ఇం–టె–న్షన్ ఉందా ? అన్న దానిపైనా విచారణ చేస్తున్నామన్నారు. అనుమానాస్పద మృతిగానే ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు. ఘటనా స్థలికి సమీపంలో కాల్ డేటా రికార్డులు కూడా తీసుకుంటు–న్నామన్నారు. దర్యాప్తు విషయంలో ఎవరికీ ఎలాంటి అభద్రతా భావన అవసరం లేదని హోం మంత్రి తెలిపారు.

## తిరుమల విద్యాదాన ట్రస్టుకు విరాళం

తిరుమల,మార్చి26(సాక్ష్యం): రాజమహేంద్రవరానికి చెందిన తిరుమల విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు, నున్న సరోజినిదేవి దంపతులు తిరుమల శ్రీవేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు బుధవారం రూ.1,01,11,111 విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతలను చైర్మన్, అదనపు ఈవో అభినందించారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కంపార్టుమెంట్లు నిండిపోయాయి.



ఎంబీసీ వరకు భక్తులు క్యూలైన్లో నిలబడి ఉన్నారు. టోకెన్లు లేని భక్లుకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. నిన్న స్వామివారిని 64,252 మంది భక్తులు దర్శించుకోగా 25,943 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.68 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

# పశ్చిమ గోదావరి జిల్లా అభివృద్ధికి చర్యలు

### మొల్తూరు, పెరుగొండ సమస్యలపై దృష్టి

## డిప్యూటి సిఎం ఆదేశాలతో 28న గ్రామసభలు

అమరావతి,మార్చి26(సాక్ష్యం): గ్రామీణాభివృద్ధి శాఖను ప్రత్యేక స్వీకరించి, అభివృద్ధిపై దృష్టి సారించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. పశ్చిమ గోదావరి జిల్లాపై ఇప్పుడు ఫోకస్ పెట్టారు. చిన్నతనంలో పవన్ పెరిగిన ప్రాంతాలైన మొగల్తూరు, పెనుగొండ గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇప్పటికే తన పేషీ అధికారులకు ఆదేశాలిచ్చారు. దీంతో, మొగల్తూరు, పెనుగొండ గ్రామాల అభివృద్ధికి కోసం ఈ నెల 28న గ్రామ అభివృద్ధి సభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 28వ తేదీ ఉదయం మొగల్తూరు, సాయంత్రం పెనుగొండల్లో గ్రామలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేషి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న అభివృద్ధి సభల్లో గ్రామస్తులు, అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. ఆయా గ్రామాలకు కావల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనపై చర్చించి వాటిపై



దృష్టిపెడతారు. అదే సమయంలో అయా గ్రామాల్లో ఉన్న వివిధ సమస్యలపై ప్రజలు ఇచ్చే అర్జీలను సైతం అధికారులు స్వీకరించి వాటి పరిష్కారంపై దృష్టిపెడతారు. తమ గ్రామాలకు సంబంధించి పవన్ కల్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టారని.. అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులకు చెప్పుకునే అవకాశం రావడంతో పెనుగొండ, మొగల్తూరు గ్రామానికి చెందిన ప్రజలు వివిధ సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చేందుకు సిద్ధమవుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ, ఫైర్ ఇంజన్లు, ఇతర మౌలిక వసతుల కల్పన అంశాలపై అధికారులకు విన్నవించేందుకు సిద్ధమవుతున్నారు. ఇదే సమయంలో పెనుగొండ గ్రామానికి సంబంధించి ఉన్న సమస్యలు అన్నింటిని అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు సభకి హాజరుకావాలని ఇప్పటికే జనసేన నాయకులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.. మరోవైపు మొగల్తూరు గ్రామంలో ఎప్పటి నుంచో ఇబ్బందికరంగా ఉన్న డ్రైనేజీ, రహదారుల విస్తరణ వంటి అంశాలతో పాటు– పర్యాటకంగా ప్రాంతంలో అభివృద్ధి చేయడానికి ఉన్న అవకాశాలపై అధికారులకు విన్నవించేందుకు సిద్ధమవుతున్నారు. వర్షాకాలంలో మురుగునీరు నేరుగా పంట కాలవల్లోకి చేరుతున్న పరిస్థితిపై అక్కడే రైతులకు జరుగుతున్న నష్టాన్ని వివరించేందుకు రైతుల సైతం సిద్ధమవుతున్నారు. ఇంతకాలం సమస్యలు అపరిష్కృతంగా ఉండడానికి కారణాలు ఏంటి, భవిష్యత్తులో ఆయా గ్రామాల్లో చేయబోయే అభివృద్ధి పనులు ఏంటనే అంశాలను మరింత లోతుగా ఆరా తీస్తున్నారు.

## కొత్త జిల్లాలోని అధికారులకు పూర్తిస్థాయి అధికారాలు ఇవ్వాలి : సీఎం చంద్రబాబు

అమరావతి, మార్చి26(సాక్ష్యం): జిల్లాలోని అధికారులతో సంబంధం లేకుండా కొత్త జిల్లాలో అధికారులకు పూర్తిస్థాయి అధికారులు ఇవ్వాలని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రెండవ రోజు కలెక్టర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఆయా జిల్లాలోని అధికారులు స్వేచ్ఛగా వారి విధులను నిర్వహించుకునే అవకాశం కల్పించాలన్నారు. దీనిపై సంబంధించిన ఆదేశాలను హెచ్‌ఓడీలు రెండు రోజుల్లో జారీ చేయాలని తెలిపారు. కొత్త జిల్లాలలో ఎటువంటి స్టాఫ్ సమస్య లేకుండా స్టాఫ్ రెగ్యులేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పని ఒత్తిడికి తగ్గట్టుగా అధికారులు, సిబ్బందిని కేటాయించాలని వెల్లడించారు. ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌లోనూ ప్రత్యేకించి కొత్త జిల్లాల హెడ్ క్వార్టర్లలో కనీసం మూడు హోటల్స్ ఉండేలా చూడాలన్నారు. కొత్త జిల్లాల్లో మౌలిక వసతుల కల్పన అంశంపై కూ డా అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా జిల్లా అభివృద్ధి ప్రణాళికలపై రాష్ట్రస్థాయిలో చర్చిస్తున్నామని సీఎం అన్నారు.
పేదరిక నిర్మూలనకు సంపదను సృష్టించే టూరిజం తదితర అం శాలకే భవిష్యత్తు అంతా ప్రాధాన్యతనిస్తుందని, భౌతిక వాదమే వస్తుందని అన్నానని.. కాబట్టి తాను చెప్పేదంతా జిల్లా కలెక్టర్లు అందరూ అర్థం చేస్తుకుని క్షేత్ర స్థాయిలో రియల్ టైమ్‌లో అమలుపరిస్తే మంచి ఫలితాలు ఉ ంటాయని చెప్పుకొచ్చారు. ఏపీలో ఐదు జోన్‌లు ఉన్నాయన్నారు. జోన్–1 లో విశాఖపట్నం, జోన్–2 లో రాజమండ్రి, జోన్–3 లో రాజదాని అమరావతి, జోన్–4 లో తిరుపతి, జోన్–5 లో అనంతపురం పవర్ హబ్‌లుగా ఉన్నాయని తెలిపారు. ఆ పవర్ హబ్ల ఆధారంగా ఆయా జోన్లలోని అన్ని జిల్లాలను అభివృద్ధి పర్చే విధంగా జిల్లా కలెక్టర్లు జిల్లా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలుపరిస్తే రాష్ట్ర భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉ ంటుందని వెల్లడించారు. ప్రతి ఒక్క జోన్‌కు ఒక సీనియర్ అధికారిని ఇన్‌చార్జిగా ఉంచామన్నారు. ప్రతి జిల్లాకు ఇన్‌చార్జి మంత్రి కూడా ఉన్నారని తెలిపారు. వీరందరూ కలిసి ఆయన జిల్లాలను, ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలో సమగ్రంగా చర్చించి విషయాలను తెలుసుకుని అందుకు తగ్గట్టుగా అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించే విధంగా, వచ్చే మాసం నుంచి సీనియర్ అధికారులు అంతా గ్రామాల్లో మూడు నాలుగు రోజులు పృటించాలని ప్రకటించనున్నట్లు




క్షేత్ర స్థాయిలో తగు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారుర. గ్రామాల్లోని వాస్తవ గ్రామాల్లోని సమస్యలను తెలుసుకుని వాటిని రియల్ టైమ్‌లో పరిష్కరించేందుకై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

# కూటమి సర్కార్ మరో కీలక నిర్ణయం

**విశాఖలో లూలూ గ్రూపునకు తిరిగి భూ కేటాయింపు**

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

అమరావతి,మార్చి 23(సాక్ష్యం): చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నం హార్బర్ పార్క్ సమీపంలో లూలూ గ్రూప్‌నకు గతంలో కేటాయించిన 13.83 ఏకరాలను తిరిగి ఆ గ్రూప్‌నకు ప్రభుత్వం కేటాయించింది. ఈ మేరకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. విశాఖపట్నంలో లూలూ గ్రూప్ నిర్మించనున్న షాపింగ్ మాల్, హైపర్ మార్కెట్ల నిర్మాణానికి భూమి కేటాయించాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో స్పష్టం చేసింది. అలాగే ఏపీఐఐసీ ద్వారా లూలూ గ్రూప్‌నకు విశాఖలో భూకేటాయింపులు చేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. అదే విధంగా విశాఖ బీచ్ రోడ్‌లోని హార్బర్ పార్కులో ఉన్న 13.43 ఎకరాలను ఏపీఐఐసీకి బదలాయించాలని వీఎంఆర్డీఏకు ప్రభుత్వం ఆదేశించింది. విశాఖపట్నం నగరంలో లూలూ గ్రూప్ సంస్థ అంతర్జాతీయ స్థాయి మాల్ నిర్మాణం, పెట్టుబడులకు ఎస్ఐపీబీలో ఆమోదించినట్టు పరిశ్రమల శాఖ ఇప్పటికే వెల్లడించింది. 2017లోనే విశాఖ బీచ్ రోడ్‌లోని హార్బర్ పార్కులో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు లూలూ గ్రూప్ ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే 2023లో లూలూ గ్రూప్‌నకు గత ప్రభుత్వం చేసిన భూకేటాయింపులను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. ప్రస్తుతం మళ్లీ షాపింగ్ మాల్‌తోపాటు– హైపర్ మార్కెట్‌ల నిర్మాణం చేసేందుకు లూలూ గ్రూప్ ముందుకు వచ్చింది.
ఈ ప్రతిపాదనలను పరిశీలించి భూ కేటాయింపులు చేయాల్సిందిగా ఏపీఐఐసీని పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఆదేశించారు.
2014లో ఏపీలో టిడీపీ ప్రభుత్వం కొలువు తీరగానే విశాఖపట్నంలో లూలూ గ్రూప్ పెట్టుబడులు పెట్టేందుకు.. నాటి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక గత టీడీపీ ప్రభుత్వం చేసుకున్న పలు ఒప్పందాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసింది. అందులో లూలూ గ్రూప్ సైతం ఉ ంది. అయితే లూలూ గ్రూప్ తమిళనాడులో తన పెట్టుబడులు పెట్టింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కొలువు దీరడంతో ఈ ఏడాది జనవరిలో సీఎం చంద్రబాబుతో లూలూ గ్రూప్ సంస్థల అధినేత అమరావతిలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు లూలూ కంపెనీ తన ఆసక్తిని కనబరిచింది. దీంతో గతంలో కేటాయించిన భూమిని తిరిగి కేటాయిస్తూ.. కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.విశాఖలో లులూ గ్రూప్ నిర్మించనున్న షాపింగ్ మాల్, హైపర్ మార్కెట్ల నిర్మాణానికి భూమి కేటాయించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఏపీఐఐసీ ద్వారా లులూ గ్రూప్‌నకు విశాఖలో భూకేటాయింపులు చేసేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ బీచ్ రోడ్‌లోని హార్బర్ పార్కులో ఉన్న 13.43 ఎకరాలను ఏపీఐఐసీకి బదలాయించాలని వీఎంఆర్డీఏకు ఆదేశాలు జారీ చేసింది. లులూ గ్రూప్ సంస్థ విశాఖ నగరంలో అంతర్జాతీయ స్థాయి మాల్ నిర్మాణం పెట్టుబడులకు ఎస్ఐపీబీలో ఆమోదించినట్టు– పరిశ్రమల శాఖ వెల్లడించింది. 2023లో లులూ గ్రూప్‌నకు చేసిన భూకేటాయింపులను వైకాపా ప్రభుత్వం రద్దు చేసింది.




## దీపం-2 పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : నాదెండ్ల మనోహర్

అమరావతి, మార్చి26(సాక్ష్యం): పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. దీపం–2 పథకంలో భాగంగా తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ మార్చి 31 వరకే అవకాశం ఉందని ఇప్పటి వరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలని ఆహార పౌరసరఫరాల, వినియోగదారుల



నాదెండ్ల మనోహర్ సూచించారు. ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తామన్న హామీ మేరకు కూటమి ప్రభుత్వం సరఫరా చేస్తోందన్నారు. ఇప్పటి వరకు 98 లక్షల మంది తొలి ఉచిత గ్యాస్ సిలిండర్స్ వినియోగించుకున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఏపీలో సూపర్ సిక్స్ హామీని కూటమి సర్కార్ నిలబెట్టుకుంటోందన్నారు. ఉచిత సిలిం డర్ కావాల్సిన వారు సాధారణ పద్ధతిలో ముందుగా సొమ్ము చెల్లించవలసి ఉంటుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ చేస్తారని మంత్రి నాడేండ్ల అన్నారు. ఆ తర్వాత సిలెండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన పూర్తి సొమ్మును లబ్దిదారుల ఖాతాల్లో తిరిగి జమ అవుతుందన్నారు. ఒక సంవత్సరంలో 3 గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. అయితే వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకునే అవకాశం కూడా ఉందని మంత్రి చెప్పారు.

## కొడాలి నానికి అస్వస్థత.. ఆస్పత్రిలో చేరిక

హైదరాబాద్,మార్చి26(సాక్ష్యం): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కొడాలి నాని తీవ్ర అస్వస్థతకు గురయ్యారట.. హైదరాబాద్‌లో ఉన్న కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు.. ఛాతిలో నొప్పిరావడంతో.. గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే ఏఐజీ ఆస్పత్రికి తరలించారు.. ప్రస్తుతం ఏఐజీ ఆస్పత్రిలో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. కొడాలి నాని గ్యాస్ట్రిక్ సమస్యతో ఆస్పత్రిలో అడ్మిట్ అయ్యారని చెబుతున్నారు ఏఐజీ వైద్యులు.. కాగా, గతంలో గుండె సంబంధిత సమస్యలతో కొడాలి నాని ఇబ్బంది పడ్డారు.. దీంతో, ఇప్పుడు గ్యాస్ట్రిక్ సమస్యయేనా..? లేక మళ్లీ గుండెకు సంబంధించిన ఏదైనా ఇబ్బంది జరిగిందా? అనేది తేల్చేందుకు సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కాగా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉన్న కొడాలి నాని.. గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుస విజయాలు సాధించారు.. వైసీపీ ప్రభుత్వ హయాంలో.. వైఎస్ జగన్ తొలి కేబినెట్‌లో మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.. జగన్ కేబినెట్ 2.0లో ఆయనకు మంత్రి పదవి దక్కలేదు.. ఇక, ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో కొడాలి నాని మరోసారి గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగినా ఓటమి పాలైన విషయం విదితమే..




# తొలి మ్యాచ్ లో నిరాశ పర్చిన మ్యాక్స్ వెల్

కోట్లాది రూపాయలు పెట్టి కొన్న ఆస్ట్రేలియాకు చెందిన గ్లెన్ మ్యాక్స్ వెల్ తొలి మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ తరపున నిరాశ జనక ప్రదర్శన చేశాడు. గోల్డెన్ డక్ తో అభిమానులను ఉస్సూరుమనిపించాడు. గత సీజన్ లో ఘోరంగా విఫలమై రెప్యుటేషన్ కోల్పోయిన మ్యాక్సీ.. ఈ సీజన్ లో శుభారంభం చేస్తాడనుకుంటే ఫ్లాప్ షో కొనసాగించాడు. సాయి రవికిశోర్ బౌలింగ్ లో తను ఆడిన తొలి బంతినే రివర్స్ స్వీప్ కు ప్రయత్నించి, వికెట్ల ముందు దొరికిపోయాడు. దీంతో గోల్డెన్ డకౌట్ అయ్యాడు. నిజానికి రివ్యూ చేస్తే తను బతికి పోయేవాడే, కానీ శ్రేయస్ సూచన్ తో నేరుగా పెవిలియన్ వైపు వెళ్లిపోయాడు. దీంతో ఐపీఎల్లో ఒక చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. టోర్నీలో అత్యధిక సార్లు డకౌట్ అయిన ప్లేయర్ గా నిలిచాడు. 130 ఇన్నింగ్స్ ఆడిన మ్యాడ్ మ్యాక్స్.. తాజాది కలిపి 19వ సారి డకౌట్ అయ్యాడు. దీంతో ఈ లిస్టులో అందరికంటే ముందు నిలిచాడు. భారత స్టార్ రోహిత్ శర్మ (234 ఇన్నింగ్స్ లో 18), దినేశ్ కార్తీక్ (253 ఇన్నింగ్స్ లో 18), పీయూష్ చావ్లా (92 ఇన్నింగ్స్ లో 16), సునీల్ నరైన్ (111 ఇన్నింగ్స్ లో 16) తర్వాతి స్థానాల్లో నిలిచారు. గతంతో విధ్వంసకరంగా ఆడుతాడని పదుల కోట్లలో తనను కొనుగోలు చేసిన ఫ్రాంచైజీలు.. 2024 సీజన్ ప్లాఫ్ షోతో అంతగా తనపై ఆసక్తి చూపించలేదు. దీంతో పంజాబ్ 4.2 కోట్లతో మ్యాక్సీని సొంతం చేసుకుంది. గతంలో కూడా పంజాబ్ తరపున మ్యాక్సీ ఆడాడు. మంగళవారం జరిగిన మ్యాచ్ లో ఆతిథ్య గుజరాత్ జెయింట్స్ పై పంజాబ్ కింగ్స్ 11 పరుగులతో విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్ చివరి దశలో ఇంపాక్ట్ ప్లేయర్ గా బరిలోకి దిగిన బౌలర్ విజయ్ కుమార్ వైశాక్ మ్యాచ్ ను పూర్తిగా టర్న్ చేశాడు. ఆఫ్ సైడ్ వైడ్ యార్కర్ ను టార్గెట్ చేసుకుని పదే పదే బంతులు విసురుతూ, గుజరాత్ బ్యాటర్లను అసహనానికి గురి చేశాడు. దీంతో పరుగుల రాక మందగించడంతో పంజాబ్ మ్యాచ్ లోకి వచ్చింది. తను వేసిన ఫస్ట్ రెండు ఓవర్లలో కేవలం 10 పరుగులు మాత్రమే ఇచ్చి సత్తా చాటాడు. దీంతో ఓడిపోతుందనుకున్న పంజాబ్ మ్యాచ్ ను గెలిచింది. టోర్నీలో చాలాకాలం నుంచి ఆడుతున్నప్పటికీ, సెంచరీ చేయలేదు. 17వ ఓవర్లోనే 90లోకి ప్రవేశించిన శ్రేయస్.. నిస్వార్ధపూరిత బ్యాటింగ్ తో జట్టు గెలుపునకు కృషి చేశాడు. అతను కనుక సెంచరీ కోసం చూసి, కొన్ని బంతులు వేస్ట్ చేసినట్లయితే, పంజాబ్ 243 పరుగులు చేసి ఉండకపోయేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. తన తొలి ఐపీఎల్ సెంచరీని జట్టు కోసం త్యాగం చేసి శ్రేయస్ ను పొగుడుతున్నారు. ఏదేమైనా శ్రేయస్ నిజమైన కెప్టెన్స్ ఇన్నింగ్స్ ఆడాడని ప్రశంసిస్తున్నారు. ఈ విజయంతో ఈ సీజన్ లో వరుసగా నమోదైన మూడు ఆతిథ్య జట్ల విజయాల పరంపరకు బ్రేక్ వేసింది. పర్యాటక జట్టుగా గుజరాత్ లో ఆడిన పంజాబ్.. అక్కడ విజయం సాధించింది.

## రెండు చేతులతో బౌలింగ్ చేస్తున్న కమిందు మెండీస్

ఐపీఎల్ 2025లో తొలి మ్యాచ్‌లో భారీ విజయంతో సన్ రైజర్స్ హైదరాబాద్ జోరు మీదుంది. అదే ఉత్సాహంతో మార్చి 27న ఉప్పల్ వేదికగా లఖ్‌నవూతో జరగనున్న మ్యాచ్ కోసం సిద్ధమవుతోంది. ఈ క్రమంలో సన్‌రైజర్స్ ప్రాక్టీస్ కూడా షురూ చేసేసింది. రెండో మ్యాచ్‌లోనూ విజయమే లక్ష్యంగా బరిలోకి దిగనుంది. అయితే సన్‌రైజర్స్ ప్లేయర్ల ప్రాక్టీస్ సెషన్‌లో ఓ ఆల్‌రౌండర్ స్పెషల్ టాలెంట్‌తో ఆకట్టుకున్నాడు.సన్‌రైజర్స్ ఆల్‌రౌండర్ కమిందు మెండీస్ తన మల్టీటాలెంట్‌తో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచాడు.



సాధారణంగా కుడి చేతితో బౌలింగ్ చేసే కమిందు ప్రాక్టీస్ సెషన్‌లో రెండు చేతులతోనూ స్పిన్ బౌలింగ్ చేస్తూ ఆకట్టుకున్నాడు. అతడు రెండు చేతులతో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్న వీడియోను సన్‌రైజర్స్ తమ అధికారక సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన అభిమానులు 'కమిందు టాలెంట్ సూపర్', 'రెండో మ్యాచ్‌లో ఛాన్స్ ఇవ్వండి' అంటూ కామెంట్లు పెడుతున్నారు. కాగా, శ్రీలంక ఆటగాడు కమిందు మెండిస్‌ను గతేడాది జరిగిన మెగావేలంలో సన్‌రైజర్స్ రూ.75లక్షలకు దక్కించుకుంది. అతడికి ఇదే తొలి ఐపీఎల్ సీజన్. 26 ఏళ్ల కమిందు శ్రీలంక తరపున 23 టీ20ల్లో ప్రాతినిధ్యం వహించాడు. అందులో 381 పరుగులు, 2 వికెట్లు పడగొట్టాడు. ఇక లంక ప్రీమియర్ లీగ్‌లో(ఎల్ పీఎల్) 39 మ్యాచ్‌ల్లో 782 రన్స్ బాదాడు. బ్యాటింగ్‌లో ఐదు అర్ధ సెంచరీ చేయగా, బౌలింగ్ లో 8 వికెట్లు తీశాడు.టైటిల్ ఫేవరెట్ జట్లలో ఒకటిగా బరిలో దిగిన సన్ రైజర్స్ మార్చి 23న రాజస్థాన్ రాయల్స్‌తో తలపడింది. ఆ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ ఐపీఎల్ చరిత్రలో రెండో అత్యధిక స్కోరు(286) చేసింది. ఇషాన్ కిషన్ సెంచరీతో చెలరేగాడు. 47 బంతుల్లో 106 పరుగులు బాదాడు. ఓపెనర్ హెడ్ (67) రాణించాడు. నితీశ్ కుమార్ రెడ్డి (30), క్లాసెన్ (34) ఫర్వాలేదనిపించారు. 287 పరుగుల లక్ష్యఛేదనకు దిగిన రాజస్థాన్ నిర్ణీత ఓవర్లలో 242 పరుగుల మాత్రమే చేయగలిగింది. 44 పరుగుల తేడాతో ఓడిపోయింది.

## ఒక్కో బంతికి రూ.30 లక్షలు..

ఐపీఎల్ 2025లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్ జరిగిన తొలి మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ ఓటమిని చవిచూసిన సంగతి తెలిసిందే. ఈ ఉత్కంఠభరిత మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ డకౌట్ గా వెనుదిరిగాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడైన రిషబ్ పంత్ బ్యాటింగ్ లోనే కాకుండా.. వికెట్ల వెనుక కీపింగ్ లో కూడా విఫలమయ్యాడు. రిషబ్ పంత్ చేసిన పొరపాట్ల కారణంగానే లక్నో సూపర్ జెయింట్స్ ఓటమిపాలైందని పలువురు మాజీ క్రికెటర్లు చెబుతున్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025(%ఖ్రూూ% 2025) మెగా వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ రిషబ్ పంత్‌ను రూ.27 కోట్ల రికార్డు ధరకు కొనుగోలు చేసింది. భారీ అంచనాల మధ్య బరిలోకి దిగిన రిషబ్ పంత్ మొదటి మ్యాచ్‌లోనే విఫలం కావడంతో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఐపీఎల్ సీజన్ లో ప్రతి జట్టు కనీసం 14 మ్యాచ్‌లు ఆడుతుంది. మొత్తం 14 మ్యాచ్‌లు అంటే.. రిషబ్ పంత్ ధరను బట్టి చూస్తే.. ఒక్కో మ్యాచ్ ఫీజు రూ.2కోట్లు అన్నమాట. అంటే మ్యాచ్ లో డకౌట్ అయినా.. రిషబ్ పంత్ సంపాదన మ్యాచ్ కు రూ.2 కోట్లు. ఈ క్రమంలో రిషబ్ పంత్ ఆడిన 6 బంతులకు రూ.30 లక్షల చొప్పున సంపాదించినట్లుగా తెలుసుకోవచ్చు. రిషబ్ పంత్ మ్యాచ్ లో డకౌట్ అయినా కోట్లు సంపాదించినట్లు పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. లక్నో సూపర్ జెయింట్స్ రిషబ్ పంత్ బ్యాటింగ్ లో విఫలం మాత్రమే కావడమే కాదు.. వికెట్ కీపింగ్‌లోనూ విఫలమయ్యాడు. ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో 15వ ఓవర్ ను లక్నో బౌలర్ షాబాద్ అహ్మద్ బౌలింగ్ చేశాడు. ఆ సమయంలో ఢిల్లీ బ్యాటర్ అశుతోష్ శర్మ ఇచ్చిన క్యాచ్‌ను రిషబ్ పంత్ జారవిడిచాడు. అనంతరం అశుతోష్ శర్మ ఈ మ్యాచ్ ను ఒంటిచేత్తో గెలిపించాడు. రిషబ్ పంత్ ఆ క్యాచ్ పట్టి ఉంటే లక్నో సులభంగా మ్యాచ్ గెలిచేది. ఇది మాత్రమే కాకుండా.. మ్యాచ్ చివరి ఓవర్ లో రిషబ్ పంత్ మరో తప్పు చేశాడు. షాబాద్ అహ్మద్ వేసిన చివరి ఓవర్ తొలి బంతికి మోహిత్ శర్మ స్టంపింగ్ ను కూడా రిషబ్ పంత్ మిస్ అయ్యాడు. ఈ స్టంపింగ్ పూర్తి చేసి ఉంటే లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్ విజయం సాధించి ఉండేది. ఢిల్లీ అప్పటికే తొమ్మిది వికెట్లు కోల్పోగా... ఒకవేళ రిషబ్ పంత్ స్టంపింగ్ చేసి ఉంటే కచ్చితంగా లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్ గెలిచేది. ఈ పరాజయం అనంతరం రిషబ్ పంత్ మాట్లాడుతూ .. ప్రతి మ్యాచ్ నుంచి నేర్చుకోవాలనుకుంటున్నామన్నారు. ఇది టోర్నమెంట్ ప్రారంభం మాత్రమేనని.. రానున్న మ్యాచ్ లలో అద్భుతంగా రాణిస్తామని రిషబ్ పంత్ స్పష్టం చేశారు.





## 3 రన్స్‌తో సెంచరీ మిస్సయ్యాడు

2025 ఐపీఎల్‌లో గుజరాత్‌తో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ రెచ్చిపోయాడు. 42 బంతుల్లోనే 97లి పరుగులతో రఫ్ఫాడించాడు. ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు ఉండగా, ఏకాంగా 9సిక్స్‌లు బాదేశాడు. అయితే ఈ మ్యాచ్‌లో అయ్యర్ 17వ ఓవర్‌లోనే 90ల్లోకి చేరుకున్నా, సెంచరీ చేయకపోవడం ఆశ్చర్యం కలిగించింది. 16ఓవర్ పూర్తయ్యేసరికి అయ్యర్ 66 పరుగులతో ఉన్నాడు. ప్రసిద్ధ్ వేసిన తర్వాతి ఓవర్లో అతడు చెలరేగిపోయాడు. వరుసగా 6, 4, 6, 6, 2 బాదేశాడు. దీంతో అయ్యర్ 90 పరుగులకు చేరుకున్నాడు. అప్పటికి ఇంకా 3 ఓవర్లు ఉన్నాయి. దీంతో అయ్యర్ పక్కా సెంచరీ చేసేస్తాడు అనిపించింది. అయితే మరో ఎండ్‌లో ఉన్న శశాంక్ సింగ్ పరుగుల సునామీ సృష్టించాడు. ఎడాపెడా బౌండరీలు బాదేస్తూ ఫుల్ రిథమ్‌లోకి వచ్చేశాడు. దీంతో అయ్యర్‌కు ఎక్కువగా స్ట్రైకింగ్ లభించలేదు. ఆ చివరి రెండు ఓవర్లలో అయ్యర్ ఎదుర్కొంది 2 బంతులే. ఆ రెండు బంతుల్లో 7 పరుగులు బాది 97 వ్యక్తిగత స్కోర్ వద్ద నిలిచిపోయాడు. ఇలా అయ్యర్‌కు ఐపీఎల్‌లో తొలి సెంచరీ చేసే ఛాన్స్ మిస్ అయ్యింది. సెంచరీ మిస్ అయినా, అయ్యర్ నిస్వార్థమైన ప్లేయర్ అంటూ నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. సొంత రికార్డుల కోసం కాకుండా జట్టు కోసం మాత్రమే ఆడే ప్లేయర్ అని ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే మ్యాచ్ అనంతరం శ్రేయస్ సెంచరీ మిస్ కావడంపై శశాంక్ సింగ్ స్పందించాడు. 16ఓవర్‌లో మార్కస్ స్టొయినిస్ ఔట్ అవ్వడంతో శశాంక్ క్రీజులోకి వచ్చాడు. అయితే చివరి ఓవర్‌లో తొలి బంతి నుంచి తన సెంచరీ గురించి ఆలోచించకుండా దూకుడుగా ఆడేయమని తనకు అయ్యర్ చెప్పినట్లు శశాంక్ తెలిపాడు. 'నా సెంచరీ గురించి ఆలోచించకు. నీ గేమ్ నువ్వు ఆడు. నువ్వు షాట్లు ఆడితే నేను సంతోషిస్తా' అని శశాంక్ పేర్కొన్నాడు.

## పాకిస్థాన్ మరోసారి చెత్త ప్రదర్శన..
### న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో గెలుపు



పాకిస్తాన్ క్రికెట్ జట్టు న్యూజిలాండ్ పర్యటనలో ఉంది. టీ20 సిరీస్ కోసం న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న పాకిస్థాన్ జట్టు చెత్త ప్రదర్శనలను కొనసాగిస్తోంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో.. ఐదు మ్యాచ్‌లలో ఒక్క మ్యాచ్‌లో మాత్రమే మెరుగైన ప్రదర్శన చేసింది. మిగతా మ్యాచ్‌లలో గల్లీ జట్ల కంటే ఘోరంగా ఆడిన పాకిస్థాన్ జట్టు మరోసారి తమ చెత్త ప్రదర్శనలను రిపీట్ చేసింది. ఈ సిరీస్ లోని ఐదో మ్యాచ్ నేడు వెల్లింగ్‌టన్ లోని స్కై స్టేడియం వేదికగా జరిగింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ దారుణమైన ఓటమిని ఎదుర్కొంది. ఈ మ్యాచ్‌లో కివీస్ జట్టు ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి గొప్ప విజయాన్ని సాధించారు. ఈ మ్యాచ్ లో న్యూజిలాండ్ పాకిస్థాన్ ను ఓడించి సిరీస్‌ను 4-1 తేడాతో గెలుచుకుంది. న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్ లో పాకిస్థాన్ ప్లేయింగ్ ఎలెవన్‌లో ఐదు కీలక మార్పులు చేసింది. దీని తర్వాత కూడా పాకిస్థాన్ ఈ మ్యాచ్ లో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 128 పరుగులు చేసింది. పాకిస్థాన్ జట్టుకు మ్యాచ్ ప్రారంభం ముందే మంచి ఆరంభం లభించలేదు. ఎందుకంటే ఓపెనర్ హసన్ నవాజ్ 3 బంతుల్లో డకౌట్ గా వెనుదిరగగా.. మహ్మద్ హారిస్ 17 బంతుల్లో 11 పరుగులు చేసి ఔటయ్యాడు. దీని తర్వాత మూడో స్థానంలో బ్యాటింగ్ కు వచ్చిన ఉమెర్ యూసుఫ్ కూడా నిరాశపరిచాడు. అతను 7 పరుగులు చేశాడు. నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేసిన కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా 39 బంతుల్లో పరుగులు చేసి ఇన్నింగ్స్ ఆడాడు. ఇది కాకుండా షాదాబా ఖాన్ 20 బంతుల్లో 28 పరుగులు చేశాడు. 129 పరుగుల సులభమైన లక్ష్యాన్ని న్యూజిలాండ్ జట్టు అలవోకగా ఛేదించింది. న్యూజిలాండ్ ఆటగాళ్లు అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. ఓపెనర్ టిమ్ సీఫెర్ట్ 38 బంతుల్లో 97 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఇందులో 6 ఫోర్లు, 19 సిక్సర్లు ఉన్నాయి. అదే సమయంలో ఫిన్ అలెన్ 12 బంతుల్లో 27 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. న్యూజిలాండ్ కేవలం 10 ఓవర్లరోనే లక్ష్యాన్ని చేరుకుంది. 8 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ మ్యాచ్ ను గెలుచుకుంది. ఈ 5 మ్యాచ్ ల సిరీస్ లో పాకిస్థాన్ రెండో టీ20లో మాత్రమే గెలిచింది. మిగిలిన 4 మ్యాచ్ లలో పాకిస్థాన్ కు నిరాశ ఎదురైంది.

న్యూజిలాండ్ విజయంలో క్రెడిట్ జేమ్స్ నీషమ్ కు దక్కుతుంది. ఎందుకంటే జేమ్స్ నీషమ్ ఈ మ్యాచ్ లో తన అద్భుతమైన బౌలింగ్ తో అదరగొట్టాడు. తాను వేసిన 4 ఓవర్లలో

## డబ్బులుంటే క్రికెట్ మానేస్తా
### గ్లెన్ ఫిలిప్స్ కీలక వ్యాఖ్యలు

పక్షిలా గాల్లోకి ఎగురుతూ క్యాచ్‌లు పట్టడం.. పాదరసంలా కదులుతూ ఫీల్డింగ్ విన్యాసాలు చేయడం అంటే ప్రస్తుత క్రికెట్ లో గుర్తొచ్చే పేరు గ్లెన్ ఫిలిప్స్. అతడు డైవ్‌లు చేస్తూ క్యాచ్‌లు పట్టేస్తుంటే ప్రేక్షకులను మతి పోతుంటుంది. అయితే తాజాగా అతడు తాను క్రికెటర్ కాకపోయి ఉంటే ఏం అయ్యేవాడో వివరించాడు. ఇంకా క్రికెట్ లో రిటైర్మెంట్ అయ్యాక తానేం చేయాలనుకుంటున్నాడో తెలిపాడు. మైదానంలో ఫీల్డింగ్ చేసేటప్పుడు గాల్లోకి ఎగిరి ఎలా అయితే క్యాచులు పట్టడం ఎలా అయితే ఇష్టమో.. నిజజీవితంలోనూ గాల్లోకి ఎగరడమంటే బాగా ఇష్టమని చెప్పాడు ఫిలిప్స్. "గాల్లో ఎగరడం, ప్రయాణించడమంటే చాలా ఇష్టం. ఒకవేళ నేను క్రికెట్ ఆడకపోయి ఉంటే, అలానే ప్రపంచంలోని డబ్బంతా నా దగ్గర ఉంటే, నా జీవితంలో నేను పైలెట్ అయ్యేవాడిని. నా జీవితాన్ని కూడా పైలెట్ తోనే ముగించేవాడిని. నాకు గాల్లో ఉండటమంటే చాలా ఇష్టం." అని అన్నాడు. "పైలట్ గా ఉండటానికి సంబంధించిన విధానాలు, రేడియో కమ్యూనికేషన్స్ సహా అతడి చుట్టు ఉండే వాతావరణం అన్నీ బాగా ఇష్టపడతాను. ముఖ్యంగా విమానాన్ని హ్యాండిల్ చేయడాన్ని బాగా ఆస్వాదిస్తాను. నిజంగా నాకు తెలీదు మరి అది అంటే అంత ఎందుకు ఇష్టమో. నేనే కాదు విమానాన్ని ప్రేమించే వారు ఎవరైనా సరైన కారణం చెప్పలేరు. అయినా విమానంలో ప్రయాణించడం, ఎగరడం అనేది మనుషులు ఎప్పటి నుంచో కోరుకున్న అనుభూతే. కాబట్టి, నేను కూడా దానిని అతీతుడిని ఏమీ కాదని భావిస్తున్నాను. " అని వెల్లడించాడు. తాను క్రికెట్ లో రిటైర్మెంట్ అయ్యే సమయానికి కావాల్సినంత డబ్బు సంపాదించలేకపోతే, పైలెట్ గా మారుతానని చెప్పాడు ఫిలిప్స్. "క్రికెట్ తర్వాత నేను ఏదైనా నచ్చిన పని చేస్తూ ఆనందంగా గడపాలనే కోరిక ఉంది. అందులో పైలెట్ కూడా ఒకటి. అసలు క్రికెట్ తర్వాత కూడా ఏదైనా పని చేయాల్సి వస్తే అది పైలెట్ గా మాత్రమే చేసేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తాను. లేదంటే ఏ పనిపై పై ఆధారపడకుండా పర్వత ప్రాంతాల్లో సమయం గడపగలిగితే అది నాకు అందమైన జీవనం అవుతుంది." అని పేర్కొన్నాడు. ఇకపోతే గాల్లోకి ఎగిరి క్యాచులు పట్టడం తనకు సహజంగా వచ్చిన ప్రతిభ అని చెప్పాడు ఫిలిప్స్. అలానే తాను సాధన చేస్తూ శ్రమిస్తానని కూడా చెప్పాడు.



## సన్ రైజర్స్ తో మ్యాచ్ లో అందుబాటులో అవేశ్

లక్నో సూపర్ జెయింట్స్ జట్టు కు శుభవార్త. ఆ జట్టు స్టార్ పేసర్ అవేశ్ ఖాన్ తిరిగి జట్టులోకి చేరనున్నాడు. మోకాలి నొప్పితో బాధపడుతున్న అవేశ్.. తాజాగా బీసీసీఐ నిర్వహించిన ఫిట్ నెస్ టెస్టులో పాస్ అయినట్లు తెలుస్తోంది. దీంతో అతడిని ఐపీఎల్లో ఆడటానికి అనుమతి లభించింది. నికార్సైన బౌలర్లు లేక వెలవెలబోతున్న లక్నోకు తాజాగా అవేశ్ తిరిగి రావడం చాలా పెద్ద ప్లస్ పాయింట్. ఐపీఎల్లో ఆడిన విశేష అనుభవం అతని సొంతం. ఇక జాతీయ జట్టు తరపున గత నవంబర్ లో ను బరిలోకి దిగాడు. సౌతాఫ్రికా పర్యటనలో తను ఆడాడు. ఆ తర్వాత గాయంతో బాధపడుతున్నాడు. ఈక్రమంలోనే రంజీ ట్రోఫీలో మధ్యప్రదేశ్ ఆడిన చివరి మ్యాచ్ కు కూడా తను దూరమయ్యాడు. కుడి మోకాలిలో గాయం తిరగ బెట్టడంతో తను క్రికెట్ కు కొంతకాలంగా దూరమయ్యాడు. ప్రస్తుతం తను తిరిగి రావడంతో లక్నో ఊపిరి పీల్చుకున్నట్లు అయింది. మెగావేలంలో లక్నో పిక్ చేసిన చాలామంది ఆటగాళ్లు గాయాలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా బౌలర్లు దూరం కావడం పెద్ద మైనస్ పాయింట్ గా మారింది. స్పీడ్ స్టర్ మయాంక్ యాదవ్ మోకాలి గాయంతో బాధపడుతూ చాలాకాలంగా క్రికెట్ దూరమయ్యాడు. ఈక్రమంలోనే అతనికి కాలి బొటనవేలికి గాయం అయింది. మరో పేసర్ ఆకాశ్ దీప్ ఆస్ట్రేలియా పర్యటనలో గాయపడ్డాడు. వెన్నునొప్పితో సతమతమవుతున్న అతడు, ఇంకా కోలుకోలేదు. మరో పేసర్ మోసిన్ ఖాన్ మోకాలి గాయంతో ఏకంగా ఐపీఎల్ కే దూరమయ్యాడు. అతని స్థానంలో శార్దూల్ ఠాకూర్ ని రీప్లేస్ మెంట్ గా టీమ్ యాజమాన్యం తీసుకుంది. ఇక ఐపీఎల్ ఈ సీజన్ లో లక్నో తొలి మ్యాచ్ లో ఓడిపోయింది. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో వికెట్ తేడాతో పరాజయం పాలైంది. 209 పరుగుల భారీ స్కోరు చేసినప్పటికీ, లక్కు కలిసి రాక ఓడిపోయింది. తమ జట్టులో సరిపడనన్ని బౌలింగ్ వనరులు లేకపోవడంతో ఓటమి చెందామని జట్టు సహాయక కోచ్ లాన్స్ క్లూజనర్ వ్యాఖ్యానించాడు. అవేశ్ రావడంతో జట్టు బౌలింగ్ లైనప్ కాస్త గాడిన పడుతుందని, రీప్లేస్ మెంట్ గా వచ్చిన శార్దూల్ ఆకట్టుకున్నాడని ప్రశంసించాడు. ఢిల్లీపై రెండు వికెట్లతో తను రాణించాడని పేర్కొన్నాడు. ఈనెల 27న సన్ రైజర్స్ హైదరాబాద్ తో హైదరాబాద్ లో లక్నో తలపడుంది. ఈ మ్యాచ్ లో అవేశ్ ఆడే చాన్స్ ఉంది. ఇక అవేశ్ ఎప్పుడు జట్టుతో చేరతాడో అనే దానిపై స్పష్టత లేదు. తొలి మ్యాచ్ లో సన్ బ్యాటింగ్ చూశామని వారిని అడ్డుకోవాలంటే, అటు బౌలర్లు మెరుగ్గా బౌలింగ్ చేయడంతోపాటు, ఇటు బ్యాటర్లు విశేషంగా రాణించాల్సి ఉంటుందని క్లూజనర్ తెలిపాడు. జట్టుకు ప్రధాన బౌలర్లు దూరమైనప్పటికీ, యువ ప్లేయర్లకు ఇది చక్కని అవకాశమని, తమను తాము నిరూపించుకునేందుకు వచ్చిన చాన్స్ ను ఉపయోగించుకోవాలని సూచించాడు.

## ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'మ్యాడ్ స్క్వేర్' చిత్ర ట్రైలర్ విడుదల

తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'మ్యాడ్ స్క్వేర్'. బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా వస్తున్న 'మ్యాడ్ స్క్వేర్'పై ప్రకటనతోనే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ప్రచార చిత్రాలు, పాటలు విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలను రెట్టింపు చేశాయి. ముఖ్యంగా టీజర్, అందులోని సంభాషణలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. ఇక ఇప్పుడు 'మ్యాడ్ స్క్వేర్'పై అంచనాలను మరో స్థాయికి తీసుకెళ్లేలా ఈ చిత్ర ట్రైలర్ విడుదలైంది.

ట్రైలర్ ను గమనిస్తే, మ్యాడ్ విజయానికి కారణమైన ప్రత్యేక శైలి హాస్యం, ప్రధాన పాత్రల అల్లరిని మ్యాడ్ స్క్వేర్ లో కూడా చూడబోతున్నామని అర్థమవుతోంది. హాస్యాస్పదమైన సంభాషణలు మరియు విచిత్రమైన పరిస్థితులతో మ్యాడ్

ఇప్పటికే విడుదలైన 'లడ్డు గానీ పెళ్లి', 'స్వాతి రెడ్డి', 'వచ్చార్రోయ్' పాటలు చార్ట్‌బస్టర్ లుగా నిలిచాయి.

ప్రముఖ ఛాయాగ్రాహకుడు శామ్‌దత్ అద్భుత కెమెరా పనితనం, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటింగ్

భాగానికి మించిన అల్లరి చేయబోతున్నారు.

మ్యాడ్ స్క్వేర్ ను శ్రీకర స్టూడియోస్ తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.




బుధవారం ఉదయం హైదరాబాద్ లోని ఏఎంబీ మాల్ లో 'మ్యాడ్ స్క్వేర్' ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సినీ అభిమానుల సమక్షంలో ట్రైలర్ ను విడుదల చేశారు. ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ట్రైలర్ నవ్వులు పూయించింది. మొదటి భాగంతో పోలిస్తే రెట్టింపు వినోదాన్ని మ్యాడ్ స్క్వేర్ లో చూడబోతున్నామని ట్రైలర్ తో మరోసారి రుజువైంది.

స్క్వేర్ వినోదాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్తుంది. అలాగే తమన్ అద్భుతమైన నేపథ్య సంగీతం ట్రైలర్ కు ప్రధాన బలాలలో ఒకటిగా నిలిచింది. విడుదలైన నిమిషాల్లోనే ఈ ట్రైలర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది.

'మ్యాడ్ స్క్వేర్' చిత్రానికి సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు.

ప్రతిభ తోడై.. వెండితెరపై భారీ వినోదాన్ని అందించడానికి మ్యాడ్ స్క్వేర్ సిద్ధమైంది.

మ్యాడ్ సినిమాతో థియేటర్లలో నవ్వుల వర్షం కురిపించిన దర్శకుడు కళ్యాణ్ శంకర్, సీక్వెల్ తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. ప్రధాన పాత్రలు పోషించిన నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ త్రయం మొదటి

సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ప్రేక్షకులు ఊహించిన దానికంటే ఎక్కువ వినోదాన్ని మ్యాడ్ స్క్వేర్ లో చూడబోతున్నారని చిత్ర బృందం తెలిపింది. భారీ అంచనాల నడుమ 2025, మార్చి 28న థియేటర్లలో అడుగు పెట్టనున్న మ్యాడ్ స్క్వేర్, ఈ వేసవికి ప్రేక్షకులకు మరిచిపోలేని వినోదాన్ని పంచనుంది.

## #RC16 టైటిల్, ఫస్ట్ లుక్ విడుదల

గ్లోబల్ సూపర్‌స్టార్ రామ్ చరణ్ ఎన్నడూ లేనివిధంగా మ్యాజిక్‌ను క్రియేట్ చేయటానికి మరోసారి తిరిగి వచ్చాడు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 16వ చిత్రాన్ని రామ్ చరణ్ సంచలన దర్శకుడు బుచ్చిబాబు సానా దర్శకత్వంలో చేయబోతున్న సంగతి తెలిసిందే. తొలి చిత్రం "ఉప్పెన"తో బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన టాలెంటెడ్ డైరెక్టర్ బుచ్చిబాబు సానా. ఇప్పుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో బిగ్గెస్ట్ పాన్ ఇండియా మూవీని తెరకెక్కించబోతున్నారు. ఈ పాన్-ఇండియా సినిమాటిక్ వండర్‌ను పవర్‌హౌస్ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ గర్వంగా సమర్పిస్తోంది. ప్రేక్షకులకు ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందిస్తూ నెక్స్ట్ రేంజ్ గ్రాండియర్ మూవీగా దీన్ని రూపొందించటానికి సుకుమార్ రైటింగ్స్ కూడా చేతులు కలిపింది. సినీ నిర్మాణ రంగంలోకి ఈ సినిమాతో నిర్మాతగా ఎంట్రీ ఇస్తున్నారు వెంకట సతీష్ కిలారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై రూపొందనున్న తొలి సినిమా ఇదే కావటం విశేషం. అన్‌కాంప్రమైజ్డ్ మేకింగ్‌తో స్క్రీన్‌పై సరికొత్త అనుభవాన్ని ప్రేక్షకులకు అందిస్తూ సెన్సేషన్ క్రియేట్ చేయనుంది వృద్ధి సినిమాస్. రామ్ చరణ్ బర్త్ డే సందర్భంగా వచ్చే అప్డేట్ కోసం అభిమానులు ఎంత ఆశగా ఎదురుచూస్తున్నారో అందరికీ తెలిసిందే. అయితే అందరి అంచనాలకు తగ్గకుండా మేకర్లు టైటిల్ అండ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేయబోతోన్నారు. రామ్ చరణ్ బర్త్ డే సందర్భంగా రేపు ఉదయం 9 గంటల 9 నిమిషాలకు అప్డేట్ ఇవ్వబోతోన్నారు. అయితే అంత వరకు ఫ్యాన్స్‌కు కిక్కిచ్చేలా ప్రీ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో రామ్ చరణ్ లుక్ ఎలా ఉండబోతోందో హింట్ ఇచ్చారు.రా అండ్ రస్టిక్, రగ్డ్ లుక్‌లో రామ్ చరణ్ కనిపించబోతోన్నారు. చేతిలో చుట్ట, పొడవైన జుట్టు, గుబురు గడ్డం లుక్‌లో రేపు రామ్ చరణ్ దర్శనం ఇవ్వబోతోన్నారు. మెగా ఫ్యాన్స్ రామ్ చరణ్‌ను ఎలా చూడాలని కోరుకుంటున్నారో అలానే బుచ్చిబాబు చూపించబోతోన్నట్టుగా కనిపిస్తోంది. మాస్ పల్స్ తెలిసిన బుచ్చిబాబు రామ్ చరణ్‌ను మరింత రగ్డ్ లుక్‌లో చూపించబోతోన్నారని ఈ ప్రీ లుక్ పోస్టర్‌ను చూస్తేనే అర్థం అవుతోంది. ఈ చిత్రంలో వివిధ చిత్ర పరిశ్రమలకు చెందిన ప్రఖ్యాత నటులు, సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ ఈ చిత్రంలో కీలకమైన, శక్తివంతమైన పాత్రను పోషిస్తున్నారు ఈ చిత్రానికి అకాడమీ అవార్డు గ్రహీత స్వరకర్త ఎఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తున్నారు. అద్భుతమైన విజువల్స్‌ను ఆర్. రత్నవేలు ఐఎస్‌సి అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్నారు. శివ రాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ వంటి వారు ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.




## రేడియో మిర్చిలో యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ "సంతాన ప్రాప్తిరస్తు" మూవీ నుంచి 'నాలో ఏదో..' లిరికల్ సాంగ్ లాంచ్

విక్రాంత్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ మూవీ "సంతాన ప్రాప్తిరస్తు" టీజర్ ఇప్పటికే హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంటుండగా... తాజాగా ఈ సినిమా మ్యూజిక్ ప్రమోషన్స్ గ్రాండ్ గా బిగిన్ అయ్యాయి. ఈ రోజు ఈ సినిమా నుంచి 'నాలో ఏదో..' లిరికల్ సాంగ్ ను రేడియో మిర్చిలో లాంచ్ చేశారు. 'నాలో ఏదో..' పాటకు మ్యూజిక్ డైరెక్టర్ సునీల్ కశ్యప్ బ్యూటిఫుల్ ట్యూన్ ఇవ్వగా.. శ్రీజో క్యాచీ లిరిక్స్ అందించారు. సింగర్స్ దినకర్ కల్వల, అదితి భావరాజు ఆకట్టుకునేలా పాడారు. 'నాలో ఏదో..' పాట ఎలా ఉందో చూస్తే – 'నాలో ఏదో మొదలైందని, నీతో చెలిమే రుజువైందని, కనులే చెబితే మనసే వినదా, నిజమే అనదా...' అంటూ సాగుతుందీ పాట. హీరో హీరోయిన్స్ విక్రాంత్, చాందినీ చౌదరిపై లవ్ సాంగ్ గా ఈ పాటను చిత్రీకరించారు.

రేడియో మిర్చిలో జరిగిన 'నాలో ఏదో..' సాంగ్ లాంచ్ కార్యక్రమంలో హీరో విక్రాంత్, ప్రొడ్యూసర్ మధుర శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ సంజీవ్ రెడ్డి, లిరిసిస్ట్ శ్రీజో, సింగర్ అదితి భావరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా

లిరిసిస్ట్ శ్రీజో మాట్లాడుతూ – 'నాలో ఏదో..' సాంగ్ హీరో హీరోయిన్స్ లవ్ జర్నీని, వాళ్ల ఎమోషన్స్ ను చూపిస్తుంది. ఈ సినిమా చేసేప్పుడే మా డైరెక్టర్ ప్రొడ్యూసర్స్ లిరిక్స్ గురించి చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. పాటలోని సాహిత్యం అందంగా, క్లుప్తంగా ఉండాలని చెప్పారు. 'నాలో ఏదో..' సాంగ్ కు సునీల్ కశ్యప్ మంచి ట్యూన్ ఇచ్చారు. ఈ పాట మీ అందరిని ఆదరణ పొంది ఛాట్ బస్టర్ అవుతుందని ఆశిస్తున్నా. అన్నారు

సింగర్ అదితి భావరాజు మాట్లాడుతూ –'నాలో ఏదో..' సాంగ్ పాడటం హ్యాపీగా అనిపించింది. మ్యూజిక్ లవర్స్ రకరకాల పాటలు వింటుంటారు. అలా ఏ తరహా పాటలు వినేవారికైనా 'నాలో ఏదో..' సాంగ్ నచ్చుతుంది. ఈ పాట తప్పకుండా పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నాం. అన్నారు.

హీరో విక్రాంత్ మాట్లాడుతూ – సంతాన ప్రాప్తిరస్తు సినిమాకు పనిచేయడాన్ని చాలా ఎంజాయ్ చేశాం. మా ప్రొడ్యూసర్ శ్రీధర్ గారు, హరి ప్రసాద్ గారు, డైరెక్టర్ సంజీవ్ తో పాటు మా టీమ్ అంతా ఒక ఫ్యామిలీలా మూవీకి వర్క్ చేశాం. 'నాలో ఏదో..' సాంగ్ బ్యూటిఫుల్ గా ఉంటుంది. ఈ పాటకు సునీల్ కశ్యప్ ఛాట్ బస్టర్ ట్యూన్ ఇచ్చారు. మీరంతా ఈ పాటను ఎంజాయ్ చేస్తారు. అన్నారు.

నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ – సంతాన ప్రాప్తిరస్తు ఒక కాంటెంపరీ ఫిల్మ్. 'నాలో ఏదో..' సాంగ్ గురించి చెప్పాలంటే చాలా విశేషాలు ఉన్నాయి. మా సంస్థకు సునీల్ కశ్యప్ ఎన్నో గుర్తుండిపోయే పాటలు ఇచ్చారు. ఇట్స్ మై లవ్ స్టోరీ మూవీలో నిన్నలా లేదే మొన్నలా లేదే సాంగ్, అలాగే ఏబీసీడీ మూవీలో అదితీ మెల్లమెల్ల మెల్లగా సాంగ్, శ్రీజో రాసిన నీవే ..పాట రాశారు. ఇలా వీళ్ల కాంబినేషన్ లో వచ్చిన పాటే 'నాలో ఏదో..'. ఈ పాట టాప్ టెన్ ఛాట్ బస్టర్స్ లో ఉంటుందని స్ట్రాంగ్ గా బిలీవ్ చేస్తున్నాం. మీ అందరికీ ఈ పాట తప్పకుండా నచ్చుతుంది. అన్నారు.

డైరెక్టర్ సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ – సంతాన ప్రాప్తిరస్తు సినిమా టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చిందంటే దానికి రేడియో మిర్చి చేసిన మంచి ప్రమోషన్ కారణం. అందుకు రేడియో మిర్చికి థ్యాంక్స్ చెబుతున్నా. 'నాలో ఏదో..' సాంగ్ హీరో హీరోయిన్స్ లవ్ జర్నీని చూపిస్తుంది. ఈ పాటను సునీల్ కశ్యప్ బ్యూటిఫుల్ గా కంపోజ్ చేశారు. మ్యూజిక్ లవర్స్ కు ఎప్పటికీ గుర్తుండిపోయేలా ఈ పాట ఉంటుంది. ఇవాళ్టి సొసైటీలోని ఒక కాంటెంపరరీ ఇష్యూను చూపిస్తూ యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా సంతాన ప్రాప్తిరస్తు సినిమాను రూపొందించాం. అన్నారు.

"సంతాన ప్రాప్తిరస్తు" సినిమాను మధుర ఎంటర్ టైన్ మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మిస్తున్నారు. దర్శకుడు సంజీవ్ రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. రచయిత షేక్ దావూద్ జి ఈ సినిమాకు స్క్రీన్ ప్లే రాస్తున్నారు. యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్న "సంతాన ప్రాప్తిరస్తు" సినిమా త్వరలోనే గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.




## ఆ అందానికి ఎవరైనా ఫిదా అవ్వాలిందే..!

యంగ్ బ్యూటీ శ్రీలీల గురించి ఎంత చెప్పినా తక్కవే. ఈ నటి తన అందంతో ఎంతో మంది మదిని దోచింది. పెళ్లిసందడి సినిమాతో తెలుగు వెండితెరపైకి అడుగు పెట్టి తన గ్లామర్‌తో ఆకట్టుకుంది. అంతే కాకుండా మొదటి సినిమాతోనే మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది ఈ నటి. ఈ మూవీ తర్వాత శ్రీలీలకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. ముఖ్యంగా రవితేజ ధమాక సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమాలో ఈ అమ్మడు డ్యాన్స్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. ఇక ఈ సినిమా తర్వాత శ్రీలీల గుంటూరు కారం, స్కంద, భగవంత్ కేసరి, ఎక్స్ టాఆర్డినరీ బ్యాన్ ఇలా వరస సినిమాలు చేసింది. కానీ ఈ ముద్దుగుమ్మకు అదృష్టం మాత్రం కలిసి రాలేదనే చెప్పాలి. వరసగా ఆఫర్స్ వచ్చినా అవి బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అవ్వడంతో ఒక్కసారిగా శ్రీలీల క్రేజ్ తగ్గిపోయింది. దీంతో అవకాశాలు కూడా అంతగా లేకపోవడంతో ఈ అమ్మడు కాస్త సైలెంట్ అయ్యింది. పుష్ప 2 సినిమాలో కిసక్కీ అంటూ తన డ్యాన్స్ గ్లామర్‌తో తెలుగు అభిమానులను పలకరించిన శ్రీలీల మరోసారి రాబిన్ హుడ్ మూవీ ద్వారా థియేటర్లో సందడి చేయడానికి రెడీ అయిపోయింది. అయితే తాజాగా ఈ సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొన్న శ్రీలీల స్కైబ్లూ కలర్ చీరలో కనిపించి స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఈ శారీలో ఈ ముద్దుగుమ్మ అందాలను చూస్తే ఎవ్వరైనా సరే ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన గ్లామర్‌తో ఆకట్టుకుంది కిసక్కీ బ్యూటీ. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక ఈ ఫొటోస్ చూసిన నెటిజన్స్ నీలిరంగు చీరలో చందమామలా చాలా అందంగా ఉన్నావంటూ కామెంట్స్ చేస్తున్నారు.



## ఏప్రిల్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతున్న సంపూర్ణేష్ బాబు, సంజోష్ ఎంటర్‌టైనర్ 'సోదరా'

వైవిధ్యమైన సినిమాలు, ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేసే సినిమాల్లో నటిస్తూ హీరోగా తనకంటూ ప్రేక్షకుల్లో ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాందించుకున్న కథానాయకుడు సంపూర్ణేష్ బాబు.. ఈ సారి అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో, అన్నదమ్ముల అనుబంధాన్ని ఆవిష్కరిస్తున్న 'సోదరా' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రంలో సంపూర్ణేష్ బాబుతో పాటు సంజోష్ కూడా ముఖ్యపాత్రలో నటిస్తున్నాడు. సంపూర్ణేష్ బాబు, సంజోష్, ప్రాచీబంసాల్, ఆరతి గుప్తా హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'సోదరా'. చిత్రీకరణ పూర్తిచేసుకుని, నిర్మాణానంతర పనులను శరవేగంగా జరుపుకుంటోన్న ఈ చిత్రం ఏప్రిల్ 11న ఈ వేసవిలో ప్రేక్షకులను ఎంటర్‌టైన్‌చేయడానికి థియేటర్స్‌లో విడుదల కాబోతుంది. మన్ మోహన్ మేనం పల్లి దర్శకత్వంలో క్యాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై చంద్ర చగంలా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ అన్నదమ్ముల బంధం ఎంత గొప్పదో మనందరికీ తెలుసు అలాంటి అన్నదమ్ముల బంధాన్ని వెండితెరపై మనకు ఆవిష్కరించబోతున్న చిత్రమే సోదరా. ఇంతకు ముందు ఈ చిత్రం నుండి విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ అలాగే నాలుగు పాటలకు మంచి స్పందన లభించాయి. తెలుగు చిత్రసీమలో ఎందరో సోదరులు ఉన్నారు అలాంటి సోదరులందరినీ బంధాన్ని అద్దం పట్టేలా చూపించడానికి ఈ సోదరా వస్తోంది. తప్పకుండా మా సోదరా చిత్రం ఈ వేసవికి ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తుందనే నమ్మకం ఉంది' అన్నారు. నిర్మాత మాట్లాడుతూ " సంపూర్ణేష్ బాబు నుంచి ప్రేక్షకులు ఆశిస్తున్న ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఆయనలోని మరో కోణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నారు. తప్పకుండా ఈ చిత్రం విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది' అన్నారు.



## ఈ నెల 30న చెన్నైలో ఘనంగా 'శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్' ఉగాది పురస్కారాల కార్యక్రమం

ఏటా ఉగాది పురస్కారాలు అందిస్తూ చెన్నైలో తెలుగు వారి కీర్తిని చాటుతున్న శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఈ ఏడాది ఉగాది పురస్కారాల కార్యక్రమానికి సన్నద్ధమవుతోంది. ఈ నెల 30వ తేదీ న చెన్నై రాయపేట లోని మ్యూజిక్ అకాడెమీలో ఉగాది పురస్కారాల కార్యక్రమం ఘనంగా నిర్వహించబోతున్నారు.

ఈ కార్యక్రమ వివరాలు ఈ రోజు హైదరాబాద్ ఫిలిం ఛాంబర్ లో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు వివరించారు. ఈ సందర్భంగా శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు బేతిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ – చెన్నై మహానగరంలో తెలుగు వారి ఘన కీర్తిని చాటుతూ పాతిక సంవత్సరాలకు పైగా శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఉగాది పురస్కారాలు అందిస్తున్నాం. ఈ ఏడాది ఈ నెల 30వ తేదీన సాయంత్రం 4.29 నిమిషాల నుంచి చెన్నై మ్యూజిక్ అకాడెమీలో ఈ కార్యక్రమం నిర్వహిస్తాం. ఈ ఏడాది హీరోయిన్స్ మీనాక్షి చౌదరి, సాక్షి వైద్యకు బుట్టబొమ్మ అవార్డ్ ఇవ్వబోతున్నాం, అలాగే హీరో దుల్కర్ సల్మాన్, డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కు బాపు రమణ పురస్కారం అందించనున్నాం. అలాగే ఉత్తమ సంచలన చిత్రంగా పుష్ప 2, ఉత్తమ చిత్రంగా హనుమాన్, ఉత్తమ నటులుగా ప్రభాస్, అల్లు అర్జున్, ఉత్తమ నటీమణులుగా ఇంద్రజ, నివేదా థామస్..ఇలా పలు విభాగాల్లో ప్రేక్షకుల్ని ఆకట్టుకున్న గొప్ప తెలుగు సినిమాలకు, నటీనటులకు, సాంకేతిక నిపుణులకు ఉగాది పురస్కారాలు ఇవ్వబోతున్నాం. ఈ ఏడాది కూడా మా ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేస్తారని కోరుకుంటున్నాం అన్నారు.నటుడు జెమినీ సురేష్ మాట్లాడుతూ – మన తెలుగు వారి కోసం శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ చేస్తున్న కృషికి మనస్ఫూర్తిగా నా అభినందనలు తెలుపుతున్నాను.

ఈసారి ఉగాది పురస్కారాల కార్యక్రమంలో వ్యాఖ్యాతగా సభా నిర్వహణ చేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది. తెలుగులో సభా నిర్వహణ చేసినందుకు గతంలో స్వర్గీయ ఎస్పీ బాలు గారి ఆశీస్సులు పొందాను. తెలుగు వారంతా ఎక్కడ ఉన్నా శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఉగాది పురస్కారాల్లో పాల్గొని విజయవంతం చేస్తారని కోరుకుంటున్నాం అన్నారు.ప్రముఖ సినీ జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ – పాతికేళ్లకు పైగా చెన్నైలో తెలుగు వారి సంస్కృతి సంప్రదాయం వైభవం చాటుతున్న శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ వారిని ఎంత ప్రశంసించినా తక్కువే. ఒక జర్నలిస్ట్ గా నేను అనేకసార్లు ఈ అసోసియేషన్ లు వారి కార్యక్రమ కవరేజ్ కు వెళ్లాను. ఇప్పుడు ఈ ప్రతిష్టాత్మక సంస్థ నుంచి ఉగాది ప్రత్యేక పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉంది. తెలుగు వారంతా శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా అన్నారు. అవార్డ్స్ గ్రహీతల వివరాలు ప్రకటించారు.

ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు వేణు, పర్వతనేని రాంబాబు, dr మీనాక్షి, కేశవ చారి, ముఖ్య అతిథులుగా YJ రాంబాబు, రఘు లు పాల్గొన్నారు.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756